THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 23rd February, 1954.

The House met in the Assembly Chamber, Kurnool, at half past two of the clock, Mr. Speaker, (the Hon. Sri N. Venkatramaiya) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

Starred Questions.

Amount spent on Police Bandobust for Andhra State Inauguration Ceremony.

* 130 Q:—Sri Pillalamarri Venkateswarlu put the question on behalf of Sri M. Veerabhadram:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state the amount spent on Police bandobust in connection with the inauguration ceremony of the Andhra State at Kurnool?

The Hon. Sri N. Sanjeeva Reddi:— "A sum of Rs. 64,967-14-0 (Rupees Sixty four thousand nine hundred and sixty-seven and annas fourteen only) was spent on Police Bandobust in connection with the Inauguration Ceremony of the Andhra State at Kurnool."

Sri Pillalamarri Venkateswarlu :—పోలీసువారు duty మీాద కర్నూలుకు వచ్చినప్పుడు రోజు బాటా ఎంత యిచ్చారు? అది రెండు పూటలభోజనానికి సరిపోతుందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— భోజనము ఖర్చులే దాదాపు 10 వేల రూపాయలు ఐనాయి. భోజనానికి ఖర్చు మేమే పెట్టినాము.

Sri Pillalamarri Venkateswarlu :—భోజనానికి ఎంత ఖర్చు పెట్టారనికాదు. మీారు యిచ్చే బాటా రెండుపూటల భోజనానికి సరిపోతుందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—కర్నూలు బందోబస్తుకు వచ్చినప్పుడు ఖర్చులు చెప్పాను. మిగతాఅపుడు కర్నూలుకు వచ్చినపుడు అయ్యేఖర్చులకు వేరే ప్రశ్న వేయాలి.

Sri Vavilala Gopalakrishnaiah :—ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భములో బందోబస్తు ఏర్పాటు చేసినప్పుడు పోలీసు I. G., D. I. G., మిగిలిన ఆఫీసర్లు శాసనసభను అగౌరవపరచిన విషయము ప్రభుత్వానికి తెలుసా ?

[23rd February 1954

The Hon. Sri N. Sanjeeva Reddi :— ఇది అనుబంధ ప్రశ్న ఐనా కాకపోయిన, యీ సంగతి నాకు తెలియదు.

Andhra State Inauguration Day Expenditure.

*131Q:—Sri Ch. S. R. V. P. Murthy Raju put the question on behalf of Sri P. Gopalakrishna Reddi: Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the total expenditure incurred by the Government in making bandobust arrangements for the tour of Prime Minister of India on October 1, at Kurnool; and

(b) the inauguration day expenditure incurred on October 1, at Kurnool and other Districts and Taluks?

The Hon. Sri N. Sanjeeva Reddi :—(a) A sum of Rs. 64,967-14-0 (Rupees sixty four thousand nine hundred and sixty seven and annas fourteen only) was spent on police bandobust in connection with the Inauguration Ceremony of Andhra State at Kurnool. It is very difficult to separate the amount spent towards the bandobust arrangements for the visit of the Prime Minister of India alone on 1-10-1953 at Kurnool.

(b) To call for details from Districts and Taluks will take considerable time and labour. Government consider that the time and labour involved to collect the information required is not commensurate with the public purpose served thereby. తాలూకాలలోనూ, జిల్లాలలోను అయిన ఖర్చులు సేకరించడము చాల కష్టము, అనవసరమని ప్రభుత్వము భావించినది.

Sri T. Nagi Reddi :—తాలూకాలలోను, జిల్లాలలోను అయిన ఖర్చులు చాల కొద్దీ అయివుండవచ్చు. అయినా ఒకటి, రెండు తాలూకాల్లోగాని, జిల్లాల్లోగాని ఖర్చు సేకరించి ఎంతమాత్రము approximate గా యితర జిల్లాలకు ఖర్చు అయివుంటుందని చెప్పడము ప్రభుత్వానికి కష్టమా ?

The Hon. Sri N. Sanjeeva Reddi_ అనవసరము అనిపించినది.

Sri P. Pundarikakshacharyulu: - ప్రశ్నకు సమాధానము చెప్పడము కష్టము, అనవసరము అంటే మాకేమి అర్థముకావడము లేదు.

The Hon. Sri N. Sanjeeva Reddi:--అది అంతేనండి.

23rd February 1954]

Sri Pillalamarri Venkateswarlu:--ప్రభుత్వానికి ఎన్నో కష్టాలు వుంటాయని మాకు తెలుసు. కాని యీ ప్రశ్న admit చేసిన తరువాత దానికి సమాధానము చెప్పవలసిన బాధ్యతమీదే. కనుక సరియైన సమాధానము చెప్పాలి.

The Hon. Sri N. Sanjeeva Reddi:--ఇది మామూలుగా చెప్పే సమాధానము. ఆఖర్ల details సేకరించడము అనవసరము. ఇది క్రొత్తగా చెప్పేది కాదు. మామూలుగా చెప్పేసమాధానమే.

Forest Area in Anantapur District.

*132 Q.—Sri T. Lakshminarayana Reddi:—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) the area of the land under reserved forest in Anantapur district;

(b) the area of the land of unreserved forest in Anantapur district under the control of Revenue Department;

(c) whether the Government spent any amount in improving the unreserved forests in 1951 and 1952; and

(d) if so, the amount so spent?

Sri K. Koti Reddi :—

Clause (a) :	4,47,232 acres.
Clause (b) :	5,733.25 acres.
Clause (c) :	No.
Clause (d) :	Does not arise.

(a) 4,47,232 ఎకరాలు.

(b) 5.733 ఎకరాల 25 సెంట్లు.

(c) ఏమీ ఖర్చు పెట్టలేదు.

(d) పై సమాధానము దృష్ట్యా ఈ ప్రశ్న ఉద్భవించదు.

Sri T. Lakshminarayana Reddi :—అనంతపురము లో రిజర్వుడు ఫారెస్టులతో బాటు అన్‌రిజర్వుడు ఫారెస్టులకుకూడ ప్రత్యేకముగా కొంతఖర్చు పెట్టవలసిన అవసరముంది. యీ ఫారెస్టులు నాశనమై పోతున్నాయి. వీటిని రివెన్యూ డిపార్టుమెంటు ద్వారా ప్రత్యేకముగా కొంత మొత్తము ఖర్చుపెట్టి అభివృద్ధి చేయటానికి ప్రయత్నము చేస్తుందా ?

[23rd February 1954

The Hon. Sri K. Koti Reddi:— చూస్తాము.

* 133. Q. Sri C. V. K. Rao :—Will the Hon. the Minister for Finance and Law - be pleased to state—

(a) whether it is a fact that he discussed at Delhi with the Union Home & Finance Ministries regarding the division of assets and liabilities between the Madras, Andhra and Mysore States;

(b) if so, the nature of that discussion.

The Hon. Sri T. Viswanatham :—

(a) No Sir.

(b) Does not arise.

Breaches of Tanks in Darsi Taluk.

*134 Q:—Sri S. Kasireddy :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) Whether the Government received any petitions or representations from the people of Darsi Taluk about the breaches of tanks before-hand and the breach of tanks after breaching due to rains :

(b) if so, the action taken by the Government before and later ; and

(c) the names of tanks breached in each Taluk ?

The Hon. Sri K. Koti Reddi :—

(a) No.

(b) Does not arise in view of the answer to (a) above, but irrespective of any petitions, or representations, action has been taken to close the breaches.

(c) a statement is (a) placed on the table of the House.

Sri S. Kasireddy:— అధ్యక్షా, ఈ list లో 211 చెరువులు తెగినవని చెప్పారు. దీనినిబట్టి చూస్తే. ఇదివరకు. ఈ చెరువుల కట్టడములు ఎంత అవక తవకలుగా ఉండినవి తెలుస్తుంది. వీటి విషయమై ఇంతకు ముందు ఎన్నోపర్యాయములు చెప్పకొన్నప్పటికి కూడ, అశ్రద్ధ వహించడం వల్ల, ఇలా కట్టలు తెగిపోతున్నవి. వీటిని ఇంకను పూర్తిగా సరిచేయలేదు. ఇప్పటికైనా ప్రభుత్వము వీటి విషయమై

(a) Vide Appendix at page 175 infra.

23rd February 1954]

శ్రద్ధవహించి వీటన్నింటిని సరిచేయడానికి పూనుకొంటుందా ? తరువాత ఈలాంటి అవక తవక పనులు జరుగకుండా ప్రభుత్వము చూస్తుందా.!

The Hon. Sri K. Koti Reddi:—ఇప్పుడు తెగిపోయిన చెరువులన్ని కూడ చాలా భాగం repair చేయబడినాయి. ఏవో కొన్ని చెరువులలో నీళ్ళు ఉండినందువల్ల వాటిపని తీసుకోడానికి వీలు లేకుండా పోయింది. ఈ చెరువుల repairs కు గాను, 2 లక్షల, 60 వేల రూపాయలు ఖర్చుపెట్టాము. వీటి మరమ్మతులకు ఎంతైనా ఖర్చు పెట్టడానికి గవర్నమెంటు సిద్ధంగా యున్నది.

Sri T. Nagi Reddi:-- తెగిపోయినటువంటి చెరువులను repair చేయడానికి గవర్నమెంటు సిద్ధముగా ఉన్నదని చెప్పినందుకు నేను సంతోషిస్తున్నాను. ఇప్పుడు ఈ list లోని చెరువులలో ఇంతవరకు ఎన్ని చెరువులను repair చేశారు? ఇంకామిగిలినవి ఎన్ని ? మిగిలిన వాటిని మరల వర్షములు వచ్చేలోపల repairs చేస్తారా, లేక అట్లాగే వదలిపెడతారా ?

The Hon. Sri K. Koti Reddi:-- దీనికి సమాధానము నిన్ననే చెప్పాను.

Sri. G. C. Kondayya:-- ఈ చెరువుల పనులు Food Production Department వారుచేస్తున్నారని మాజిల్లాలో అనుకొంటున్నారు. ఇది నిజమేనా? వీటి repairs ఎవరిచేత చేయిస్తున్నారు!.

The Hon. Sri K. Koti Reddi:-- Minor Irrigation Department గాని, లేక Food Production Department గాని, ఈ రెండింటిలో ఏదో ఒకటి repairs చేస్తుంది. దానివల్ల వచ్చిన కష్టమేమో నాకు అర్థం కావడములేదు.

Representation from Veligandla Jirka

* 135 Q.—Sri G. Yellamanda Reddi :- Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(a) whether the Government received any representation from the people of Veligandla firka (in particular from north Veligandla firka) Kanigiri taluk,

Nellore district, for opening a Government dispensary; and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri D. Sanjivayya :—

(a) The answer is in the negative.

(b) This does not arise in view of the answer to clause (a)of the question.

Sri G. Yellamanda Reddi :—అధ్యక్షా, ఈ వెలిగండ్ల ఫిర్కా- సుమారు 35 మైళ్ళవరకు రోడ్లు లేకుండా చాలా వెనుకబడినటువంటి ప్రాంతము. ఈ విషయముగురించి District Board Special Officer గారికి అనేక representations చేయబడినవి. కనుక దీనిని ప్రభుత్వము విచారించి ఆఫిర్కా ప్రజలకు వైద్యసౌకర్యం కలుగజేయవలెనని కోరుతున్నాను. ఈ విషయము ప్రభుత్వము ఆలోచింపదా ?

The Hon. Sri D. Sanjivayya :—స్పెషల్ ఆఫీసరుకు representation ఇచ్చియుంటే ఇచ్చియుండవచ్చును. ఇచ్చియుండినట్లైతే, ఆయన తగుచర్య తీసుకొంటారు, లేదా ఈ విషయమై ప్రభుత్వమునకు తెలుపవలసిన అవసరముంటే, తప్పకుండా తెలుపుతారు.

Sri R. Siddanna Gowd :— పంచవర్ష ప్రణాళికలో ఈ వైద్య సౌకర్యము గురించి ఏమైన ఒక నిర్దుష్టమైన programme ప్రభుత్వము ఇచ్చిందా ?

The Hon. Sri D. Sanjivayya :— అదేదో ఉన్నది. ప్రత్యేక ప్రశ్నవేసినట్లైతే సమాచారం తెప్పించి చెప్పుతాను.

Sri P. Pundarikakshacharyulu :— ముఖ్యంగా దారి, డొంక లేని rural areas లో, Government dispensaries స్థాపించుటకు ప్రణాళికలో ఏమైనా proposal ఉన్నదా ?

The Hon. Sri D. Sanjivayya :—ప్రభుత్వము ముందు అనేక ప్రణాళికలు తయారుచేస్తున్నారు.

Sri Pragada Kotaiah:—అధ్యక్షా, ప్రతి పెద్ద గ్రామములో ఒక వైద్యశాల ఏర్పాటుచేస్తూ, ఈ కుగ్రామములలో mobile dispensaries ప్రభుత్వము ఏర్పాటుచేస్తుందా?

23rd February 1954]

The Hon. Sri D. Sanjivayya :—అది ప్రభుత్వము ఆలోచిస్తూ యున్నది.

Sri K. V. S. Padmanabha Raju :— ఇప్పుడు తాలూకా Head-quarters లో ఉన్నటువంటి dispensaries ను గవర్నమెంటు తీసుకోవడానికి ఏమైన proposal ఉన్నదా ?

The Hon. Sri D. Sanjivayya .—ప్రతి తాలూకా ఆస్పత్రిని స్వాధీనం చేసుకోవాలనే ప్రభుత్వముయొక్క విధానమై యున్నది. కాని, ఆర్థిక లోపముచేత అనుకొన్నన్ని ఆస్పత్రులను స్వాధీనము చేసుకోలేకపోతున్నది. క్రమేణ సంవత్సరమునకు రెండో, మూడో ఎన్ని వీలైతే అన్ని స్వాధీనము చేసుకొంటూయున్నది.

Sri S. Narayanappa :— రాష్ట్రము మొత్తంమీద అన్ని తాలూకా Headquarters లోను ప్రభుత్వ ఆస్పత్రులు స్థాపిస్తారని మంత్రిగారు సెలవిచ్చారు. అయితే independent sub-taluqs కూడ కొన్ని ఉన్నాయి. వాటినికూడ తాలూకా కేంద్రాల లిస్టుక్రింద తీసుకొని అటువంటి చోట్లకూడ ప్రభుత్వ అస్పత్రులను నెలకొల్పుతారా?

The Hon. Sri D. Sanjivayya :-- తాలూకా కేంద్రాలలోఉన్న ఆస్పత్రులను స్వాధీనముచేసుకోవడం అనేది ప్రభుత్వము యొక్కవిధానము అన్నప్పుడు, Sub-taluks ఏవైనాఉంటే ఆ కేంద్రాలలోని ఆస్పత్రులను ప్రభుత్వము స్వాధీనము చేసుకోవడం లేదేమో అని అభిప్రాయ పడటం పొరపాటు అనుకొంటున్నాను. బహుశ వారు ఉరవకొండ ఆస్పత్రిగురించి ఈ ప్రశ్న వేస్తున్నారను కొంటాను. దాన్నిగురించి ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

Sri. G. Latchanna:-- తాలూకా కేంద్రాలలోని ఆస్పత్రులను ప్రభుత్వము స్వాధీనము చేసుకొనే స్కీమును పూర్తిచేయడానికి Fiveyear Plan ఉన్నదా ?

The Hon. Sri D. Sanjivayya:—Fiveyear Plan లేదు. ప్రతి సంవత్సరం కొన్ని ఆస్పత్రులను స్వాధీనము చేసుకొంటున్నాము.

Sri Vavilala Gopalakrishnaiah :—అయ్యా, ఇంతవరకు ఈ తాలూకా కేంద్రాలలో ఉన్నటువంటి ఆస్పత్రులను ఎన్నింటినో ప్రభు

త్వము తీసుకొన్నది ? ఈ సంవత్సరం ఎన్నింటిని తీసుకోవాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది ?

The Hon. Sri D. Sanjivayya :—ఇంతవరకు ఎన్ని ఆస్పత్రులను స్వాధీనము చేసుకొన్నదనే విషయముగురించి ప్రత్యేకప్రశ్న వేస్తే సమాధానమివ్వగలను. ఈ సంవత్సరము 2 ఆస్పత్రులను స్వాధీనం చేసుకోవలెనని అనుకొంటున్నాము.

Sri T. Nagi Reddi :—సంవత్సరమునకు రెండు ఆస్పత్రులను స్వాధీనం చేసుకొంటామని అంటున్నారు. ఆప్రకారం మిగిలిన తాలూకా ఆస్పత్రులన్నీ స్వాధీనం చేసుకోవడానికి ఎన్నేళ్లు పడుతుంది. ఈ పని ఎప్పటికి పూర్తి అవుతుంది ?

The Hon. Sri D. Sanjivayya:— సంవత్సరమునకు రెండు అని చెప్పలేదు. ఈ సంవత్సరం రెండు ఆస్పత్రులు స్వాధీనంచేసుకొంటున్నదని చెప్పాను. ఎప్పుడెప్పుడు ఎన్ని ఆస్పత్రులు స్వాధీనం చేసుకోడానికి వీలు పడితే అన్నీ చేసుకొంటుంది. మన ఆర్థికపరిస్థితి బాగుపడితే వచ్చే సంవత్సరం 20 ఆస్పత్రులు స్వాధీనం చేసుకోవచ్చు.

Sri V. Sri Krishna:—ఇప్పుడు ఉన్నటువంటి rural dispensaries చాలడంలేదు. కనుక ప్రతి 5 వేల జనాభాకు ఒక డాక్టరును నియమించి ఆవిధంగా ప్రజలకు వైద్యసౌకర్యమును కలుగజేస్తారా ? చెరుకూరు గ్రామము (బాపట్ల తాలూకా) లోగల 50,000 జనాభాకుగాను అక్కడవున్న dispensary కి సంవత్సరము మొత్తంమీద 30 రూ.ల మందు వచ్చినది. అలాంటివాటికి ప్రభుత్వం subsidy ద్వారాగాని, ప్రభుత్వం యాజమాన్యంక్రిందగాని సహాయపడతారా ?

The Hon. Sri D. Sanjivayya:— ఏవిధంగాచేస్తే ప్రజలకు ఈ వైద్యసహాయము బాగా ఉండగలదో, ఆవిధంగా చేస్తాము.

Sri B. Sankarayya:—ఈసంవత్సరము 2 తాలూకాఆస్పత్రులను స్వాధీనంచేసుకొంటున్నామని చెప్పారు. ఆ రెండు ఏవి? ఏకారణాలను బట్టి వాటిని నిర్ణయించారు? ఇప్పుడు మాజిల్లాలోకూడ ఆవిధంగా స్వాధీనం చేసుకోవలసినటువంటివి ఉన్నాయి. అందుకుగాను అడుగుతున్నాను.

23rd February 1954]

The Hon. Sri D. Sanjivayya:—కారణాలు అనేకముఉన్నాయి. దానికి ప్రత్యేక ప్రశ్నవేస్తే ఫలానా కారణాలని చెప్పతాను. కాని ముఖ్యంగా అవి వెనుకబడినటువంటి ప్రాంతాలు. పరిసర ప్రాంతాలలో ఏలాటివైద్య సౌకర్యములు లేనటువంటి ప్రాంతాలుగాను ఉన్నాయి. ఇప్పుడు స్వాధీనంచేసుకోదలచినవి, ఒకటి తూర్పుగోదావరిజిల్లాలోని రాజోలు ఆస్పత్రి. రెండవది, చిత్తూరుజిల్లా, పుంగనూరు ఆస్పత్రి.

Sri Ch. S. R. V. P. Murthy Raju:-ఆస్పత్రులు పెరిగే కొలది రోగులు పెరుగుచున్నారు అనే అభిప్రాయమున్నది. అయితే ఆస్పత్రులు తగ్గించడానికి ఏదైనా proposal ఉన్నదా ?

(No answer)

Sri Pillalamarri Venkateswarlu:—మంత్రిగారు ఇంతకుముందు సమాధానము చెబుతూ, ఏవిధముగాచేస్తే ప్రజలకు బాగుంటుందో ఆ విధంగా చేస్తామని చెప్పారు. అయితే ప్రభుత్వము ఏవిధంగాచేస్తే ప్రజలకు మంచిదని అనుకొంటున్నది, ఏవిధంగా చేయదలచింది ?

The Hon. Sri D. Sanjivayya:— ఇటీవల జరిగినటువంటి ఆరోగ్యశాఖామాత్యుల మహాసభలో ఈవిషయంగురించి కొన్ని నిర్ణయములు తీసుకోబడినవి. వాటన్నిటిని అమలులో పెట్టడానికి ప్రయత్నిస్తునాము.

Sri Pragada Kotaiah:—Mobile dispensaries ఏమయినా పెట్టుతారా ?

The Hon. D. Sanjivayya:—ఈసంవత్సరం పెట్టాలని ఆలోచనచేస్తున్నాము. కాని అదంతా ఆర్థిక పరిస్థితులుబట్టి ఉంటుంది.

Sri P. Pundarikakshacharyulu:—ముఖ్యంగా పల్లెప్రాంతాలలోని L. F. Dispensaries లో ఉన్నటువంటి డాక్టర్లకు గవర్నమెంటు ఆస్పత్రులలో ఇస్తున్నటువంటి జీతములు ఇవ్వకపోవడంచేతను, మందులు సప్లయి సరిగా లేకపోవుడంచేతను, చాలా Dispensaries మూతపడేయబడుచున్నవి. కనుక వీటిని provincialise చేయడానికి ప్రభుత్వము తప్పకుండా చర్యతీసుకొంటుందా ?

The Hon. Sri D. Sanjivayya :— వీటిని provincialise చేయాలనే మా అభిప్రాయము. కాని ఆర్థిక ఇబ్బందికి ఏమిచేస్తారని అడుగుచున్నాను

Sri R. Siddanna Gowd·—ఇప్పుడు మన ఆంధ్రదేశములో ఎన్నివేలప్రజలకు ఒక వైద్యసహాయము ఉన్నదండీ ?

The Hon. Sri D. Sanjivayya:—ప్రత్యేకప్రశ్న వేయాలండి.

Sri Bojja Appalaswami :—ఇంతకుముందు ఒక గ్రామంనుంచి ఇంకొక గ్రామానికి డాక్టర్లు వెళ్ళేనిమిత్తం ఒక పద్ధతి ఉండేది. ఇప్పుడు అలాంటిది జరగడంలేదు ఈ విషయంలో డాక్టర్లకు ఏవైనా instructions ఇచ్చారా ?

The Hon. Sri D. Sanjivayya.— అటువంటిది జరుగుతూ ఉండిందో లేదో నాకు తెలియదు. విచారిస్తాము.

Affiliation af Anantapur Arts College to Andhra University.

*136 Q. Sri T. Lakshminarayana Reddi :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

(a) whether the Anantapur Arts College is affiliated to the Andhra University; and

(b) the number of colleges in Andhra which are not yet affiliated to Andhra University ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—

(a) No.

(b) 8.

ప్రశ్నకు జవాబు:—

మొదటిభాగానికి - లేదు

రెండవభాగానికి—8

Sri K. Rajagopala Rao:—ఈకాలేజీని ఆంధ్రయూనివర్సిటీలో affiliate చేయటానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—ఈమధ్యనే వారు యీ విషయం చూచివుంటారు. ఈరాయలసీమలో ప్రత్యేకవిశ్వవిద్యాలయాన్ని ఏర్పరచుటకు ప్రభుత్వం యోచిస్తున్నది. అదితేలినపిమ్మట రాయలసీమ కళాశాలలు ఆంధ్రవిశ్వవిద్యాలయముకి affiliate చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మంత్రివర్గ అభిప్రాయాలు యింకను తేలలేదు.

23rd February 1954]

Sri V. Sri Krishna : రాయలసీమలో ఏర్పడబోయే విశ్వవిద్యాలయము Residential University అవునా కాదా అనేవిషయము యిదమిద్ధంగా మంత్రిగారు చెబుతారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— గౌరవ సభ్యులకు వచ్చిన అభిప్రాయము నిజమే.

Sri T. Nagi Reddi — రాయలసీమ కళాశాలలను ఆంధ్ర University లో affiliate చేయలా లేదా అనేవిషయంలో రాయలసీమ లో Residential University గాని Affiliating University గాని యేర్పడేవరకూ, అవి Madras University అనుబంధము లోనే వుంటాయా ? లేకపోతే తక్షణమే రాయలసీమ కళాశాలలను వాటి వుపయోగముకొరకు Andhra Universityతో affiliateచేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—ఈ రాయలసీమ విశ్వ విద్యాలయము గూర్చి త్వరలోనే ప్రభుత్వం నిశ్చితాభిప్రాయానికి రావచ్చు. అది తెలిన తర్వాత, ఆబాధ వుండదు. బహుశ రాయలసీమలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పరచడము అనే విషయములో ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటుచేయబోతున్నాము. ఆ నిపుణుల సంఘముయొక్క నివేదిక వచ్చిన తరువాత, రాయలసీమకు విశ్వవిద్యాలయము యేవిధంగా వస్తుంది అనే విషయం తేలగలదు

Sri K. Rajagopala Rao :— Colleges జూలై నెలలో తెరుస్తారు. అప్పటికి రాయలసీమ కళాశాలలను Andhra University లోకి అఫిలియేట్ చేయించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—ఆలోచిస్తాము.

Sri Vavilala Gopalakrishnaiah:- రాయలసీమకు University పెట్టే విషయములో ప్రభుత్వం ఏదో ఆలోచిస్తామని అంటున్నారు. ఒక వేళ రాయలసీమకు తిరుపతిలోనే University ని పెట్టడమనేది జరిగితే, అది Residential University గూడా అయితే, రాయలసీమ కళాశాలలను అన్నిటినీ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చేర్చుటకు' C. R. Reddi Committee Report లో నివేదింపబడ్డ ప్రణాళికలు ' అన్నికూడా

[23rd February 1954

గ్రహించినట్లు అవుతుంది. కాబట్టి ఆ ప్రణాళికలు అన్నియు అమలు జరుపడానికి ప్రభుత్వంవారు అంగీకరిస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—నిపుణుల సంఘాన్ని వేస్తామని అంటున్నాను. సంఘంవారియొక్క నివేదికలోవారి అభిప్రాయం కొంతవరకు, యీ రాయలసీమ వాసులకు ప్రత్యేకంగా University ఉండవలసిన అవసరము వారికికూడా వుంటుంది అనే విషయం మాత్రం సభ్యుడు గోపాలకృష్ణయ్యగారు మరచి పోగూడదని అంటున్నాను.

Sri T. Nagi Reddi:—రాయలసీమకు వేరే విశ్వవిద్యాలయము ఉండాలనేఅభిప్రాయమా లేక రాయలసీమ కళాశాలలు ఆంధ్రవిశ్వవిద్యాలయముతో affiliateచేయడమా అనే దీనివిషయములో భిన్నాభిప్రాయాలు వున్నవా? కాబట్టి తిరుపతిలో Separate University ఏర్పడటానికి కొద్దిగా ఆలస్యము అయినా కాకపోయినా రాయలసీమలోని కళాశాలలన్నిటిని తక్షణమే Madras University నుంచి disaffiliate చేయించి, Andhra University తో చేర్చడానికి వైరుధ్యము లేదనే సంగతి ప్రభుత్వము అంగీకరిస్తుందా? అటువంటప్పుడు ప్రభుత్వము త్వరలో ఎందుకు ప్రయత్నించదు ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—ఒకేసారిగా ఆంధ్ర యూనివర్ సిటీలో కలపాలంటే ఒకశాసనముచేసి, రాయలసీమకళాశాలలనుMadras Universityనుంచిdisaffiliate చేయడం అటుతరువాత వాటిని Andhra University తో affiliate చేయడం, అనేదానికి మరొక శాసనంచేయుటకు వ్యవధిచాలదు. అందుకుగాను ఈరాయలసీమకుప్రత్యేక University పెట్టడమా, పెట్టకపోవడమా అనేది తేలినతరువాత, ఆ విషయము చర్చింపవలసివుంటుంది. అందుచేత వచ్చే ఎకడమిక్ సంవత్సరము లోపుగా పూర్తిచేయాలని మేము అభిప్రాయపడుతున్నాము. శాసనము మొదటగా తీసుకురావటానికి కొంచెము ఆలస్యము అయినప్పటికీ, రాయలసీమ కళాశాలల శాసనము చేసిన తరువాత ఒక సంవత్సరమువరకూ మద్రాసువిశ్వవిద్యాలయములో నేఉండవలసివుంటుందనివిమరచిపోకూడదు. ఒక వేళ త్వరలో శాసనముచేసినప్పటికిని courses తీసుకున్న విద్యార్థులు వాళ్ల courses పూర్తి అయ్యేవరకైనను ఒకటి, రెండు సంవత్సరాల

23rd February 1954]

వరకు వాళ్లు అక్కడనే వుండవలసివుంటుంది. అటువిమ్మటనే disaffiliate చేయటానికి వీలు అవుతుంది. అంతవరకు అక్కడ వుండడం అవసరము అని అంటున్నాను

Sri T. Nagi Reddi:—Andhra University బాగా developed university. కాబట్టి, అందులో Waltair లో వున్న science courses, విద్యార్థులకు ఉపయోగపడేటట్లుగా చేయటానికి రాయలసీమ కళాశాలలను తక్షణమే ఆంధ్ర University లో affiliate చేయవలసిన అవసరము ప్రభుత్వము గమనించిందా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—శ్రీ నాగిరెడ్డి గారు వేసే ప్రశ్నలు పరంపరలుగా వస్తున్నవి. యీవిషయములో నేను ముందుగానే మనవి చేశాను. వారు Leader of Opposition కనుక, ఆవిషయం పునశ్చరణ చేస్తాను. అదేమిటంటే వచ్చే ఎకడమిక్ సంవత్సరములోపుగా ప్రభుత్వము ఒక నిర్ణయానికి వచ్చినతరువాత, యీ విశ్వవిద్యాలయములు సరియైన పద్ధతిలో నడపటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదని చెప్పాను. Science Courses Andhra University లో వున్నవి. వాటిని విద్యార్థులు బాగా ఉపయోగపరచుకోటానికి వీలు లేకుండా రాయలసీమ విద్యార్థులకు యిబ్బంది కలుగుతున్నట్లుగా మాట్లాడారు. అట్లా మాట్లాడడం సరియైనది కాదు. రాయలసీమలో ఉన్న విద్యార్థులందరు కూడా ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చదువటానికి Science లో Higher courses తీసుకొని చదువటానికి ఏమాంటి ఆక్షేపణ లేదు. రాయలసీమలో వున్న colleges మదరాసు విశ్వవిద్యాలయానికి చేరియున్నవి గనుక అవన్నియు యికముందు ఆంధ్ర University లో కలపడమా లేక రాయలసీమ కళాశాలలను రాయలసీమ Residential University తో కలపడమా అనేది తేల్చటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది. దానికిగాను ప్రభుత్వము ఇద్దరి నిపుణులతో ఒక సంఘాన్ని వేశాము. Arts courses నుంచిఒకరిని, Science Courses నుంచి ఒకరినివేశాము. వారి నివేదిక రెండు మూడు రోజులలో ప్రభుత్వానికి అందజేయబోతున్నారు. ఆ నివేదిక ప్రభుత్వము శ్రద్ధగాపరిశీలించి ఎంతవరకు విద్యార్థులకు వుపయోగముగా చేయటానికి వీలు అవుతుందో, అంతయు చేయటానికి ప్రభుత్వము ప్రయత్నించి చేస్తుందని మనవి చేస్తున్నాను.

Sri G. Latchanna :—Andhra University తో ఇప్పటికి ఎన్ని కళాశాలలు affiliate కాబడియున్నవి ? అవి యిప్పుడు ఆర్థికంగా స్వయంపోషకంగా వున్నవా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—శ్రీ లచ్చన్నగారు వేసిన ప్రశ్నలో "స్వయంపోషకం" అనే మాటఅన్నారు. అది కళాశాలలా, విశ్వవిద్యాలయాలా స్వయంపోషకంగా వున్నవని అడిగారో నాకుఅర్థం కావడంలేదు. వేరేప్రశ్నవేస్తే నేను సరియైన సమాధానము యివ్వగలను.

Sri G. Latchanna :—ఆంధ్రదేశంలో ప్రస్తుతమున్న విశ్వవిద్యాలయానికి ఆర్థిక స్తోమతువున్నదా ? ఇప్పుడు నూతనముగా యేర్పాటు చేయబోయే విశ్వవిద్యాలయానికికూడా ఆర్థిక స్తోమతు వుంటుందా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—ఏవిశ్వవిద్యాలయానికీకూడా ప్రభుత్వసహాయం లేకపోతే, దానికి ఆర్థికస్తోమతు వుండదు.

Sri G. Sivasankara Reddi:— క్రొత్తగా స్థాపించబడబోయే University లో యిప్పుడు Andhra University తో affiliate అయి వున్న colleges వేటినైనా చేర్చబోతున్నారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— అదికూడా ఒక సూచనవున్నది. నెల్లూరులోవున్న కళాశాలలనుకూడా యీ విశ్వవిద్యాలయంలో చేర్చమని అంటున్నారు. అదికూడ ప్రభుత్వమువారి పరీక్షలోవుంది.

Sri V. Sri Krishna:—అనేక విషయాలలో తర్జనభర్జనలు జరిగినవి.. ఇప్పటికి అనేక Sub-committees వేయడం కూడు reports యివ్వడం జరిగింది. కాని Prohibition విషయమై వేసిన committee వారి report లోని సూచనలను పాటించమని మంత్రివర్గంలోనివారు అంటున్నారు. అదేవిధంగా, వీరి report వస్తే, అందులోని అంశాలను పాటించి, అంగీకరించడం జరుగుతుందా?

The Hon. Sri. S. B. P. Pattabhirama Rao :— ఆ రిపోర్టు లోని సలహాలను ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి, చేయవలసిన పనిచేయవచ్చును.

23rd February 1954]

Sri N. Sivarami Reddi:— ఈ నెలాఖరుకు ఒక నిపుణుల సంఘమును వేస్తామంటున్నారు. వారి రిపోర్టు యీ నెలాఖరుకే వస్తుందంటున్నారు. ఈ నెలాఖరులోపుగానే, ఆ నివేదికపై ఒక నిర్ణయము తీసుకొంటారా? అయితే, యీ సంవత్సరమే రాయలసీమ కళాశాలలను Madras University నుండి disaffiliate చేసి Andhra University తో affiliate చేయటం తప్పకుండా పూర్తిచేస్తుందా?

Hon. Sri S. B. P. Pattabhirama Rao:— గౌరవ సభ్యుడు వేసిన ప్రశ్న వారికే అర్థంకాకుండా వేశారు. ఇటువంటి ప్రశ్నలకు యిదివరకే జవాబులు యిచ్చాను. వాటిని అర్థం చేసుకోనకుండా, తిరిగి ఆప్రశ్నలనే వేస్తున్నారు.

Compensation to zamindars.

*137 Q.—Sri S. Vemaiah:—Will the Hon. the Minister for Land Revenue be pleased to State—

(a) the amount of money to be paid to the zamindars as compensation in the state; and

(b) the number of zamindars in the State?

The Hon. Sri K. Koti Reddi:

(a) The total estimated amount of compensation to be paid to the landholders of the Estates taken over in the Andhra State area is Rs. 619 lakhs.

(b) The total number of Estates is 3114 as shown below:

Zamindari	1135
Under Tenures	810
Inam Estates	1169
Total	3114

Accurate information is not available regarding the number of landholders owning the above estates severally or jointly.

ఆంధ్ర రాష్ట్రంలోని జమీందారీ భూస్వాములకు [illegible] చెల్లించబడిన మొత్తం నష్టపరిహారము రు 619 లక్షలు. [illegible]

(b) మొత్తము ఎస్టేట్ల సంఖ్య 3,114 [illegible]

[23rd February 1954

అవి క్రమముగా—

జమీందారీలు	1135
అండర్ టెన్యూర్స్	810
యీనాం ఎస్టేట్లు	1169
మొత్తం	3,114

పై ఎస్టేట్లను సమిష్టిగాను, విడిగాను కల్గియున్న భూస్వాముల యొక్క సంఖ్యకు accurate information available గా లేదు.

Sri Pillalamarri Venkateswarlu :— ఇంత పెద్ద మొత్తమును అంటే ఆరు కోట్ల రూపాయలను ఆంధ్ర ప్రభుత్వము యీ జమీందారులకు నష్టపరిహారముగా చెల్లించే స్థితిలో వుండలేదు. చెల్లించాలంటే అదనపు పన్నులు వేయాలి. అందుచేత, యీవిధంగా నష్టపరిహారము చెల్లించటం 20, 25 సం॥ లకు bonds యిచ్చి వాయిదావేసే Proposals ప్రభుత్వాలోచనలో వుందా ?

The Hon. Sri K. Koti Reddi:— అట్టి పరిస్థితులలో ప్రభుత్వము వుంటే, యింతవరకు 3 కోట్ల రూపాయలు మేము యిచ్చివుండము. 20 సం॥ల తర్వాత మీరే అధికారంలోకివస్తారు. కనుక యీ bonds ను చెల్లించడం మానివేయవచ్చు. రాజ్యాంగ చట్టం యిట్టి సూచనకు అనుమతించదు.

Sri T. Nagi Reddi:—ఇప్పుడు ప్రభుత్వం ఆర్థిక స్థితిలో వచ్చిన depression period తగ్గిపోతేనేగాని, యీ నష్టపరిహారాన్ని యివ్వ వీలులేదు. కనుక, దీనిని వాయిదావేయవలసి వుంటుంది. లేకపోతే ప్రభుత్వ ఖర్చు మరింత పెరిగిపోతుంది. అందుచేత ప్రభుత్వము వీటిని వాయిదావేసి, ప్రజోపయోగకరమైన ప్రాజెక్టులమీద ఖర్చుపెడితే బాగుంటుంది. కనుక యీ జమీందారులకు compensation కొరకై ప్రజలమీద క్రొత్తపన్నులు వేయకుండా వుండడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri K. Koti Reddi :—క్రొత్తపన్నులు వేయకుండా ప్రజలకు కావలసిన కోర్కెలన్నీ కోరుతూంటే అవన్నీ ఎట్లా జరుగుతాయి? కనుక ప్రజలు కోర్కెలుకోరకుండాఉంటే ప్రజలపై క్రొత్తపన్నులు విధించము. ఈ estates అన్నీ గతంలో మీలో కొందరి పెద్దలు, మాలో కొందరు

మహనీయులు కలసి తీసివేశారు. అందుచేత యీ compensation ఇవ్వడానికి పన్నులు వేయకుండా ఎట్లా కూర్చొన జూస్తున్నాము? మేము అటువంటి అన్యాయం చేయము. వారికి యిప్పటికే 3 కోట్ల రూపాయలకు పైన compensation యిచ్చాము. మా కాలంలో మేము యివ్వలేకపోతే మీరు అధికారానికి వచ్చినపుడు మీరు యివ్వండి.

Sri Pillalamarri Venkateswarlu :—ఇప్పుడు యీ ప్రభుత్వమునకు శక్తిలేదని ఖచ్చితంగా కనబడుతోంది. ఈ విషయం మంత్రిగారు యిచ్చిన సమాధానమునుబట్టి తెలుస్తోంది. ఆరుకోట్ల రూపాయలు చెల్లించవలసివుంటే యీ ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికలు, పథకాలు అమలు జరపడం కష్టం అవుతుంది కనుక ప్రభుత్వంవారు 25 యేండ్లకు జమీందారులకు చెక్కులు యిచ్చి, తరువాత cash రూపంలోకి మార్చుకొనడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా? అందుకు అనుగుణంగా ఆలోచించి. ప్రభుత్వము ఆ విధంగా ఒక బిల్లును తీసుకువస్తుందా?

The Hon. Sri K. Koti Reddi :— 25 సంవత్సరములకు మీరు ప్రభుత్వంలోకి వస్తారు. అప్పుడు యీ చెక్కులన్నిటినీ మీరు cash చేయవచ్చు. అంతేకాని, Congress ప్రభుత్వము అన్యాయము చేయడానికి, అప్పులుచేయడానికి పాలుపడలేదు. జమీందారులకుగాని, landholders కు గాని ప్రతిఫలము యిచ్చే సందర్భంలో అదంతా సకాలంలో యివ్వడానికే యీ ప్రభుత్వము కృషిచేస్తున్నది. అసలు ప్రతిఫలమే యివ్వకూడదని చెప్పడం మంచిదికాదు, సబబుకాదు. వాయిదా వేయడం అటువంటి ఆలోచన మాకులేదు. మేము శక్తివంచన లేకుండా న్యాయం చేస్తాము.

Land cultivated under Japanese method of cultivation

* 138 Q:-Sri S. Vemaiah :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state the extent of land cultivated in this fasli under Japanese method of cultivation in the State district-war?

The Hon. Sri P. Thimma Reddi:—The extent of land cultivated during the fasli (F. 1363) under Japanese method of cultivation in the various districts is given below;—

[23rd February 1954

District	*Area in acres*
Srikakulam	1797
Anakapalle	126
Eluru	444
Kakinada	142
Vijayawada	358
Guntur	448
Nellore	1885
Chittoor	115
Cuddapah	94
Anantapur	76
Kurnool	39

1363 ఫసలీ సం॥లో యీ జపనీస్ సాగువిధానముక్రింద ఈక్రింది విధంగా ఆంధ్ర జిల్లాలలో భూమి సాగుఅయింది :—

జిల్లా	ఎకరములు
శ్రీకాకుళము	1797
అనకాపల్లి	126
ఏలూరు	444
కాకినాడ	142
విజయవాడ	358
గుంటూరు	448
నెల్లూరు	1,885
చిత్తూరు	115
కడప	94
అనంతపురం	76
కర్నూలు	39

Sri K. Subba Reddi :—ఈ Japanese method of cultivation మూలకంగా అధికంగా వ్యవసాయానికయ్యే ఖర్చు యెంత ? దాని నుంచి అధికంగా సాగుచేయబడిన పంట ఎంత ?

The Hon. Sri P. Thimma Reddi :—పెట్టే ఖర్చుకన్న, వచ్చే ఆదాయము యెక్కువని అన్నారు.

Sri. T. Nagi Reddi:— ఈ Japanese method of cultivation వివిధజిల్లాలలో యేమాత్రం ఆదాయం యిచ్చింది ? అందుకు ఆయా గ్రామాలకు సంబంధించిన విషయాలన్నిటిని ప్రభుత్వం సేకరించి,

యీసాగుచేసే విధానాలను అభివృద్ధిచేసి, ఆవిధానాలను ప్రజలకు అర్థమయ్యేటట్లు ప్రభుత్వము చేస్తుందా ?

The Hon. Sri P. Thimma Reddi:— ఇందుకుగాను ప్రభుత్వము ప్రత్యేకసిబ్బందితో అంచనాలు, సూచనలు, లెఖ్ఖలు మొదలగునవి తయారుచేస్తున్నది.

Sri Pillalamarri Venkateswarlu:—మాసూచనరావడంలో కూడ, ప్రభుత్వవైఖరిలో మార్పు యేమైనా వస్తుందా ?

The Hon. Sri P. Thimma Reddi:—Japanese అనే పేరు వుండడంవల్ల మీ కేమి అభ్యంతరం లేదనుకుంటాను.

Sri T. Nagi Reddi:—అభ్యంతరంవుంటే ఆ ప్రశ్న వేసివుండము. ఇప్పుడు మా ప్రశ్న clear గా వుంటుందనుకుంటాను. మేము ప్రశ్న వేయకముందే ఆ కార్యక్రమం ప్రారంభించామన్నందుకు సంతోషమే !

The Hon. Sri P. Thimma Reddi:-- అందుకనే నేను యిట్లు జవాబు చెప్పాను. ఆ పేరు విన్నందుకు యేమైనభయం వుంటుందేమోఅని.

Sri T. Nagi Reddi:— ఈ Japanese method of cultivation ప్రకారము రైతులకు యెకరానికి రు. 35 లు చొప్పున అప్పు యిస్తున్నారు. ఈ వ్యవసాయ పద్ధతి ప్రకారము రైతులను సాగుచేయవలెనని చెప్పుచున్నారు. కనుక ఈ పద్ధతిలో వ్యవసాయము సాగుబడికి ప్రోత్సాహించడానికి సామాన్య రైతాంగానికి మరికొంత అప్పులు యివ్వడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదా ?

The Hon. Sri P. Thimma Reddi :— ప్రభుత్వానికి సామర్థ్యం వున్నంతవరకు, సామాన్య రైతులకుకూడ సహాయం చేయడానికి సిద్ధంగా వున్నది.

Sri P. Pundarikakshacharyulu :— ప్రశ్నలు వేయకుండా, యీ సమాచారం అంతా ప్రభుత్వం సేకరిస్తుందని మంత్రిగారు సెలవిస్తారా ? ఈ Japanese method of cultivation ను అనుసరించడం వల్ల results యేవిధంగా వున్నాయి ? ప్రభుత్వము ఆ సమాచారాన్ని అంతా తెలియజేస్తుందా ?

[23rd February 1954

The Hon. Sri P. Thimma Reddi:—అటువంటి సమాచారము యివ్వడానికి, April, May నెలలవరకు కొంతవ్యవధి కావలసివుంది. అప్పటికికాని results పూర్తిగా లభ్యంకావు.

Sri S. Narayanappa :—ఈ new Japanese Method of Cultivation ప్రకారము ఆంధ్రదేశం మొత్తంమీద యెక్కడైనా వ్యవసాయ కేంద్రములను స్థాపించారా ? ఆ విధంగా స్థాపించివుంటే మొత్తం యెన్ని యెకరాలభూమి నాగుచేశారు ? ఎంత ఖర్చు పెట్టారు ? ఎంతపంట అదనంగా వచ్చింది ? ఈ వివరాలు సెలవిస్తారా ?

The Hon. Sri P. Thimma Reddi :—అటువంటి report మాకేమీ రాలేదు. April, May నెలలలో report రావడంతోనే సమర్పించబడుతుంది.

Sri P. Venkatasubbayya :— కడప జిల్లాలో Japanese Method of Cultivation ప్రకారం 94 ఎకరాలు సాగుఅయింది. ఆ సాగు యెవరెవరు చేసారో ఆరైతుల యొక్క పేర్లు చెపుతారా?

The Hon. Sri P. Thimma Reddi :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

Sri R. Siddanna Gowd :--ఇటువంటి సమాధానము యేపద్ధతి ప్రకారము గౌరవనీయులగు మంత్రిగారు సేకరించారు ?

The Hon. Sri P. Thimma Reddi :-- దీనికి ఒక వ్యవసాయ శాఖవుంది. అది Agriculture శాఖ. వారు వివరాలు పంపుతే, తద్వారా సేకరించబడుతుంది.

Sri Pragada Kotaiah :--అధ్యక్షా, ఈ జాపనీస్ వరిసాగుపద్ధతి ప్రకారము పంట తగినంత రాలేదని, పైరుమాత్రమే అభివృద్ధి అవుతున్నదని మంత్రిగారికి తెలుసునా ?

The Hon. Sri P. Thimma Reddi :-- అది అయా చోట్లవుండే వివిధ తరగతులవారిగా తీసుకోనబడిన భూమియొక్క గుణమును బట్టి ఆకు పెరుగుతుంది. దీనికి సంబంధించిన వివరాలను ప్రభుత్వశాఖ అందజేస్తుంది.

Sri S. Vemaiah :-- ఇప్పుడు ప్రభుత్వమువారు యీ సాగుబడి చేసేవారికి యేమైనా subsidies యిస్తుందా? లేకపోతే వారంతవారు సాగు చేస్తున్నారా ?

23rd February 1954]

The Hon. Sri P. Thimma Reddi :— కొన్నిచోట్ల సాగు వారంతట వారు చేస్తున్నారు. ఎక్కడైనా యెరువులు, విత్తనములు కొనుక్కొనుటకు కావాలంటే అప్పుకూడ యిస్తున్నారు.

Inclusion of Bellary town, Moka firka, etc., in Andhra State.

* 139 Q:—Sri G. C. Kondayya :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government propose to take up the question of including Bellary town, Moka and Roopanagudi firkas in Andhra State with the Government of India ; and

(b) if so, the steps that the Government propose to take to include them in the Andhra State?

The Hon. Sri T. Prakasam :—(a) and (b) Government propose to constitute committees of non-officials and appoint a special officer to assist them as Secretary, in order to collect relevant material in respect of disputed areas on Andhra border and prepare our case for consideration by this Government and presentation to the appropriate body.

Non-officials తో కూడిన ఒక కమిటీని ప్రభుత్వము నియమించబోతున్నది. ఆకమిటీకి సహాయముచేయుటకు ఒక Special officer ను Secretary గా నియమిస్తారు. వారికి ఆంధ్రసరిహద్దులోవున్న తగాదాలువున్న ప్రదేశాలన్నిటిని గురించిన విషయాలను సేకరించి యిస్తారు. ఆ కమిటీవారు తమ నివేదికను తయారుచేసి యిస్తారు.

బళ్లారి, రూపనగుడి మోక ఫిర్కాలే కాకుండా, యితరత్రా అక్రమంగా ఆక్రమించబడిన భాగాలు విషయమైకూడ ఒక నివేదికను ప్రభుత్వమువారు కమిటీ సమర్థించిన తరువాత దానిని High power Commission దగ్గర దాఖలు చేస్తారు. ఇందుకుగాను అక్కడవుండే వారితో. ఒక non-official committee ని యేర్పాటు చేసుకొనప్పుడు దానికి తగిన సాక్ష్యమును మొట్టమొదట యేర్పాటు చేసుకొంటారు. ఈ సాక్ష్యాని Special Officer గారు అంతాచూచుకొని కమిటీకి యిస్తారు. ఈవిషయంలో లాయర్లు అందరినీ అందులో పనిచేయుటకే తీసుకోవాలి. అదంతా ప్రభుత్వము పరిష్కారము చేస్తారు. ఇదంతా పెద్ద వ్యవహారము మనకిప్పుడు బళ్లారిపోయింది కనుక, ఆ 3 తాలూకాలేగాక, యితర 3 తాలూకాల విషయంలోకూడ చెప్పిచేసుకోవలసిన కార్యక్రమం అంతా

[23rd February 1954

మీ అందరి తరఫున ప్రభుత్వము తరఫున పూర్తి వివరాలు మనం present చేసేదానికి తగినట్లుగా, బళ్లారి సిరా-మన ఆంధ్రదేశానికి వచ్చేటట్లుగా చేయవలసిన ప్రయత్నం అంతా చేస్తాము.

Sri G. C. Kondayya:—ఈ బళ్లారితోసహా ఇంకా కొన్ని ప్రాంతాలు మనరాష్ట్రంలో చేర్చేవిషయమై ఈ ప్రశ్న ఏమైనా ఆక్షేపణీయమైనదా? ఇలాంటి విషయములగురించి ఆలోచించుటకు ఒక కమిటీని వేశామన్నారు ఆ కమిటీ linguisitic base మీద పనిచేస్తుందా లేక boundary విషయాలమీద పనిచేస్తుందా? అందువల్ల ఈ విషయమై అనగా బళ్లారి ప్రాంతాలను మన రాష్ట్రంలో చేర్చేందుకు ఆంధ్ర ప్రభుత్వము Central Government తో ఏమైనా సంప్రదింపులు జరిపారా? జరిపితే దీనిపై Central Government ఏమి తెలియజేసింది?

The Hon. Sri T. Prakasam:— ఈప్రశ్న సరిగానే వుంది. ఈప్రశ్న అడిగినందుకు నేనేమీ ఆక్షేపించడంలేదు. ఈ విషయమై Central Government వారు ఆలోచిస్తున్నారు. ఈ విషయంగురించి సంప్రతించడానికి మనకు ఇండియా ప్రభుత్వంవారు ఎక్కువ అవకాశం యిస్తున్నారు. ఇలాంటి విషయములను గురించి ఆలోచించుటకు గాను High Power Commission ను నియమించడం జరిగింది. వారు చేయవలసిన పనులు ఇలాంటివే. వారు ఇలాంటి విషయాలపైన చర్చలను జరుపుతారు. ఈ బళ్ళారి ప్రాంతాన్ని మన రాష్ట్రంలో చేర్చడం విషయంలో వారు చేయవలసినది చేస్తారు. వారు ఈ విషయం గురించి చర్చలు జరుపుచున్నారు. బళ్లారివాళ్ళు ఆడవాళ్లుసైతం ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూతో వారికుండే కష్టాలను చెప్పుకుంటున్నారు. అప్పుడు ఆయన "High Power Commission వస్తుందని" వారితో అన్నివిషయాలు చెప్పకోవలసిందని, వారు వాటిపై చర్చించగలరని చెప్పారు. అంతాకూడా ఆకమిటీవారు చేస్తారు. అదికూడా చూసుకొని మనం పనిచేసుకోవచ్చు. తరువాత మనదేశాన్నిబట్టి మనస్థితినిబట్టి, మన వ్యవహారాలను బట్టి ఇటువంటి విషయాలను చూస్తామని చెప్పాను. అడిగిన ప్రశ్న సరిగానే ఉంది చేయవలసినది చేస్తామని చెప్పున్నాను

Sri M. Bapaiah Chowdary :— అధ్యక్షా! ఇపుడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ అయిన తరువాత cabinet మంత్రులు అనేక సార్లు

meet అయ్యారు ఒకసారైనా ఈ బళ్లారి సమస్యగురించి ఏమైనా చర్చ చేశారా? చర్చ జరిగినట్లైతే ఏమి నిర్ణయం చేశారో చెప్తారా?

The Hon. Sri T. Prakasam :—బళ్లారి విషయమై Cabinet meeting లో ఒకసారి తెలుపడమైనది. వారు తెలుసుకోవడమూ అయినది. దాని విషయమై వారు అందరు వారి వారి అభిప్రాయములను వెల్లడించారు. వారంతా ఈ విషయమై ఏకాభిప్రాయంతోనే ఉన్నారు. ఈ విషయంలో వారు అంతా అనుకూలంగానే ఉన్నారు. High Power Commission కు కూడా వారు అంతాకలసి బళ్లారి ప్రాంతాన్ని మన రాష్ట్రంలో చేరాలనే, ఏకాభిప్రాయాన్నే వెల్లడి చేస్తారు. దానిని గురించి మీరు ఏమీ సందేహం వుంచుకో నవసరంలేదని నేను చెప్తున్నాను.

P. W. D. Circle, Nellore District.

* 140 Q.—Sri G. Yellamanda Reddi :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government propose to form a Public Works Department Circle in Nellore district in view of the fact that there are many divisions to form part of such a circle?

The Hon. Sri N. Sanjeeva Reddi :—The answer is in the negative.

Sri G. Yellamanda Reddi :—అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో పెన్నారు ప్రాజెక్టు వున్నది. ఇంకా పెద్దపెద్ద పనుల దృష్ట్యా యీ జిల్లాలో ఒక సర్కిల్ అవసరమని జిల్లా ప్లానింగ్ బోర్డు ప్రభుత్వానికి రికమండు చేసినది. కాన ప్రభుత్వము యీ విషయాన్ని ఆలోచిస్తుందా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—పనినిబట్టి, circle ను బట్టి, పని ఎక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వం తప్పకుండా ఏర్పాటుచేయుటకు ఆలోచిస్తుంది

Sri B. Sankarayya:—నెల్లూరు జిల్లా Planning Board తీర్మానంచేయడం, దాని ప్రకారం అక్కడ పనిఎక్కువగా ఉన్నదని చెప్పడం, దానిని Superintending Engineer, Chief Engineer లు దానిని సమగ్రంగా పరిశీలించి ఆమోదించినప్పటికీ, మంత్రిగారు పనినిబట్టి

ఏర్పాటుచేయడానికి ఆలోచిస్తామని శెలవిచ్చారు. అంటేవారి అభిప్రాయాలనుకూడా వీరు అబద్ధమని చెపుతున్నారన్నమాట.

The Hon. Sri N. Sanjeeva Reddi:—మీరు అందరి అభిప్రాయాలు ఎలా తెలుసుకున్నారండీ? కాని మీరు చెప్పింది తప్పని నేను చెప్పున్నాను. అసలు విషయమేమిటో తెలుసుకోకుండానే ప్రశ్నలు వేస్తూంటారు, అలాంటి విషయమేమీకాదు. మీరు ఊహాగానంలో వున్నారని నేనుచెప్పున్నాను.

Sri G. C. Kondayya:—P. W. D. tanks ను మరమ్మత్తులు చేయటానికి ఇప్పుడున్న Supervisors చాలడంలేదు. అందువల్ల వాటి repairs సరిగా జరగడంలేదు. అందువల్ల 15 tanks కు గాని, 20tanks కు గాని ప్రత్యేకంగా ఒక supervisor ను వేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఈ విధంగా fixed గా కొన్ని చెరువులకు ఒక్కొక్క supervisor ని వేయడం సరిగా ఉండదు. చెరువుల సంఖ్యనుబట్టి supervisors ను వేయడం ఎక్కడైనా ఉన్నదా? అన్ని చెరువులు సమానంగా వుండవు. చెరువులలో 5 వేల నుంచి 50 వేల రూపాయల మరమ్మత్తు అయ్యేవి ఉంటాయి. అందుచేత వాటి మరమ్మతు పనులలోకూడా తేడా వుంటుంది. ఇలాంటప్పుడు చెరువుల సంఖ్యను బట్టి fixed గా కొన్ని చెర్వులను ఒక supervisor యొక్క బాధ్యతక్రింద ఉంచడానికి వీలుండదు. కాబట్టి చెరువులకుండే పనులనుబట్టిమాత్రమే supervisors ను నియమించుటకు వీలవుతుంది. అందుచేత దీనినిగురించి మేము ఆలోచిస్తామని చెప్పున్నాను

Sri P. Pundarikakshacharyulu :— పెద్ద పెద్ద జమీందారీలు రద్దుచేసి స్వాధీనంచేసుకున్న తరువాత, ఆ ప్రాంతములో Engineering Staff చాలడంలేదని అక్కడ Engineers, శాసనసభ్యులుకూడా విజ్ఞప్తి చేసియున్నారు. ఆ విజ్ఞాపనలపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో చెప్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—అలాంటి ప్రాంతాలలో పని ప్రారంభించినపుడు అక్కడ పనినిబట్టి అదనంగా staff ను appoint చేస్తాము. సాధారణంగా జమీందారీ ప్రాంతాల్లో Minor Irrigation, Food Production వాళ్లుమాత్రమే చూసుకుంటున్నారు.

23rd February 1954]

Sri M. Veerabhadram :—పని ఎక్కువ ఉంటేనే ఎక్కువ staff ను appoint చేస్తామన్నారు. ఇపుడున్న పనికే ఇపుడున్న staff చాలదని మన ప్రభుత్వానకి తెలుసునా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :-- ఇప్పుడున్న పనికే చాలడంలేదన్నారు. అక్కడక్కడ ఉన్న పనినిబట్టి అక్కడ staff ను వేయడం జరిగిందని అపుడే ఒకసారి చెప్పాను. పనితక్కువగా ఉంటే staff తక్కువగా ఉంటుంది. ఎక్కువగాఉంటే ఎక్కువ staff ఉంటుంది. కొన్నికొన్ని చోట్ల ఇదివరకున్న పనికంటే హెచ్చైతే ఇపుడు అదనంగా tsaff ను వేస్తాము. అందువల్ల ఇపుడున్నపనికి ఇపుడు staff చాలక పోవడమంటూలేదు.

Sri G. Latchanna :-- మా జిల్లాలో జమీందారీ ప్రాంతాల్లో చెరువుల మరమ్మతులకు అక్కడ ఇపుడు ఉన్న staff చాలడంలేదనీ' అందుచేత అక్కడ ఇంకా అదనంగా వేసుకోవాలనీ, అక్కడ P. W. D. శాఖనుంచి వచ్చిన reference విషయం ప్రభుత్వానికి తెలుసా ? ఈ విషయమై వారు ఆలోచిస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—మనం నెల్లూరు జిల్లాను మొదలుపెట్టి శ్రీకాకుళంజిల్లా వరకు వెళ్లాం. శ్రీకాకుళం జిల్లాలోని జమీందారీ ప్రాంతాల్లో ఏమైనా పనులకు staff ఇంకా అవసరం ఉంటే దానిని గురించి మేము విచారిస్తాము.

Sri K. V. Ramesam:—విశాఖపట్టణం జిల్లాలోకూడా పనులు చేయడానికి అక్కడ circles లో వున్న staff చాలదని తెలియ వచ్చింది. అచ్చట ఇంజనీరులు చాలినంతమంది లేకపోవుటవలన, అచటి schemes సరిగా అమలులోకి రావటంలేదు. క్రొత్త స్కీములను ప్రారంభించడం లేదు. ఉన్న schemes కూడా పూర్తవడంలేదు. అందుచేత ఇంకా అదనంగా staff ను వేయాలనుకుంటున్నాము.

(No reply.)

Mr. Speaker :—I think the same answer would be given to this question also. The supplementary question must have at least some bearing on the main question.

Sri R. Siddhanna Gowd:— అయ్యా ! Technical సిబ్బంది ధారకడం ఇబ్బందిగా ఉండడంవల్ల ఈచెరువుల. మరమ్మతుపనులు జరగ

కుండగా ఉంటున్నాయా? అసలు ఇపుడు మనరాష్ట్రంలో ఉన్న Minor Irrigation, P.W.D. శాఖలను కలిపివేసినట్లైతే, చెరువుల మరమ్మతులు చాలా సమర్థనీయంగా జరగడానికి వీలుగా ఉంటుంది. ఇలాగే అన్నిటినీ వారు కలిపిపనిచేస్తే schemes ఎక్కువగా తొందరలో పూర్తవడానికి వీలుగా ఉంటుంది. అందుచేత P. W. D. శాఖను, Minor Irrigation శాఖలను కలపడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:— Technical staff ను వేయటానికి ఇబ్బందేమీ లేదు. Technical సిబ్బంది దొరుకుతారు కాని డబ్బు తక్కువవల్ల వారిని వేసుకోవడానికి వీలులేక పోతోంది. చదువు కున్నవాళ్లు చాలామంది ఉన్నారు. కాని ఇప్పుడు మన ప్రభుత్వంవద్ద డబ్బులేక పోవడంవల్ల వారిని వేసుకోడానికి వీలులేక పోయింది. ఇంక P. W. D., Minor Irrigation, Food Production శాఖలను కలిపితే మీరు చెప్పినట్లు అన్నిస్కీములను వారు సమగ్రంగా పరిశీలించి చేయ డానికి వీలుగానే ఉంటుంది. వీటిని కలిపే విషయమై ప్రభుత్వం ఇది వరకటినుండి ఆలోచిస్తున్నది.

Sri S. Narayanappa :—ఒక్కొక్క Circle ద్వారాస్కీములు సరిగా జరగడంలేదు. చెరువుల మరమ్మతులు చేయడానికి, వాటి విష యంలో investigation చేయడానికి staff చాలడం లేదంటున్నారు. అందుచేత ఇంకా సర్కిల్సును ఎక్కువ ఏర్పాటుచేసి అక్కడ మరమ్మ తులు సులభంగా జరగడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—Circles ను ఏర్పాటు చేసి investigation చెయ్యవచ్చు. కాని investigation చేయుటకు కూడా చాలా డబ్బు అవసరం. డబ్బులేని కారణంచేత investigation చేయించడంలేదు.

Sri C. Subbarayudu :— వ్యవసాయ సంబంధమైనటువంటి విషయములపై investigation చేయుటానికి చాలా డబ్బు కర్చుపెట్ట వలసి వస్తుందంటున్నారు. అందుచేత ఇపుడు అర్జంటుగా చేయవలసిన పనుల విషయమై Survey చేయడం చాలా అవసరమని ప్రభుత్వంవారు భావిస్తున్నారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— ఎక్కువ అవసరమై నటువంటి పనులను చేయుటకు survey చేసి investigation చేయిస్తాము.

ఏమీా అవసరం లేకుండా investigation చేయుటవలన చాలా డబ్బు అనవసరంగా ఖర్చు అవుతుంది. అందుచేత అవసరమైన వాటికి investigation చేయించుతాము. ఇపుడు ఊరకే investigate చేయడం అంత urgent necessity కాదు.

Sri C. Subbarayudu :—ఇలాగ కనుక Circles ఏర్పాటుచేసి investigate చేసి, river basin లు మొదలైన నీటి వనరులను survey చేసి, నీటివసతి కలుగజేసి నట్లైతే బాగుంటుంది. ఈవిధమైనటు వంటి investigations ను, ఇపుడున్న Staff తోటే ఎక్కువ డబ్బును ఖర్చుపెట్టకుండా చేస్తే ప్రజలకు సౌకర్యములు కలుగుతాయి. Special Circles పెట్టి survey చేయించి investigations చేయించడం అవ సరం, కనుక వాటిని చేయిస్తారా అని అడుగుతున్నాను.

The Hon. N. Sanjeeva Reddi:— ముఖ్యావసరమైనటువంటి పనులకు investigations, survey చేయించడానికి ఆలోచిస్తామని చెప్పున్నాను. అలాకాకుండా ఊరకే investigations చేస్తూంటే చాలా డబ్బు అనవసరంగా ఖర్చవుతుందని చెప్పున్నాను. అవసరమైనవాటికి investigations, survey చేయించుతామని మాత్రం హామీ యిస్తున్నాను.

Sri D. Seetharamiah :—అధ్యక్షా ! December నెలలో చిత్తూరుజిల్లా Half-yearly Irrigation Ryots Conference జిల్లా కలెక్టరు అధ్యక్షతను జరిగింది. వారు ఒక తీర్మానంచేసి ప్రభుత్వా నికి పంపారు. అదేమిటంటే చిత్తూరుజిల్లాలో irrigation పనులను చేయ టానికి ఇపుడు అక్కడవున్న engineering staff చాలదనిన్ని, ఇంకా ఎక్కువ staff ను వేయాలనీ ప్రభుత్వంవారికి విజ్ఞప్తి చేశారు. ఆతీర్మాన మును మీారు పరిశీలించారా ? అయితే దానిపై చర్య తీసుకుంటారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :-- అనేకమైన విజ్ఞప్తులు మొదలైనవి వస్తాయి. వాటి నన్నింటినీ నేనెలా చూస్తాను? దీనిని నేను చూడలేదు. అవసర మైనప్పుడు, పనినిబట్టి, పని ఎక్కువగావుంటే engineering staff ను ఎక్కువగా వేస్తామని నేను చెప్పనే చెప్పాను. ఈ విషయమై నేను విచారిస్తాను.

Sri G. Latchanna:-- ఇపుడు జమీాందారీ ప్రాంతాలలోని irrigation పనులు, చెరువులు మరమ్మతులు, చేయటానికి minor

irrigation వారువున్నారు. సాధారణంగా వారే ఆ ప్రాంతాలలో అట్టిపనులను చేస్తారని అన్నారు Irrigation విషయంలో కొన్ని పెద్ద పనులకు ప్రత్యేకమైన సిబ్బందిని అక్కడ ఏర్పాటు చేయడం అవసరమనీ, minor irrigation వారు అసనులు చేయుటకు సరైనవారు కారని ప్రభుత్వానికి తెలుసా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :-- ఇప్పుడు వాటిని అప్పగించవలసిన అవసరం లేదు వాటిక సంబంధించిన విషయాలు irrigation and Revenue Departments దగ్గర ఉన్నాయి.

Sri P. Pundarikakshacharyulu :— మంత్రిగారు ఇప్పుడే యిక్కడ సమాధానం ఇస్తూ investigation అయిన స్కీంసు చాలా ఉన్నాయి, వాటన్నిటిని అమలుజరుపుట చాలాకష్టం అనిచెప్పారు. కాని Detailed investigation పూర్తిచేసిన వాటిని విడిచిపెట్టి ఎబాండన్ అయిన వాటిని తీసుకుంటున్నారంటె ఆస్కీంసుపనికి రావనా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :-- అవి పనికిరావని త్రోసివేయడంలేదు. మిగిలిన వాటిలో మంచివి తీస్కొబడుతున్నవి. అలాంటివి investigate కాకపోయి నప్పటికీ తీస్కుంటున్నాం.

Sri B. Sankarayya :-- జిల్లా Planning Board ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ, సూపరింటెండింగ్ ఇంజనీరు రికమండ్ చేసినప్పటికీ సబ్ డివిజన్ ను ఎక్కువచేయడం జరగకపోవడానికి కారణం చెప్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—సిబ్బంది లేకపోవడం వల్ల ఎక్కువగా సిబ్బంది వేయడానికి ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి.

Tank bed lands in Punur, Nellore Taluk.

* 141 Q:—Sri K. Krishna Rao :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) whether the tank bed lands in Punur, Nellore taluk, were taken up for cultivation and were under cultivation for over nine years by the landless poor of the village under Grow More Food Scheme ;

(b) whether it is a fact that the cultivators of the lands in clause (a) were instructed by the Revenue authorities of the taluk not to cultivate them in this fasli ; and

23rd February 1954]

(c) the reasons for asking those agricultural labourers not to cultivate them?

The Hon. Sri K. Koti Reddi :—(a) The tank bed lands in Punur have been under unauthorised cultivation since Fasli 1354 and it is reported that most of the encroachers own wet lands under the tank.

(b) & (c) : As the encroachments were within the F. T. L of the tank, they were held objectionable and progressive penalties were being levied. The Public Works Department authorities have since investigated the question further and in consultation with them the Collector has instructed the Tahsildar, Nellore to evict all the objectionable encroachments within the F. T. L. of the tank.

Sri K. Krishna Rao — తొమ్మిది ఫసలీలనుంచి గ్రోమోర్ ఫుడ్ కేంపెయిన్ క్రింద చేస్తూంటున్న భూములు ఇప్పుడు ఈ 1364 ఫసలీలోఎలా అబ్జక్షనబుల్ అవుతుంది?

The Hon. Sri K. Koti Reddi:—అందరికీ తెలిసిన విషయమే. యుద్ధసమయంలో ఈదేశంలో కావలసిన ధాన్యం లేకపోడంవల్ల ఖాళీగా ఉన్న భూములను సాగుచేస్తూమని చెప్పారు ఇప్పుడు ఆ ధాన్యం కొరత తీరిపోయింది అంతేకాని వారికి శాశ్వతంగా పట్టాలు ఇస్తామని చెప్పలేదు ఇప్పుడు ఆ tank beds మీద సాగుచేస్తూనిస్తే తరువాత ప్రభుత్వమే దానిమీద ఖర్చుపెట్టవలసి వుంటుంది. Tank beds లో ఉన్నటువంటి భూమి ఎప్పుడైతే మనం సాగుచేశామో, వర్షంపడితే అక్కడ ఉండే మన్నంతా కొట్టుకుపోయి ఆ tank యొక్క capacity తగ్గిపోతుంది. అప్పుడు ఈ భూమికాక ఆ ప్రక్కనఉండే భూమికూడా, కొట్టుకు పోతుంది. అందుచేత ఈ tank bed లకు అనుమతి ఇవ్వడం లేదు. అటువంటివాటిని శాశ్వతంగా పట్టా నిమ్మంటే ఇవ్వడానికి వీలు లేదు

Sri M. Bapaiah Chowdary :— మంత్రిగారు శలవిస్తూ ప్రోగ్రెసివ్ పెనాలిటీస్ వేశారని అన్నారు. ఏ ఏ సంవత్సరంలో ఎంతెంత పెనాలిటీస్ వేశారో చెప్తారా?

The Hon. Sri K. Koti Reddi —వేరే ప్రశ్న వేయాలి.

Sri K. Krishna Rao -మంత్రిగారు చెప్పడంలోచాలా దీర్ఘంగా చెప్పారు Abandon అయిపోయినటువంటి tank beds ను వ్యవసాయా

[23rd February 1954

నికి ఉపయోగిస్తున్నారు నెల్లూరుజిల్లాలో చాలా tanks ఆ విధంగా abandon అయిపోయాయి. పొలిటికల్ సఫరర్సుకుకూడా కొన్ని lands ఇచ్చారు House sitesకు కూడా ఇచ్చారు. అట్లుఆక్రమించుకొని ఉంటుండగా, కొంతమందికి మాత్రం ఎవిక్షన్ఆర్డర్సు పాస్ చేశారు తక్కువ level లో ఉన్న lands ను house sites గా ఇచ్చినప్పుడు ఎత్తైన tank bed lands ను ఏవిధంగా objectionable అన్నారో నాకు అర్థం కావడంలేదు. ఆ విధంగా abandon అయిన tank beds లో cultivation unobjectionable గా నిర్ణయిస్తారా?

The Hon. Sri K. Koti Reddi :—కావలసిన information తెప్పించి ఇస్తాం. ఈ భూమి అంతాకూడా ప్రభుత్వ స్వాధీనంలో నేడుంది. ఆవిషయం గురించి మరొకప్రశ్న వేసినాసరే, లేకపోతే అది తెలుసుకొని జవాబు చెపుతాను

Sri T. Nagi Reddi :—ఈ ప్రశ్నలు సిద్ధంగా సొంతంగా పంపించినప్పుడు అక్కడ ఉండేసమాచారం అంతా పూర్తిగా సేకరించిక పోవడానికి కారణం ఏమిటి? అక్కడ ఉండే lands లో ఎంతసాగౌతున్నదనే విషయాన్ని ఉద్యోగులు ప్రభుత్వానికి పంపించితీరాలి. ఒకసారి ఒక ప్రశ్న అడిగినప్పుడు దానికి సంబంధించిన సమాచారం అంతాసేకరించాలి. లేకపోతే ముక్కలు ముక్కలుగా ప్రశ్నలు పంపించాలని వారి అభిప్రాయమా? కాబట్టి ఇకనుంచైనా పూర్తి సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri K. Koti Reddi :— చేస్తాను. ఈ tank bed lands సాగు చేసుకోడానికి అప్పటి పరిస్థితులనుబట్టి special గా allow చేసి ఉండవచ్చు. అయితే యిప్పుడు మన పరిస్థితి కాస్త బాగుపడింది. కాబట్టి వాటిని ఇప్పుడు allow చేయుటంలేదు తప్ప, వేరేమీకాదు. ఒక వేళ ఈ tank యొక్క capacity increase చేసినట్టయితే ప్రభుత్వం తిరిగి వాటిని కొనుక్కోవలసి వస్తుంది.

Sri Pillalamarri Venkateswarlu :— Abandon చేసిన tank beds అయితే వాటిమీద పెనాలిటీస్ వేయడం మానివేసి వాటిని పట్టాలమీద రైతులకు ఇస్తారా?

The Hon. Sri K. Koti Reddi :—Abandoned tank beds అయినప్పటికీకూడా అవి గవర్నమెంట్ స్వాధీనంలో ఉంటే వాటిని తప్పకుండా పట్టాలమీద ఇస్తాం.

23rd February 1954]

Sri P. Gunnayya:—అధ్యక్షా, ఇదే సమస్య పాలకొండ తాలూకాలో వచ్చింది. సుమారు 500 పేదహరిజనులకు నాగావళి డెల్టాలోని పనికిమాలిన చెరువుస్థలాలు Grow More Food Scheme క్రింద ఒక యకరా, రెండుయకరాలు అక్కడితాలూకా రెవెన్యూ అధికార్లు సాగుకు మొదటి సంవత్సరం యిచ్చారు. రెండుసంవత్సరాలు పోయిన తర్వాత 10 రూపాయలు శిస్తుకట్టి క్రమేపీ 4, 5, 6, 10 వేల రూపాయలు పెనాల్టీక్రింద వసూలుచేశారు. రైతులు ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకున్నారు. వాళ్ళంతా చాలా పేదవాళ్ళు. వాళ్లు గవర్నమెంటుకు చాలా డబ్బు Penalty గా చెల్లించారు. కాబట్టి గవర్నమెంటుకు కూడా కొంతలాభము వచ్చినది. కాబట్టి వారుకట్టిన పెనాల్టీ అయినా రిఫండు యిప్పించాలి. లేదా పనికిమాలిన భూములను పేద రైతులకు పట్టామీదైనా యిప్పించాలి.

The Hon Sri K. Koti Reddi:—ఇవి Progressive encroachments అన్నారు. వాటినుండి తొలగిపోవాలని మొదటి నోటీసుయిస్తారు. ఒకటి రెండు సంవత్సరాలట్లాగే చేస్తారు. గవర్నమెంటు నోటీసు యిచ్చినా తొలగకపోతే పెనాల్టీ వేస్తారు. తర్వాతకూడా తొలగకపోతే పెనాల్టీకూడా పెరుగుతూ వుంటుంది. దీనివల్ల ప్రభుత్వానికి లాభం రావాలని కాదు పెనాల్టీ భరించలేకైనా రైతుభూమినుంచి తొలగిపోతాడేమోనని ఇట్లాచేస్తారు. వారు హెచ్చు మొత్తాలు పెనాల్టీగా చెల్లించారంటున్నారు. కాబట్టి వాటిరిఫండు విషయమై ప్రభుత్వం తప్పక విచారిస్తుంది.

Construction of Water Reservoir in Kakinada

* 142 Q:—Sri C. V. K. Rao:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(a) whether the Government have received a resolution passed by the Municipal Council, Kakinada to the effect that the land purchased by the Municipal Council for the construction of Water Reservoir under Part I Scheme should not be leased out and that the construction of the Reservoir and completion of the work under Part I Scheme should be expedited; and

(b) the steps taken in the matter?

[23rd February 1954

The Hon. Sri D. Sanjivayya :—(a) Yes.

(b) The Government directed the lease of only such portion of the lands as would not be immediately necessary for the execution of the work. The lease was only temporary till the next harvest. The Executive Engineer, Vijayawada had reserved 24 acres of the land for taking up immediately the execution of Part I of the scheme, out of the total extent of 100 acres acquired for the purpose. He had been instructed to pursue urgent action with regard to the execution of work. It was therefore considered that there was no force in the objection of the Kakinada Municipality against the leasing out of a portion of the lands in question and the Municipality was informed accordingly. Tenders for the formation of part of the bund have been called for and the work has since been entrusted to a contractor. Tenders for the balance of the work are being issued by the Executive Engineer (P. H.) Vijayawada.

Assignment of lands in Nellore District

* 143 Q:—Sri S. Vemiah :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) the extent of land assigned by the Settlement Officers in Nellore District from 1950-1953;

(b) the number of persons benefited;

(c) the number of rejected applications; and

(d) the number of Harijans who got land through Settlement Officers in the district of Nellore?

The Hon. Sri K. Koti Reddi :—(a) to (d). Settlement Officers have no powers to assign unoccupied lands in the estate villages taken over by the Government under the Estates Abolition Act.

Telugu as Official Language

* 129 Q:—Sri T. Lakshminarayana Reddi :—Will the Hon. the Chief Minister be pleased to state whether the Government have decided to have Telugu as the official language in all Departments?

[23rd February 1954

The Hon. Sri T. Prakasam :—I understood that the official language should be Telugu. As the formal sanction of the Government has not been given until the information called for is received, I am obliged to say that the Government's formal decision has not yet been recorded.

తెలుగు భాష official language అవునా కాదా అని శ్రీ లక్ష్మీనారాయణ రెడ్డిగారు ప్రశ్నవేశారు. ఆంధ్ర రాష్ట్రం యేర్పడి నప్పటి నుంచీ కూడా తెలుగుభాషే official language గా వుంటుందని నేను అనుకున్నాను. ఇప్పుడు కూడా అదే నమ్మకంతో వున్నాను. కాని ప్రభుత్వంలో ఈ ప్రశ్న వచ్చినప్పుడు కొన్ని క్రొత్త సమస్యలు వస్తే దాన్నిమీద కొన్ని రిఫరెన్సులు చేశాము. ఈ రిఫరెన్సుల మీద జవాబు వచ్చిన తరువాత తీర్మానము చేద్దామనుకుంటున్నాము. కొంచెం ఆలశ్యం అవుతుంది.

ఇదిట్లావుంచి, మీరు వేసిన ప్రశ్నద్వారా నేను గ్రహించిం దేమిటంటే ప్రభుత్వోద్యోగాలలో వుండేవాళ్లంతా ఆంధ్రులా, ఆంధ్రేతరులు కూడా వున్నారా అని తెలుసుకుందామని బాగా ఆలోచించే అడిగారు. ప్రభుత్వోద్యోగాలలో ఆంధ్రులనే కాకుండా ఆంధ్రేతరులను కూడా అవసరార్థం వేసుకున్నాము. ఈ విషయానికీ మీరడిగిన ప్రశ్నకు సంబంధంవున్నది కాబట్టి తెలుగుభాషను రాజభాషగా చెయ్యడంలో ఇదికూడా ఒక Point గా ఆలోచించాము.

Sri M. Hanumantha Rao :— అధ్యక్షా, ముఖ్య మంత్రిగారు, ఇతర ఉద్యోగులు కూడా వున్నారు కాబట్టి ఇది కష్టమవుతుందని సూచన ప్రాయంగా చెప్పారు. ఉద్యోగాలలో ఆంధ్రేతరులు వున్నప్పటికీ దాదాపు వాళ్లందరు తెలుగు ఇప్పుడు నేర్చుకొంటున్నవారూ, ఇదివరకే నేర్చుకున్నవారు ఉన్నారు. కొద్దిమంది ఉద్యోగస్తుల కోసమని దేశంలో అందరు మాట్లాడగలిగే చదవగల భాషను ప్రభుత్వ భాషగా చేయడానికి యేవిధంగానూ ఆటంకా లుండకూడదు గదా? హైదరాబాదులో కూడా తెలుగు భాషను ప్రవేశ పెట్టారు. కాబట్టి ఆంధ్ర ప్రభుత్వం

23rd February 1954]

కూడా దీనిని గురించి ఒక నిర్ణయానికి రావడానికి ముఖ్యమంత్రిగారు కృషిచేస్తారా ?

The Hon. Sri T. Prakasam :— నేను చెప్పినదానికి దీనిని ముడివేయడం లేదు. దీనిని సాధ్యమైనంత త్వరలోనే యేర్పాటు చేసుకోవచ్చు ఇతర కారణాలచేతనే గవర్నమెంటు ఇంతవరకు దీనిని ప్రవేశ పెట్టలేదు. పైన చెప్పిన కారణాలేవీ మనకు అడ్డురావు. ఆంధ్రేతరులు కూడా నిర్ణీతకాలంలోనే తెలుగు నేర్చుకుంటారు.

Sri K. Rajagopala Rao :— అయ్యా, ప్రభుత్వంవారు సాధ్యమైనంత త్వరలో తెలుగులో వ్యవహారాలు నడిపించడానికి ప్రయత్నాలు. చేస్తామని చెప్పారు. సంతోషమే. ఒకవేళ ఒక్కసారిగా దేశమంతటా వ్యవహారాలు తెలుగులో జరిపించడం ప్రభుత్వానికి కష్టమయ్యే పక్షంలో క్రమక్రమంగా ముందుగా కోర్టులలోను, ఆ తరువాత ఇతర పరిపాలనా శాఖలలోను ప్రవేశపెట్టడం సులుభమేమో ఆలోచించి ఆవిధంగా చేయడానికి పూనుకుంటారా ?

The Hon. Sri T. Prakasam :— తప్పకుండా ఆలోచించి అవసరమైన తీర్మానాలు చెయ్యడానికి ప్రయత్నం చేస్తాము.

Sri Vavilala Gopalakrishnaiah :— ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ వ్యవహారాలు తెలుగులో నడపడానికింకా ఎంతకాలం పడుతుందండి ? అది వెంటనే చెయ్యలేక పోయినా ఇక్కడ శాసన సభలో బిల్లులు వగైరాలైనా వెంటనే తెలుగులో ప్రవేశపెట్టడానికి ఏర్పాటు చేస్తారా ?

The Hon. Sri T. Prakasam:—నాకు అనుభవము అట్టేలేదు. కాని మొత్తంమీద ఎంతకాలం పడుతుందో గోపాలకృష్ణయ్యగారు సూచించడానికి ఎక్కువ అవకాశంవుంది. వారేచెప్పవచ్చు ఎంతకాలం అవసరమో! (నవ్వు).

Mr. Speaker :—Question hour over.

II. MOTIONS

CENSURE MOTION RE: POLICY OF THE GOVERNMENT.

Mr. Speaker:– I said yesterday that I would consider the censure motion tabled by Sri Pillalamarri Venkateswarlu. I will now give my ruling.

In form I find that the motion is in order, but in substance it offends against the rule of anticipation. On page 178 of Campion's Introduction to the Procedure of the House of Commons, it is said :

"In applying the Anticipation rule, preference is given to the discussion which leads to the most effective result, and this has established a descending scale of values for discussions - bills, motions, amendments etc."

ఇప్పుడు ఈబిల్లును చర్చలోకి తీసుకోవాలని మంత్రి తిమ్మారెడ్డి గారు ప్రతిపాదించారు. దానిని తీసుకునే ముందుగానే ప్రభుత్వాన్ని Censure Motion వల్లగాని అడ్జరన్‌మెంటు మోషన్ వల్లగాని discuss చేసి దాన్ని anticipate చెయ్యడానికి వీలులేనట్లుగా procedure లో కనబడుతోంది. అంతేకాక ఈ రెండింటిలో ఏది ఒప్పు కుంటే ఎక్కువ effective గా వుంటుందో దానిని ఒప్పుకోవలసి వుంటుంది. ఈబిల్లును ఆలోచించేటప్పుడు principle గాని clauses మీద amendments గాని వీటన్నింటిలో allow చేస్తే effective result వస్తుంది. I have therefore disallowed this censure motion.

Sri T. Nagi Reddi:--అధ్యక్షా, ఈబిల్లులు, మోషన్లు, అమెండు మెంట్లు anticipation అని, ఇది censure motion కు సంబంధించింది కాదని అంటున్నారు. ఇది గవర్నమెంటు పాలసీకి సంబంధించింది. కాబట్టి ఇది ఆర్డరులో లేదని చెప్పడానికి వీలులేదు. ఈ బిల్లుమీద మేము ఇచ్చిన amendments pass అయినా, అది censure motion కానక్కరలేదు. Amendment pass అయినాదానిని ప్రభుత్వం censure గా తీసుకోనక్కరలేదు. గవర్నమెంటు తీసుకున్నచర్యల మీద ప్రతి పక్షం గవర్నమెంటును censure చేయడానికి హక్కువున్నది. ఈ motion తప్పకుండా order లో వున్నదని నాఅభిప్రాయం. ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టినపుడు non-official బిల్లుకాని, తీర్మానంకాని వచ్చి

[Sri T. Nagi Reddi] [23rd February 1954

నపుడు anticipatory అవుతుంది. విడిగా censure motion వస్తే anticipatory గా త్రోసివేయడానికి వీలులేదు. censure motion ప్రవేశపెట్టే హక్కు ప్రతిపక్షానికి వున్నదని దానిని తొలగించడం న్యాయం కాదని భావిస్తున్నాను. అందుచేత ఈ తీర్మానాన్ని చర్చించి తీరవలసిందే. ఇది ప్రతిపక్షం యొక్క హక్కు. దీన్ని ప్రభుత్వం అంగీకరించ వలసివుంటుంది. అందుచేత దీనిని గురించి మరొకసారి ఆలోచించ వలసిందిగా కోరుచున్నాను.

Mr. Speaker :— Is it in order to discuss the subject after a ruling has been given.

The Hon. Sri N. Sanjeeva Reddi :— మీ రూలింగును question చేయకుండా నేను ఒకటి చెప్పదలుచుకున్నాను. ఈ censure motion ఈబిల్లుకు సంబంధించి లేదు అంటున్నారు. Censure motion straight గాతీసుకురావచ్చు. కాని పని జరుగకుండా అడ్డుపడడానికి కాదు.

Sri T. Nagi Reddi :— ఈ censure motion తీసుకురావడం బిల్లుకు సంబంధించి లేదని నేను చెప్పలేదు ఈ బిల్లును గురించి చర్చించినపుడు దానిలో మేము ఇచ్చిన amendment pass అయినా కాకపోయినా అది censure కు సంబందించినదికాదు. ప్రభుత్వంమీద censure అనిచెప్పి ప్రత్యేకంగా తీసుకువచ్చినపుడు anticipatory అని చెప్పి దానిని త్రోసివేయడానికి వీలులేదు. దీనికి protest చేసే హక్కు మాకువున్నది. ప్రతిపక్షానికి వున్నహక్కును ఈ విధంగా హరించడం న్యాయంకాదని నేను మనవిచేస్తాను మీరు మరొకసారి ఆలోచించాలిఅని కోరుచున్నాను. మీరు ఆలోచించడానికి నిరాకరిస్తే మరొకసారి protest తెలియచేస్తున్నాను.

Sri Pillalamarri Venkateswarlu :— మీ రూలింగును question చేయకుండానే మాదృక్పథాన్ని తెలియచేసి మీరూలింగును మార్చుకోవాలని కోరుతున్నాను. Censure motion తీసుకురండి అంటున్నారు సంజీవరెడ్డిగారు. Rule of anticipation adjournment motions కు వర్తిస్తుంది. ఇంతకు పూర్వం వున్న Act ను అమలు జరుపలేము. కనుక ప్రభుత్వ చర్యను protest చేస్తున్నాం. రూలు 48 కూడా చూడండి. ఒకపాలసీని కాని మంత్రినికాని censure చేయడానికి opposition కు అవకాశం వున్నది. అందువల్ల ఇవన్నీ మీరు దృష్టిలో

పెట్టుకొని మీరు ఇచ్చిన రూలింగును పునరాలోచించాలి అని కోరుచున్నాను. ఇదేవిధంగా అనేక తడవలు మేము censure motion పెట్టవలసిరావచ్చు. రేపు బడ్జెటులో అనేకసార్లు పెట్టవలసి రావచ్చును. ఈ నిర్ణయానికి నిలబడేటట్లయితే, అసలు censure motions పెట్టడానికే అవకాశం లేకుండాపోతుంది Democratic procedure కే భంగం కలుగుతుంది. Democratic traditions ను దృష్టిలో పెట్టుకొని అయినా మీ నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని కోరుచున్నాను. రేపు మరొక బిల్లు వస్తుంది. రెవిన్యూ డిమాండ్లమీద మేము censure motion ప్రవేశ పెట్టవచ్చును. ఇపుడు ఇటువంటి నిర్ణయంచేస్తే రేపు మరి ఏ ఇతర బిల్లు వచ్చినా, బడ్జెటులో వస్తోంది, అందులోనే ప్రభుత్వాన్ని defeat చేయండి అని అనవచ్చును. Censure motion యొక్క main ఉద్దేశం ఏమిటంటే ఇదివరకు Act ను wanton గా sabotage చేసినారు కనుక censure చేస్తున్నాం అని, వీళ్లుచేసిన తప్పిదాన్ని censure చేస్తున్నాం. తరువాత బిల్లును చర్చించుకుందాం. దీన్ని చర్చించేందుకు మాకేమే అవకాశం యిమ్మనికోరుతున్నాం. మీరు ఇచ్చినరూలింగును మార్చుకోవలసిన అవసరంవుంది. మీరూలింగును question చేయడం లేదు. మీరూలింగును మార్చుకోడానికి వీలుగా explain చేస్తున్నాను.

The Hon. Sri T. Prakasam:-- నిన్నటి దినం మీరు అలసిపోయాం అన్నారు ఇక్కడ అందుచేత adjourn చేస్తున్నాం అన్నారు. మేము ఎవ్వరమూ అలసిపోలేదు. బ్రహ్మాండమైన గ్రంథంలో మునిగిపోయి ఎక్కడ వున్నామో తెలియకుండా వున్నాము. Censure అట! motion అట! ఇది ఏమిటో అర్థం చేసుకోవాలి అని ప్రయత్నం చేస్తున్నాను. ఇక్కడవున్న బిల్లుకు censure కు సంబంధం ఏమిటి? మేము ఇక్కడ కూర్చోవడమే మీకు censure. కొంచెం మీరు ఏదో కార్యక్రమం జరిగేటటువంటి పద్ధతిలో చెబుతారు అని చూస్తున్నాను. కాని ఎండకు వానకు శోషించి పోవడంలేదు. ఇపుడైనా పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు చెపుతుంటే తెలుస్తోంది. బిల్లుమీద amendments censure motion అయినా కాకపోయినా మేము చెప్పవలసింది చెప్పాలి. చేస్తామన్న విషయం చేయలేదు అని వారికే అంటుంటే నాకు పైపైకి పోతోంది. మీరు ఏదో advance అయి ఏదో దారికి వస్తారు అని అనుకుంటున్నాను, కాని బిల్లుప్రవేశ పెట్టడమే censure. బిల్లులోని provisions అన్నీ censure అంటే అందరూకలిసి లేచిపోవలసి వుంటుంది.

Mr. Speaker :—I do not find any reason to revise my ruling.

Sri T. Nagi Reddi:—ఈవిషయం ప్రాధాన్యత గురించి నిన్న చెప్పివున్నాను. దీనిమీద మాత్రం మా ప్రతిపక్షం తీవ్రమైన అసమ్మతి తెలుపవలసి వున్నది. మా అసమ్మతి తెలుపడానికి పార్లమెంటరీ విధానంలో ఒకపద్ధతి మాత్రమే వున్నది. ఆపద్ధతిద్వారానే మా అసమ్మతిని తెలియ చేయదలుచు కున్నాము. ఇప్పుడు ఈ తీర్మానాన్ని చర్చించకపోవడం మూలంగా House హక్కులకే భంగం కలిగినందున మా అసమ్మతి తెలియ చేయడానికి walk out చేయక తప్పదనే విషయాన్ని విచార పూర్వకంగా తెలియచేస్తున్నాను. మీ రూలింగును శిరసావహించకతప్పదు. అయినప్పటికి House యొక్క democratic హక్కులకే భంగం కలిగినందున protest చేయవలసి వున్నది. మేము walk out చేయక తప్పదని తెలియ చేస్తున్నాను.

[At this stage the Members of the Opposition walk out of the Chamber]

(2) PRIVILEGE MOTION RE: USE OF ASSEMBLY HALL FOR COLLECTORS' CONFERENCE.

Mr. Speaker :— Then there is the privilege motion given notice of by Sri Vavilala Gopalakrishnaiah. It states that inasmuch as the Assembly Hall has been used for holding a Conference of the District Collecters, there is a breach of privilege of the House and that the motion should be sent to the Committee of Privileges.

I am unable to understand how there is any breach of privilege. I want to hear Sri Vavilala Gopalakrishnaiah for some time.

Sri Vavilala Gopalakrishnaiah :—అధ్యక్షా ! శాసనసభా భవనం ఏ సమావేశాలకూ వాడరు. శాసనసభా సమావేశం జరుగుతున్నప్పుడు మాత్రమే వాడుతారు. శాసనసభా కమిటీ సమావేశాలకు కూడా యీ శాసనసభా హాలును వాడరు. ఇదివఱకు యిట్లాంటివి మద్రాసు అసెంబ్లీలో వస్తే కాగితంమీదికి రాకుండానే "శాసనసభా భవనం యితర కార్యాలకు ఎట్లా యిస్తాం" అని త్రోసివుచ్చేవారు.

ఇట్లాంటివి జరిగాయా లేదా అన్న రికార్డు ఎక్కడనా్న వుందేమో చూపించడానికి అసెంబ్లీకి పుస్తకాలు తక్కువ. వెతికితే దొరికే స్థితిలో లేవు. ఇట్లాంటివి సాంప్రదాయాల్నిబట్టి సమచుకోవలసి వుంటుంది. అనాదిసిద్ధంగా అనుభవిస్తున్న యిల్లును దస్తావేజు అయినా చూపలేక పోతే ఖాళీ చేయమంటే వాడకం, సాంప్రదాయం, అనుభవం అన్నీ గమనించడం అవసరంకదా ! ఇట్లా usage మూలాన్న హక్కులేర్పడు తవి. తల్లిదండ్రుల ఆర్డరు పాటించాలని సుమతీ శతకంలోను, శాస్త్రిల్లోను వున్నది. సాంప్రదాయం అనేది క్రమంగా పరిణామాలు చెంది హక్కుగా మారుతుంది. దానిని గౌరవించడం అవసరం. ముఖ్యంగా మద్రాసు శాసనసభ లేదా బొంబే శాసనసభ లేదా పార్లమెంటు మీటింగ్సు జరుగుతున్నప్పుడు sub-committee లు సైతం బయట సమావేశమవుతున్నవి. గవర్నమెంటు functions లో executive వేరు Legislature వేరు. శాసనసభాహాలులో executive సమావేశంజరగడానికి వీలు లేదు. శాసనసభ State దే, శాసనసభాభవనం State దే, శాసన సభడబ్బు State దే, కాని State Executive Legislature and Judiciary అని 3 వున్నాయి. కోర్టుకు యిచ్చిన భవనాన్ని executive workers meetingకు గుమాస్తాల meeting కి వుపయోగించడానికివీలు లేదు. కావలిస్తే నోటీసుయిచ్చి ఖాళీచేయించి స్వాధీనపరచుకోవాలి. అదేవిధంగా lagislature కూడాను. పార్టీ మీటింగులకు, ప్రధానమంత్రికి, యితర కమిటీలకు యీ శాసనసభాహాలు కాకుండా బయట ఏర్పాటు చేస్తున్నాం. దీన్నిబట్టి వివరంగా అర్థం అవుతున్న దేమిటంటే శాసనసభ హాలు యింకేకార్యక్రమానికీ వుపయోగించడానికి వీలులేదు. అది ఒక శాసనసభా సమావేశానికి మాత్రమే అని ప్రస్ఫుటం అయిపోతుంది అందుచేత ఈమధ్య పత్రికలలో యీ హాలులో యింకో సమావేశం జరిగిందన్నవార్త నన్నాశ్చర్యపరచింది. Public Works Department క్రింద అన్నిశాఖలు Judiciary, Legislature, Executive వీటన్నింటికి. చెందిన భవనాలూ వుంటాయి, policy dictate చేయడానికే శాషనసభకు హక్కువుంది. ఈ శాసనసభాభవనాన్ని యితరత్రా వుపయోగించడం మన హక్కులకుమాత్రమే కాకుండా శాసనసభా grandeur, absoluteness. గౌరవం, హుందాలకు భంగం వాటిల్లింది, కాబట్టి privilege committee కి పంపించమని కోరుతున్నాను.

[23rd February 1954

Sri R. Lakshminarasimham Dora :— గోపాలకృష్ణయ్య గారు Rule 3 చదవకుండా యిటువంటి motion పెట్టివుంటారు. శాసన సభ ఎక్కడ పెడతారో నోటీసులో చెప్పబడుతుంది. Rule 3 చదువుతున్నాను. "The Secretary shall intimate each date and place appointed for a meeting of the Assembly" గవర్నమెంటువారు మనశాసనసభ meeting కుయీా హాలునిర్మించవచ్చు. పందిరి వేయించి ఏర్పాటు చేయువచ్చు. రేపు మదనపల్లిలో పెట్టవచ్చు ఇంకొకనాడు విశాఖపట్నంలో పెట్టవచ్చు అది ఏ ప్రదేశం అయినప్పటికీ మనం కూర్చుని సమావేశం అయినప్పుడే అది శాసనసభ. తరువాత అది గోడలూ వాసాలూవగైరాలుగల ఒక యిల్లు మాత్రమే. అది శాశ్వత శాసనసభ కాదు. మనంకూర్చున్నప్పుడు మాత్రమే అదిశాసనసభ.

Mr. Speaker :— Privileges Committee కి పంపే విషయం గురించి యీా సందర్భంలో ఎవరిమీాద చర్య తీసికోవాలని తమ అభిప్రాయం ?

Sri Vavilala Gopalakrishnaiah :- నేను మనవి చేసినది యేమిటంటే యీా విషయాన్ని Privileges committee కి పంపమన్నానేకాని వారు ఏచర్య తీసుకుంటారో నేనుచెప్పగలనా ?

Mr. Speaker : Is the hon. Member aware that the Speaker gave the permission for holding the Conference in theAssembly Hall ?

Sri Vavilala Gopalakrishnaiah:—With all respect to the Chair, నామనవి యేమిటంటే ఎవరుచేశారు అన్నదికాదు ప్రశ్న.

Mr. Speaker:—Question ఏమిటంటే ఎవరిని punish చేయాలి అన్నది.

Sri Vavilala Gopalakrishnaiah:—నేను మనవిచేసినదేమిటంటే జరిగిన హక్కులభంగం తమదృష్టికి తెచ్చాను.

Mr. Speaker:—ఈ motion ను నేనుadmit చేశానంటే action తీసుకోవాలి. ఈ అసెంబ్లీహాలులో జరిగిన సమావేశానికి నా అనుమతి వున్నది. అయితే Chair మీాద చర్య తీసుకోవాలని hon. Member వుద్దేశమా అని అడుగుతున్నాను.

If it is a motion against the Chair it cannot be admitted in this fashion.

23rd February 1954]

Sri G. Latchanna:—దీనిని ప్రివిలేజస్ కమిటీకి వేయకముందు assembly హాల్‌ను అధ్యక్షులవారి అనుమతి మీద ఉపయోగించారా లేదా అనే సమస్య రావచ్చును అందుచేత సభ్యులకు అనుమతి యిచ్చి నారా లేదా అనే భోగట్టా తెలియజేస్తే బాగుంటుంది. 4-0 P.M.

Mr. Speaker:—ఒకవేళ Speaker అనుమతి యిచ్చారనుకోండి మీరు ఎవరిపైన చర్య తీసికోవలంటారు? Chair పైన తీసికోవా లంటారా లేక మరెవ్వరిపైన ?

Sri Vavilala Gopalakrishnaiah :—దానిని గురించి కమిటీ సభ్యులు నిర్ణయించుతారు. ఎవరిపైనచర్య తీసికోవాలనికాదు ముఖ్యవిష యము. ఇకముందు అసెంబ్లీ హాల్‌ను యితర కార్యాలకు ఉపయోగించ వచ్చునా? అధ్యక్షులవారి అనుమతి మీదకూడ అసెంబ్లీ హాల్‌ను వేరే కార్యాలకు ఉపయోగించవచ్చునా అనేది ఆకమిటీ నిర్ణయించుతుంది. అసెంబ్లీహాల్‌ను వేరేవాండ్లు ఉపయోగించినట్లయితే శాసనసభ గౌరవ ప్రతిష్ఠలకే భంగము వాటిల్లుతుంది. కనుక Assembly Hall ను యితరు లకు యివ్వవచ్చునా లేదా అనేది ప్రివిలేజస్ కమిటీ నిర్ణయిస్తుంది. ఇప్పుడు మూడుశాఖలున్నాయి. ఎగ్జిక్యూటివ్, జూడిషియరీ అండ్ పార్లమెంటరీ. ఇప్పుడుఉదాహరణకు తీసుకోండి జిల్లాజడ్జి కోర్టును. అయ్యా మేము workers meeting పెట్టుకుంటామంటె ఒప్పుకుంటాడా. సెక్రెట రీట్ లో అసెంబ్లీమీటింగు పెట్టుకుంటామంటె ఒప్పుకుంటారా? రొక్కం లక్ష్మీనరసింహందొరగారు అసెంబ్లీ సభ్యులు సమావేశమైనపుడు మాత్రమే అసెంబ్లీ అనిపించుకుంటుంది కాని సభ్యులు లేనపుడు అది అసెంబ్లీకాదు అని అన్నారు. నాకేమి అర్థముకావడములేదు. అసెంబ్లీ సభ్యులు లేనపుడు అసెంబ్లీహాల్ కాక మరేమవుతున్నది. పూర్వకాల ములో దొరల ప్రభుత్వములో వేసవి కాలములో ఉదక మండల ములోను మిగత టైమ్ లో మద్రాసులోను అసెంబ్లీ జరిగేది ఇప్పుడు కాన్‌స్టిట్యూషన్‌లో ఒక స్థలము అసెంబ్లీగా నిర్ణయించిన తర్వాత వేరే స్థలములో పెట్టడానికి వీలులేదు. లక్ష్మీనరసింహము దొర గారు అసెంబ్లీని ఎక్కడపడితే అక్కడ పెట్టవచ్చును అన్నారు. అట్లా పెట్టడానికి ముందు ఒక నిర్ణయము చేయ్యాలి.

The Hon. Sri T. Viswanatham:-వావిలాల గోపాలకృష్ణయ్య గారు చెప్పింది రైట్ కాదు. అసలు Constitution లో కూడ 174 వ ఆర్టికల్ యిలా చెప్పతుంది.

"The Governor shall from time to time summon the House or each House of the Legislature of the State to meet at such time and place as he thinks fit...."

Sri Vavilala Gopalakrishnaiah :— శ్రీ విశ్వనాధంగారు చెప్పింది నిజమే. కాని బొంబాయిలోను, పూనాలోనుకూడ అసెంబ్లీ సమావేశము జరుగుతుంది. అందుచేత అసెంబ్లీ సమావేశము జరిగే స్థలాలు రెండే వుంటాయని అభిప్రాయం Constitution లోనే పేర్కొన బడినది.

Mr. Speaker :—యీవిషయంలో ఏమైన precedent ఉన్నదా? అందుకు ఏమైన authority చూపిస్తారా !

Sri Vavilala Gopalakrishnaiah :—మనకు ఇప్పుడున్న లైబ్రరీ చాల చిన్నది. పుస్తకాలమాట అటుంచండి. లైబ్రరీలోకి పోయిచూస్తే అసలు బిల్లు కాపీలే దొరకవు. టైమ్ యిస్తే చూస్తాను.

Mr. Speaker :—How many days' time does the hon. Member want ?

Sri Vavilala Gopalakrishnaiah :—Library ని ఉపయోగించే అవకాశాలు చాల తక్కువ. ఎందుకంటె అందులో ఏ పుస్తకాలు వుండవు కావలసిన పుస్తకాలు ఉంటేనే ప్రిసిడెంట్లు, అథారిటీస్ చూపెట్టడానికి వీలు వుంటుంది. అసెంబ్లీ హాలులో High Court సెక్రటేరియట్‌లో అసెంబ్లీ పెట్టడానికి వీలులేదు. అసెంబ్లీహాలును ఇతర కార్యాలకు ఉపయోగించవచ్చునా, అధ్యక్షులు పర్మిషన్ యివ్వ వచ్చునా అనే విషయములు ప్రివిలేజస్ కమిటీవారు నిర్ణయిస్తారు.

Sri R. Siddanna Gowd :—అధ్యక్షా, ఈ లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ లేనప్పుడు దీనిలో ఏసభలూ జరుగగూడదనే అభిప్రాయము ఎక్కడా లేదు. అదియుగాక, ఛీఫ్ మినిస్టర్లు వారి అధ్వర్యము క్రింద జిల్లాకలెక్టర్ల నందరిని పిలిపించి దేశక్షేమము గురించి, ఇతర సమస్యల గురించి

చర్చించితే, అది ఏరీతిగా, యీ లెజిస్లేచర్ సాంప్రదాయమునకు విరుద్ధముగావుందో నాకు అర్థము కావటములేదు. దీనిలో ఏమి sacrosanct లేదు. ప్రజాహిత కార్యాలు జరిపించుటకు ఏలాటి ఆక్షేపణగా లేదు. ఒకవేళ ఆక్షేపణకరమని తోచినప్పుడు, యీ House జరుగుచున్నప్పుడు, జరుగని కాలములో యీ బిల్డింగు కస్టోడియన్ Speaker గారే అయియుండాలి. Speaker గారు లేని కాలములో Secretary గారే దీనికి ఖామందులై ఉంటారు. వారి అనుమతి బడిసి నటువంటి మీటింగు జరుగుటకు ఆక్షేపణ గూడదని, నాఅభిప్రాయము. ఆవిధముగా అనుమతిబడసి సభజరిగినప్పుడు ఇది చర్చ చేయుటకు అగత్యము ఏమీ వుండదు. పైగా డిసిప్లినరీ చర్య తీసుకోవలసిన అగత్యము లేదు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రివిలేజి కమిటీకి రిఫర్ చేయమని చెప్పిన అభిప్రాయం నాకు సమ్మతంగా లేకపోయినప్పటికీ - ఇక మీదటనైనా, ఈ అసెంబ్లీహాలు, అసెంబ్లీ సమావేశములకు తప్ప- ఇతర సమావేశములకు, ఉపయోగించ గూడదని - ఒక సంప్రదాయము నెలకొల్పినట్లయితే - చాలా బాగుంటుంది. ఈ House కు చాలా గౌరవంగా వుంటుంది. ప్రివిలేజి కమిటీకి రిఫర్ చేయటం ఛీఫ్ మినిస్టరుకు ప్రభుత్వమువారికి, ఎవరికి హానికరముగా వుండదు కాబట్టి ప్రివిలేజి కమిటీకి రిఫర్ చేయవలసినదిగా అధ్యక్షులవారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Speaker:—Consistency must be observed during debate.

Sri. P. Pundarikakshacharyulu:—శ్రీ రోఖం లక్ష్మీనరశింహం దొరగారు శాసనసభ లేనప్పుడు యివికుర్చీలు కుర్చీలుగాను, గోడలు గోడలుగాను, వుంటాయని శెలవిచ్చారు. దీనికి, వారితో ఏకీభవించలేకుండ వున్నాను. కారణం ఏమిటంటే, మదరాసు శాసనసభలో ఆంధ్రశాసన సభ్యుల సమావేశానికి అందరిని పిలిచారు. అప్పుడు స్పీకరుగానున్న శ్రీ శివ షణ్ముఖం పిళ్లెగారు స్పీకరు కుర్చీలో కూర్చొనలేదు. శాసనసభ కాదుగనుక కూర్చొనలేదని అన్నారు. శాసనసభ జరుగుచున్నప్పుడు స్పీకరుగారికి అధికారం వుంటుంది. అది లేనప్పుడు గవర్నరు గారికే అధికారం వుంటుంది. అందుచేత గవర్నరు గారు స్పీకరుగారికి అధికారం యిస్తే ఇదివారికి వుంటుంది. ఈలాంటివి శాసనసభలో ఎన్నుకోబడినటువంటి సెలక్టు కమిటీల వంటివే మీటింగులు జరుపుకొనుటకు వీలుంటుంది. అలాకాకుండా

[Sri P. Pundarikakshacharyulu] [23rd February 1954

ఇతరులు యీహాలులో మీటింగులు జరిపితే శాసనసభ మర్యాదకు భంగకరముగా వుంటుంది. ఇకముందు యిలాంటివి జరుగకుండా ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

Sri B. Krishnamurthy Rao:—అధ్యక్షా! శాసనసభా భవనము, శాసనసభా కార్యక్రమాలకు కాకుండా తదితర పరిపాలనా కార్యక్రమనిర్వహణకు వుపయోగించటం, శాసనసభకు, శాసనసభ్యులకు అగౌరవమని తోచింది. ఇది ధర్మసమ్మతమా? కాదా అన్నవిషయమును గురించి ఆలోచించడానికి ముందు యీ విషయమునుగురించి యిప్పుడు చర్చించి దీనిపైన ఫలితం, ఏమిజరిగిందీ అన్నది, శాసన సభా సభ్యులు ఆలోచించవలసిన అవుసరంవుంది. ఇక్కడ జరిగినటువంటి సమావేశము యీ శాసన సభ్యులు తయారుచేసినప్పుడు శాసనములు అమలు జరపడానికి - పూర్తిబాధ్యత వహించినటువంటి జిల్లాకలెక్టర్లు అందరూ సమావేశమయ్యారు. ఆ సమావేశములో శాసనములను, అమలుజరుపవలసిన విధులను గురించి చర్చించారు. రాష్ట్రమునకు సంబంధించినటువంటి - వ్యవహారం అంతాగూడా ఇచ్చట చర్చింపబడివుండలేదు. అయితే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారికి, కోపముతోకలిసిన నవ్వు రావచ్చును.

ఈ తీర్మానమును ప్రివిలేజి కమిటీకి పంపినట్లయితే - వుద్యోగస్తులకు శాసనసభ్యులకు వుండవలసినటువంటి సామరస్యము, సంబంధము తెగిపోయి, మధ్య ఒక అగాధము ఏర్పడుతుంది. ఇది మంచిదిగాదు. ఇకమీదట యిలాంటి వ్యవహారాలు యిక్కడ జరుగకుండ వుండేటట్లు ఏర్పాటు చేసుకొని ఉద్యోగస్థులకు శాసనసభ్యులకు మధ్యను అగాధం ఏర్పడకుండా వుండేలాగున యీ ప్రివిలేజికమిటీ మోషన్‌ను వుపసంహరించు కొనవలసినదిగా చెప్పుచున్నాను.

Sri G. Nagabhushanam:—Mr. Speaker, Sir, it is very surprising to see my friend,. Sri Vavilala Gopalakrishnaiah, a democrat of democrats, bringing forward this motion of privilege, which is opposed to the principle of democracy. For, democracy implies equality of all people, equality before law. Now my hon. friend wants to claim privilege. That means that he wants to be an autocrat and not a democrat. He wants privilege for himself and that privilege, he claims sitting on the opposite benches. :He is claiming things which are opposed to the creed which he professes.

Now we on this side stand for principles of democracy. We stand for principles of equality, for principles of liberty, for freedom of speech, in short for people's democracy. We believe in the general goodness of humanity. We do not believe in hatred. We do not believe in coercion. We stand for equality and we declare it from house tops. We do not want to speak with two voices as it is now being done by the opposite side.

Sri G. Bapanayya :— అధ్యక్షా! వీరి ఉపన్యాసమునకును, privilege motion కు ఏమీ సంబంధము లేదు.

Sri G. Nagabhushanam :—There is relevancy in what I am speaking. I find that whenever I get up to speak there is heckling, because hon. Members on the other side do not want that they should be exposed. That intolerant attitude, that aggressive attitude must be put down. We stand for principles of equality, we stand for principles of liberty, we stand for freedom of speech and we are not afraid of any opposition.

Sri Pillalamarri Venkateswarlu:— On a point of order, Sir, నాగభూషణంగారు మాట్లాడుతూ ఇతరులమీద ఉద్రేకమైన aspersions వేస్తున్నారు. Privilege Motion కు సంబంధించినంత వరకు వారు ఏమైనమాట్లాడవచ్చు. ఇప్పుడు వావిలాల గోపాలకృష్ణయ్య గారు ఒక Privilege Motion తెచ్చి, దాని విషయమై కొన్ని points కూడ చెప్పారు. కనుక దాన్ని వ్యతిరేకించడమో, లేక బలపరచడమో సబబుగాని, అదిలేకుండా, కమ్యూనిస్టులు ఇట్లు చేస్తారు, అట్లు చేస్తారు అని ఈవిధంగా మాట్లాడినట్లైతే, దానికి సరియైన సమాధానము ఇచ్చేందుకు మాకుకూడ మరల అవకాశ మివ్వవలసి యుంటుంది. కాని దీని వల్ల సభా కార్యక్రమ నిర్వహణకు చాలా చిక్కువస్తుంది. కనుక వారు అలాంటి అసందర్భమైన మాటలు మాట్లాడకుండా చూడవలెనని దీనిని మీదృష్టికి తెస్తున్నాను. లేకపోయినట్లైన వారు మాట్లాడిన మాటల న్నిటికి సరియైనటువంటి సమాధానము ఇచ్చేందుకు మాకు మరల మీరు అవకాశం ఇవ్వవలసి యుంటుంది. కనుక వారు ఈవిధంగా అసందర్భంగా మాటలాడటం ఏవిధంగా సభానిర్వహణకు ఉపయోగపడుతుందో ఆలోచించండి. ఈ విషయాన్ని ఇదివరకే బాపనయ్య మీదృష్టికి తెచ్చారు. అప్పుడేమీరు ఆమాటలను అసందర్భంగా మాట్లాడకూడదని వాటినీ ఆపియుంటే, నేను ఇప్పుడు point of order ను raise చేసే అవసర

ముంచేదికాదు. కాని అది జరగలేదు. మళ్ళీ వారు అదేవిధంగా కమ్యూనిష్టులపైన నిందలు మోపుతూ మాట్లాడడం జరుగుతున్నది. కనుక ఇకనైనా ఇటువంటి అసందర్భమైన మాటలు మాట్లాడకుండా చేయవలెనని మిమ్ము కోరుతున్నాను.

Mr. Speaker :—Speeches must be relcvant, but it is not possible always to observe strict relevancy.

The Hon. Sri N. Sanjeeva Reddi:-Is the point of order relevant?

Mr. Speaker :-- Mr. Nagabhushanam will resume his speech. He may observe the rules of relevancy.

Sri G. Nagabhushanam :-- I think that the utility of this hall should be open for all occasions. On the principle of utility we must make use of this hall. Particularly when a conference is held to promote the welfare of the Andhra State, a conference of Collectors who are our own men, there should be no objection for the use of this hall by them. It was for the good of the Andhra State and in the interest of the Andhra State. No procedure has been laid down by this House in this matter and there is no necessity to refer the matter to the Privileges Committee, because there is no question of privilege here. I feel that in a democratic country, we can use any building and any place for the benefit and advancement of the State.

Sri T. Nagi Reddi :—అధ్యక్షా, ఈ తీర్మానం గురించి చర్చించేటప్పుడు అసలు ఒక ప్రధాన విషయాన్ని మనం ఆలోచించవలసియున్నది. ఎక్కడైన ఇతర పార్లమెంట్లులోగాని ఇతర అసెంబ్లీలలోగాని ఈవిధంగా అసెంబ్లీహాలును అసెంబ్లీ purposes కు కాకుండా ఇతర కార్యక్రమాలకు ఉపయోగించినటువంటి దృష్టాంతాలేవైన ఉన్నాయా, లేదా అని చూడవలసియున్నది. అయితే అసెంబ్లీ ఏదైనా ఒకవిషయములో ఒక సెలక్టుకమిటీని నియమించినప్పుడు ఆ కమిటీ చర్చకు అసెంబ్లీ హాలులో సమావేశము అయ్యే అవకాశాలు ఉన్నాయి అని అనుకుంటాను. కాని అసెంబ్లీకి, అసెంబ్లీ కార్యక్రమానికి ఏ మాత్రము సంబంధంలేకుండా ఉండేటటువంటి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఈ విధంగా ప్రభుత్వము ఈహాలును, ఇది ఒక గవర్నమెంటు బిల్డింగు, తమ అధికారములో నున్నది. ఇక్కడ కొన్ని కుర్చీలు, బల్లలు ఉన్నాయి. అనుకూలంగా ఉంటుంది. అవి తమ ఇష్టము వచ్చినట్లు దీనిని

ఉపయోగించడం శాసన సభాగారవానికి సాంప్రదాయాలకు భంగకరంగా యుంటుందని చెప్పవలసియున్నది. దీనికి కూడకొన్ని rules procedures ఉన్నాయి. వీరివిధంగా ఈ హాలును ఉపయోగించికోవడానికి ఎక్కడైనా precedents ఉన్నాయా ? ఇతర పార్లమెంట్సులో గాని, శాసనసభలలోగాని ఈవిధంగా జరుగుతూయుందా అనే విషయాన్ని గమనించవలెనని కోరుచున్నాను. ఈవిషయంగురించి ఇంత చర్చ అవుతుందని నేను అనుకోలేదు. కనుక నేను ఈ విషయంగురించి ఏ పుస్తకాన్ని త్రిప్పి చదువుకొని చర్చించుటకు సిద్ధం కాలేదు. కాని, నాకు జ్ఞాపకమున్నంతవరకు, ఏ అసెంబ్లీ భవనాన్ని గాని, ఏ పార్లమెంటు భవనాన్ని గాని ప్రభుత్వము తమదైనందిన కార్యక్రమానికి ఉపయోగించినట్లు వినలేదు. ఈ అసెంబ్లికికూడ కొన్ని ప్రత్యేకమైనటువంటి traditions ఉన్నాయి. ఈ అసెంబ్లీ ఒక స్పీకరు అధికారములో యుంది. ఒక ప్రత్యేకమైనటువంటి కార్యక్రమానికై ఉద్దేశించబడి యున్నది. అందుచేత, ఈ అసెంబ్లీ ప్రత్యేక కార్యాలకు నియమింపబడినప్పుడు, ఇతరకార్యాలకు దీనిని ఉపయోగించకూడదని నేను అనుకొంటున్నాను. దీనికికూడ కొన్నిrules, procedure, traditions ఉన్నాయి ప్రతివిషయాలలోను ప్రభుత్వము Parliamentary Procedure ను quote చేస్తూ యుండడం, England is the Mother of Parliaments అని చెప్పుతూవుండడం జరుగుతున్నది, గాని ఈ విధంగా ఈ హాలును దుర్వినియోగ పరచడంలో, ఆ procedure ను పాటిస్తున్నారా అని అడుగుచున్నాను. ప్రతిసారి, అన్ని విషయాలలోన, Parliamentary Procedure అనే కర్రను కమ్యూనిస్టులపై ప్రయోగిస్తూ యుంటారే, తమకు అవసరమైనప్పుడేనా ఆ కర్రను వాడడం? తమకు అవసరం లేనప్పుడు, అది విలువలేకుండా పోతుందా ? దీనిని కూడ ఒక సాంప్రదాయానుగుణంగాను, నీతిబద్ధముగాను వినియోగించాలనే నిబంధనలేదా అని ప్రశ్నించవలసి యున్నది. ఈవిధంగా ప్రభుత్వము చేయుటకు ఇతర రాష్ట్రాలలో ఎక్కడైనా precedents ఉన్నాయా? ఇక utility of the Hall in furtherance of the Andhra State అనిఅన వచ్చును. అయితే ప్రతిఒక్కదానికి, furtherance of the State interests అని ప్రభుత్వము అంటూనే ఉంటుంది. అలాంటప్పుడు, మిగతా విషయాలన్నిటిలో ఈ Parliamentary procedure ఈ traditions ఇదంతా ఎందుకు observe చేయడం. ఈ అసెంబ్లీ Speaker చేతిలోనే

ఉండాలి అని ఈ నియమాలన్నీ ఎందుకు, ప్రభుత్వము తమ ఇష్టము వచ్చినట్లు చేయవచ్చునని ఎందుకు చెప్పరాదు. ఈ Parliamentary rules, procedure, వీటినిబట్టిచూస్తే, ప్రభుత్వమునకు కొన్ని అధికారాలు ప్రత్యేకముగా లేవు అని తెలుస్తున్నది. ఈ traditions బట్టి మనం నడుచుకోవలసియుంటుంది. ప్రభుత్వము ఈ అసెంబ్లీ విషయములో తమ ఇష్టమువచ్చినట్లు చేయుటకు వీలులేదు. ఇది నాగభూషణంగారు గుర్తించవలెనని కోరుచున్నాను. ఈ హాలులో జరుగవలసిన, కార్యక్రమం ప్రధానంగా సభాధ్యక్షునియొక్క అధికారానికి, సభ్యులయొక్క హక్కులకు సంబంధించిన విషయము ఈ హక్కులకు సభాధ్యక్షునియొక్క అధికారానికి భంగం కలుగకుండా అనుసరించవలసిన కొన్ని traditions ఉన్నాయి ఈ దినము ఈ privilege motion వచ్చింది అంటే, దీన్నిగురించి Privileges Committee ఏమిచేస్తుంది, ఎవరిమీద ఈశాసనసభాహక్కులకు భంగకరముగా చేసినటువంటి నిందను మోపుతుంది. ఎవరిమీద చర్య తీసుకొంటుంది, అనేటటువంటిది natural గా వచ్చేటటువంటి ప్రశ్న. ఈ హాలును ఆవిధంగా ఇతర కార్యక్రమానికి ఉపయోగించడానికి ఏ ప్రభుత్వ డిపార్టుమెంటైతే అవకాశమిచ్చిందో, ఆ డిపార్టుమెంటుకు మనం ఒక చిన్న హెచ్చరికచేసి, ఈ హాలును ఇతర కార్యక్రమాలకు వినియోగించడం సాంప్రదాయసిద్ధముకాదు. ఇది తప్పని చెప్పుతూ Privilege Committee తన హక్కులను కాపాడుకోటానికి ప్రయత్నించవలెనని అభిప్రాయ పడుతున్నాను. కాబట్టి మన హక్కులను సభాసాంప్రదాయలను కాపాడుకొనటకుగాను, privilege motion ను అందరు support చేయవలెనని నేను భావిస్తున్నాను. మరియు ఇటువంటి సందర్భములు ఇతర రాష్ట్రములలోగాని, ఇతర పార్లమెంట్సులోగాని యెప్పుడైనా వచ్చియుండిన, ఆదృష్టాంతములుబట్టి వాటి ప్రకారం దీన్ని పరిష్కారం చేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

Mr. Speaker :-- I am prepared to give some time if the hon. Members can show an authority for the proposition that this is a breach of the privilege of the House. I have no objection.

Sri T. Nagi Reddi :— అధ్యక్షా, ఈ విషయములో నాఅభిప్రాయము ఒకటి చెప్పదలచాను. ఈ విధంగా ఎక్కడనైనను ఏసెంబ్లీ హాలును శాసనసభా కార్యక్రమమునకు కాకుండా యితర

పనులకు ఉపయోగించరనే విషయాన్ని సభ్యులందరి దృష్టికి తీసుకొని వస్తూ, యీహాలును నాకు తెలిసినంతమటుకు ఎక్కడను, ఎవరుకూడ వుపయోగించలేదని చెబుతున్నాను. ఇది నాయొక్క ఖచ్చితమైన అభిప్రాయం. ఇంతవరకు నాకు దొరికిన పుస్తకములలో ఎక్కడ చూచినను యీ విధంగా శాసనసభా కార్యక్రమమునకు తప్ప మరే యితరపనులకు ఉపయోగించినట్లు కనబడలేదు. నాచెవులతో నేను ఎక్కడకూడ వినలేదు కాబట్టి యిటువంటి కార్యక్రమము జరిగిందిగనుక, యిది శాసనసభా సాంప్రదాయానికి వ్యతిరిక్తము కాదు, అనే దృష్టాంతము చూపిస్తే బాగుంటుంది. ఆవిధంగా ఆలాంటిపనులకు శాసనసభ వుపయోగించకూడదు అనే విషయము ప్రభుత్వానికి తెలిసికూడా, పుస్తకములు ఇతకపనిలేదు అంటే, యికముందు అటువంటివి జరగకుండా తగినచర్య తీసుకుంటే బాగుంటుంది. ఈవిధంగా జరిగిందిగనుక దీనికి అధ్యక్షులవారికి discretion యివ్వటానికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు యీ motion తీసుకొనిరావడములో దీనివుద్దేశ్యము. కాబట్టి యికముందైనా, శాసనసభా సాంప్రదాయాలు కాపాడుకొనుటకు చర్యతీసుకుంటే బాగుంటుంది. ఈ విషయం అధ్యక్షులవారు ఆలోచించ గోరుతున్నాను.

Mr. Speaker:—The mere fact that there is no authority to show that any House or Assembly was used for such purposes, does not necessarily mean that the Assembly was never used for such purposes. It is possible that it might have been so used and nobody thought that it was a breach of privilege and therefore there was no occasion for any such ruling. If hon. Members so desire, I can give them some time. Otherwise I will give my ruling after considering the speeches made by hon. Members.

The Hon. Sri T. Viswanatham:— అధ్యక్షా, ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు, యింత బ్రహ్మాండమైన సందేహము మన మిత్రులకు కలిగినప్పుడు, యిటువంటి motion ను తెచ్చేముందు మిత్రులు Speaker గారి గదిలోనికి వెళ్ళి, వారితో యీవిషయాన్ని గురించి మాట్లాడినట్లైతే, యీ ఎసెంబ్లీ హాలును ఇతర సమావేశాలకు ఎందుకు యిచ్చారు, ఏ సందర్భములో యిచ్చారు? యిచ్చినవారు మీరేకదా? అనే విషయాలు వారినే నేరుగా అడిగివుంటే, యీసందేహాలు అన్నియు తీరిపోయేవి. ఇంతేకాకుండా, అధ్యక్షులవారు నేవెళ్ళవచ్చునని కూడా

[Sri T. Viswanatham] [23rd February 1954

శెలవిచ్చారు. పై వారు యిచ్చినప్పుడు యీ motion ను withdraw చేసుకుంటామని గోపాలకృష్ణయ్యగారు చెప్పియుంటే యెంతో బాగా వుండేది. అట్లాచేయకుండా, నేను censure motion తీసుకొచ్చాను, యీ motion ను బలపరచండి, అంటే ఇందులో primafacie case ఎవరిమీద కనబడలేదాయె, ఎవరిమీద తీసుకొని వచ్చారని నిర్ణయించనప్పుడుకూడా మొదట్లో యీవిషయం గురించి facts అన్ని పూర్తిగా తెలియకపోవడమువల్లనే యిట్లుచేసివుండవచ్చు. మొదట్లో facts తెలియకపోయినప్పుడు Speaker గారి గదిలోకి వెళ్ళి facts తెలుసుకుంటే ఒకవేళ Speaker గారు యివ్వకుండా, గవర్నమెంటు వారే యిక్కడకువచ్చి ఆక్రమించుకొని వున్నారని తెలిసివుంటే ఆవిషయము కూడా మిత్రులకు తెలిసివుండేది. అట్లాంటిది ఏమైనా జరిగినప్పుడు అది శాసనసభా సాంప్రదాయమునకు విరుద్ధమని చెప్పవచ్చు. అంతేగాని అధ్యక్షులవారు యీవిషయములో సందేహమును clear చేసినప్పుడు, యిది శాసనసభా సాంప్రదాయలకు విరుద్ధము, మాహక్కులకు భంగము కలిగినవి గనుక యీతీర్మానమును ప్రతిపాదించుచున్నాము అని చెప్పడము, యిదినిజంగా శాసనసభాసాంప్రదాయమునకువిరుద్ధమని మనవిచేస్తున్నాను. నేడు యిటువంటి ధర్మసంకటము ఏమైనా ఉండిఉంటే, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అధ్యక్షులవారి గదిలోనికివెళ్ళి మాట్లాడితే బాగుండేది. ఆకారణముచేత వారు యీతీర్మానమును ఉపసంహరించు కుంటే బాగుంటుంది. Speaker గారు చాలా ఔదార్యముతో చెప్పారు. ఇంకను యితరపుస్తకాలు ఎక్కడనైనను వున్నవేమోనని వెదికితే, దానికి దారిఏదో ఒకటి ఆలోచించటానికి అవకాశంవుంటుంది. మామర్యాదలకు లోపము జరిగిందని అంటున్నారు. ఈ చిన్న విషయములో యింతరాద్ధాంతాలు, సిద్ధాంతాలు తీసుకొనివచ్చి మాట్లాడటానికి అగత్యమేమియు లేదు. ఇంతచర్చ జరిగినప్పటికి కూడా, యిప్పటికైనను శ్రీ గోపాలకృష్ణయ్యగారు అధ్యక్షులవారితో మాట్లాడి, సందేహాలను నివృత్తిచేసుకొని, వారు తెచ్చిన యీ motion ను ఉపసంహరించుకొంటే తీరిపోతుందని నా అభిప్రాయము. అసలు గవర్నమెంటువారు యీ శాసనసభకు వచ్చారా, లేదా అనేది యీ ఉదంతములోనే తెలుస్తున్నది. అసలు యీ motion ను మొదట్లో తీసుకొని రాకుండానే వుండవలసింది. ఇప్పుడు దాన్ని తెచ్చినప్పుడు, Speaker గారితో మాట్లాడి ఉపసంహరించుకుంటే తీరిపోతుంది. అట్లాచేయక

యింకను పత్రికలమూలంగా దీన్ని మరింత ప్రచురింపచేయడముగూడా జరుగుచున్నది. ఇప్పుడు ఉపసంహరించుకోవడమనేది అంత కష్టమైనది ఏమియుకాదు. కాబట్టి నేను మనవిచేసేది యీ motion ను withdraw చేసుకొంటే బాగుంటుంది అని. ఈ శాసనసభా మందిరము గవర్నమెంటువారి executive purpose కొరకే వాడబడింది. ఇది యిక్కడవున్న 140 మంది శాసనసభ్యులకు సంబంధించిన వ్యవహారమే. మరే యితర purpose కు గూడ వాడబడలేదుగదా! ఈ మందిరము మీద control వున్న అధ్యక్షులవారి అనుమతిపైననే, యీ మందిరము గవర్నమెంటువారి executive purpose కొరకు ఉపయోగపరచబడ్డది. కాబట్టి, యిప్పటికైనా యిప్పుడు తేబడిన motion విషయములో శ్రీ గోపాలకృష్ణయ్యగారు అధ్యక్షులవారితో మాట్లాడి, వారుచెప్పినవిధంగాwithdraw చేసుకుంటే యీవ్యవహారము తీరిపోతుందని నా అభిప్రాయము. అంతేకాని యీ చిన్నవిషయములో అధ్యక్షులవారు ఎక్కడెక్కడి పుస్తకములు తెప్పించి, అవన్నియు చదివి దీనికొరకు కష్టపడనవసరము లేదనుకుంటున్నాను. శ్రీ గోపాలకృష్ణయ్యగారు యీ motion ను ఉపసంహరించుకోవలె నని కోరుతున్నాను.

Mr. Speaker:—I do not want that the motion should be withdrawn because I have given the permission. After going through May's Parliamentary Practice and Campion and other books, I allowed this motion to be talked in this House to see if hon. Members would give me any authority which will be a precedent for the position they have taken up. If there are any authorities to show that the Assembly Hall should not be used for the holding of a Conference of the District Heads under the chairmanship of the Chief Minister or for a similar purpose, we can make it a question of privilege. So far as I am aware there is no such privilege involved in this. So far as I have seen the Parliamentary Procedure, there is what is called 'access to His Majesty the King'. There is a privilege called 'freedom of speech', 'freedom of person', 'freedom from arrest', 'contempt of the House'. These are the privileges which I have been able to come across on going through these books on Parliamentary practice and procedure. I did not find any authority for the point raised now. But if there is any, and if hon. Members can show it, we will certainly respect it and we

[Mr. Speaker] 23rd February 1954]

will make a similar convention. I will give them time for 2 or 3 days and they may show me any authority on the point.

The Hon. Sri T. Viswanatham:—ఎప్పుడు చేయలేరు. The Hon. Speaker cannot make any breach of privilege of the Members in this House.

Sri T. Nagi Reddi :—Probably there has been no breach of privilege of this kind in any other place.

Mr. Speaker :—Equally, it might not have been considered a breach of privilege. I will adjourn this motion till day after tomorrow.

Sri Vavilala Gopalakrishnaiah :—అధ్యక్షా, ఈవిషయములో నేను రెండు ముక్కలు చెప్పవలసియున్నది. Collectors' Conference యిక్కడ పెట్టారు గనుక నేను యీ motion తీసుకొని రావడములో, వీరందరిని wound చేయాలనే ఉద్దేశ్యము నాకు లేదు.

Mr. Speaker :—There is no question of the District Officers being wounded or the Chief Minister being wounded. I am not talking in that sense. I want to be enlightened on the point whether there is any privilege or not.

Sri Vavilala Gopalakrishnaiah :—అధ్యక్షులవారు దీని విషయములో consider చేయుటకు టైము తీసుకుంటామన్నారు, అని అర్థము అవుతున్నది. కాబట్టి దీని విషయములో వారు టైము తీసుకోటానికి నాకు ఆక్షేపణలేదు. కాబట్టి దీనిని వాయిదా వేయవచ్చును.

Mr. Speaker :—I will take up this motion day after tomorrow.

PRIVILEGE MOTION RE: PROHIBITION ENQUIRY COMMITTEE.

Mr. Speaker :— Sri Bapayya Chowdary has given notice of another motion. As we have already taken much time over the other motions, I will take up his motion tomorrow. We will now go to the next item.

III. GOVERNMENT BILLS

THE MADRAS DISTRICT BOARDS (AMENDMENT) ANDHRA AMENDMENT BILL, 1954. (Contd)

Sri S. Narayanappa:—

అధ్యక్షా,

స్థానికసంస్థలశాఖా మంత్రిగారు జిల్లాబోర్డుల కాలపరిమితి 1-4-1955 వరకు పొడిగించాలని యీ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యమును, ఆశయాన్ని వారు విశదముగా తెలిపారు. ఈ జిల్లాబోర్డుల కాలపరిమితిని పొడిగించడము, ప్రస్తుత పరిస్థితులనుబట్టి సమంజసమని వారి అభిప్రాయముతో ఏకీభవిస్తూ యీ బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఈ బిల్లును తేవటానికి కారణము పంచాయితీ చట్టము అమలుకు వచ్చిందని సభ్యులందరికి తెలుసును. పంచాయితీ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతుల కనుగుణ్యంగా వయోజన ఓటింగుపద్ధతినజరిగినవి ఇంతవరకు కొన్ని మైనరు పంచాయితీలకు, మేజర్ పంచాయితీలకు సంపూర్ణముగ ఎన్నికలుమాత్రం జరిగినవి. ఇంకను రాష్ట్రములో ఎన్నో పంచాయితీలు నిర్మాణము కావలసిన అగత్యము ఉన్నది. వాటినన్నిటిని ఏర్పాటుచేసి, సమగ్రమైన అధికారాలు ఒప్పగించి సక్రమ పద్ధతిలో నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలనే ఉద్దేశ్యముతో యీ జిల్లాబోర్డుల ఎన్నికలు వెంటనే జరపటానికి వీలులేక వాయిదా వేయడం జరిగింది. అందువల్ల యీ బిల్లుద్వారా సభవారి ఆమోదాన్ని కోరుతున్నారు. ఈ వాయిదా వేయడములో ప్రభుత్వమువారి ఉద్దేశం ప్రతిపక్షసభ్యులు ఎన్నికలలో పాల్గొంటారని జడిసిగాని, భయపడిగాని యీ బిల్లును సభవారి ఎదుట పెట్టడము లేదని గుర్తించాలి జిల్లాబోర్డులకు ఎన్నోరకాల ఆదాయములు వృత్తిపన్ను, road grants, licensing పన్నులు వగైరాలు వున్నవి. ఇవన్ని కూడ జాగ్రత్తగ జిల్లా మొత్తముమీద సక్రమముగా వసూలుచేస్తే యీ బోర్డులకు వచ్చే ఆదాయాలు అన్నియు కలిపి ఏ కొద్ది మొత్తముగానో ఉంటుందిగాని జిల్లాబోర్డుల ఆదాయము స్వయంపోషకంగా వుండేటంతగా రాదు. పల్లెలలో పంచాయితీలు ఏర్పడినచోట లైసెన్సింగ్ అథారిటీ పల్లెలలోవున్న పంచాయితీలకే చెల్లుతుంది. పంచాయితీ బోర్డులవల్ల పల్లెలు ఎంతో అభివృద్ధిచెందవలసిన అవసరమున్నది జిల్లాబోర్డుల లెక్కలను బట్టి చూస్తె వృత్తిపన్ను వగైరాలు ఎంతవరకు తగ్గిపోయినాయో మెంబర్లయొక్క వత్తిడివలన, వారి జోక్యంవల్ల వసూళ్లు మందగించడం జరుగుచున్నదో ప్రతిపక్షసభ్యులు గ్రహించివుందురని నమ్ముతున్నాను.

[Sri S. Narayanappa] [23rd February 1954]

సక్రమముగా licence fees వగైరాలు వసూలుచేయడంలేదు. మెంబర్ల యొక్క యొత్తిడివల్ల ఆదాయము చాలమటుకు తగ్గిపోయింది. జిల్లాలలో పంచాయితీల నిర్మాణము జరిగిన ప్రదేశాలను వదలిపెట్టి మిగత ప్రదేశములలోనే ఈపన్నులుజిల్లాబోర్డువారు వసూలుచేయవలసియుండును తరువాత జిల్లాబోర్డులు కొన్నిఉన్నత ప్రాథమిక పాఠశాలలను, హాస్పిటల్సును ఎక్కువగా నిర్మాణము చేయటం జరిగినది. పల్లెప్రాంతాలకు రోడ్లు వేయటముగూడ కొంతవరకు పెంచినారు అప్పుడు ఆదాయము తగ్గింది. ఖర్చులు చాల పెరిగిపోయినవి. ఈ ఖర్చులు పెరగటంతో కొన్ని జిల్లా బోర్డుల ఆర్థికవ్యవస్థలు చాలమారిపోయినవి. ప్రతి జిల్లాబోర్డు ప్రభుత్వము యొక్క సహాయమునకు ఎదురుచూస్తూవున్నది. అందువల్ల జిల్లాబోర్డులు అనేక యిబ్బందులకు గురియగుచున్నవి. అందువల్ల ప్రభుత్వము కొంతవరకైనా తగిన ధనసహాయాన్ని యిచ్చి సర్దుబాటు చేయవలసిన ఆవశ్యకత కనబడుచున్నది. ఇప్పుడు ప్రభుత్వమునకు సంబంధించిన కార్యక్రమములో మునిసిపాలిటీలు, పంచాయితీబోర్డులు, కో-ఆపరేటివ్ సంస్థలు మొదలైనవి వృద్ధికి తెచ్చుకోవడానికి జిల్లాబోర్డుల రద్దువిషయం సభ ఆమోదము అవసరమైయున్నది. ఈసంస్థలను అభివృద్ధికి తెచ్చుకొనే బాధ్యత ప్రజా సామాన్యానికి సంబంధించి నంతవరకు చిన్నచిన్న సౌకర్యములకు ప్రభుత్వము వద్దకు ప్రజలు రానవసరములేదు. తమతమ గ్రామసంస్థల ద్వారా తీర్మానములు చేసుకుని ఆ తీర్మానాల ప్రకారము ప్రజల కిష్టమైన కార్యక్రమము అమలుపరచు అవకాశముకొరకు ఆశించుకుని యున్నారు. అప్పుడు పల్లెల అభివృద్ధి కార్యక్రమములన్నియు నేరుగా శాసనములద్వారా జరుపుకోవలసిన ఆవశ్యకత వుండదు. ప్రజలకు వైద్య, విద్య, రవాణా సౌకర్యాలు ఆరోగ్య సదుపాయములు ఏర్పాటు చేయవలసియున్నది. అందువల్ల యీజిల్లాబోర్డులు వుండడం వుపయోగమునకన్న కష్టలు ఎక్కువచేయును. జిల్లాబోర్డులకు స్పెషల్ ఆఫీసరు పాలన మరికొంతకాలం వుండడానికి భయపడనక్కరలేదని అంటున్నారు. ప్రభుత్వము ఏర్పడికూడా నాలుగు ఐదుమాసాలయ్యింది. ఆరుమాసముల బడ్జెట్టునుచూడ అర్ధకోటి రూపాయిలు లోటువచ్చిందని మనకందరకు తెలుసు. యింకను 1954,-55 సంవత్సరముకూడా రాబోతున్నది. దాదాపు ఒకకోటి రూపాయలలోటు వస్తుందని అనుకుంటున్నాము. ఏవిధంగా యీలోటును భర్తీచేసుకొని రాబోయే సంవత్సరములో రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలను అమలుజరుపగలమో చర్చించ

బోతున్నాము. ఇంకను అభివృద్ధికొరకు సూచనలు చేస్తున్నారు. వాటిని మనము ఏవిధంగా రాబోయే సంవత్సరములో నిర్వహించాలో అర్థము కావటములేదు. మన రాష్ట్రములో గత సంవత్సరములో జరిగిన పంచాయితీ ఎన్నికలవల్ల చాలమట్టుకు పల్లెలలో ఏర్పడిన కక్షలు ఇంతవరకు మానలేదు. ఇపుడిప్పుడు పరిస్థితులు కుదరపడుచున్నవి. మరల యీజిల్లాబోర్డు ఎన్నికలు పెడితే శాంతి భద్రతలు చెడిపోయి అణగారిపోతూవున్న వుధృత పరిస్థితులు తిరిగి ప్రజలలో రేకెత్తించకుండా చేయడానికి, యీబిల్లులో ప్రతిపాదించబడ్డ కాల పరిమితిని పొడిగించటానికి సభ్యులందరు ఆమోదిస్తారనినేను ఆశించుచున్నాను. ఈపొడిగింపుఒకసంవత్సరంమాత్రమే ప్రభుత్వముకోరుచున్నది. దీనికి ఏలాంటి అభ్యంతరము వుండగూడదని నాఅభిప్రాయము. ఈసంవత్సరము కొన్నిప్రాంతాలలో రాష్ట్రప్రభుత్వము పంచాయితీల నిర్మాణము చేయదలచుకున్నది. పంచాయితీలకు సమగ్రమైన అధికారాలు అప్పగించే శాసనాన్ని ప్రభుత్వము తీసుకురావాలని ఆలోచిస్తున్నది. సమగ్రమైన పంచాయితీల నిర్మాణముజరిపి ప్రజాప్రతినిధులద్వారా పల్లెలలో ప్రజాపరిపాలన జరిపించడం ముఖ్యావసరం. జిల్లాబోర్డుల స్థానములో తాలూకా కౌన్సిలు లేక జిల్లా కౌన్సిల్సు యేర్పరచి, వాటికి పంచాయితీలకు సంబంధము వుంచి ప్రజలకు ఎక్కువ ఉపయోగము పంచాయితీల ద్వారా జరపటానికి వీలు అవుతుందనే వుద్దేశ్యముతో ప్రభుత్వము ఒక శాసనము తీసికొనివచ్చుటకు కృషిచేస్తున్నది ప్రభుత్వముయొక్క సదుద్దేశాన్ని సభ్యులందరు సక్రమముగా గుర్తించి నిజమైన ప్రజాస్వామ్య పద్ధతులు పరిఢవిల్లుటకు అవకాశము కల్పించవలయునని సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రభుత్వమునకు రావలసిన పన్నులను సక్రమముగా వసూలు చేయుడానికి మనమందరము పూనుకోవాలి. యీ బిల్లును వ్యతిరేకించడం సమంజముకాదని నా అభిప్రాయము. ఈ మధ్య నెల్లూరుజిల్లాలో పంచాయితీ మహాసభలు జరుపబడినవి. ఈ సభలకు హాజరైన ప్రతినిధులు పంచాయితీలకు అధికారాలు కావాలని తీర్మానాలద్వారా సూచనలు చేశారు. స్థానిక పరిపాలనా మంత్రిగారుకూడ ఈ సభకు హాజరై ప్రారంభోత్సవము జరిపారు. ఈ సభయొక్క వుద్దేశ్యాలను వారు గ్రహించారని నేను అనుకుంటున్నాను. తీర్మానాలను ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వము ఈ తీర్మానాలను అమలుపెడ్తారని ప్రజలు ఆశిస్తున్నారు, ఈ సూచనలనుబట్టి రాష్ట్రప్రభుత్వం తగుశ్రద్ధ వహిస్తుందని ఆశిస్తున్నాను.

ప్రభుత్వానికి అవకాశం కల్పించి ఆ తరువాత ఆదర్శమైన పద్ధతులు అమలుపరచుటకు పూనుకుంటుందా లేదా మనం చూడవలసి యున్నది శ్రీ సిద్ధన్నగౌడ్ గారు మాట్లాడుతూ, అనంతపురం జిల్లాబోర్డు పరిపాలన విషయంగురించి ఉపన్యసించారు. ఆజిల్లావాణ్ని కాబట్టి వారు చెప్పిన విషయములకు వారు చేసిన అపనిందలకు సమాధానం చెప్పవలసిన అవసరంఉంది ప్రభుత్వడబ్బును విపరీతంగా draw చేసి అక్రమంగా అనవసరంగా ఖర్చు చేస్తున్నారని వారు సెలవిచ్చినారు. శ్రీ సిద్ధన గౌడుగారు జిల్లాబోర్డు సభ్యుడుగావున్న అనుభవాలువుండికూడ అనవసరమైన అపనిందలు కల్పించడం న్యాయంకాదు. వారికి ఇక్కడే సమాధానం చెప్పవలసిన అగత్యం కనిపించదు. ఎక్కువ ఖర్చులు, పెట్టినారన్న సంగతి నిజము. ఎందుకు ఖర్చుఅయినదంటే ఆ జిల్లాలో 100, 150 ప్రాథమికపాఠశాలలను ప్రారంభించారు. అనేక పల్లెలలో హాస్పటల్సును నెలకొల్పారు. అదనముగ రోడ్లు వేయించినారు. కొన్ని ఉన్నతపాఠశాలలు ప్రారంభించినారు. జిల్లాలో పనులు జరిగినంతవరకు డబ్బు ఖర్చయినది. కాని అనవసరముగ డబ్బు దుర్వినియోగం చేయలేదు. జిల్లాబోర్డు పరిపాలన ఎంతో భక్తి శ్రద్ధాభక్తితో అప్పటి ప్రెసిడెంటు, వైస్ప్రెసిడెంటు జరిపించి, ప్రజాదరణ పొందినారనుటకు అతిశయోక్తి కానేరదు. అప్రస్తుతమైన మాటలు చెప్పడం సమంజసముకాదు, గౌరవప్రదముకాదు. ఆజిల్లాబోర్డు పరిపాలనను దక్షతతో శ్రీ కె. వి. వేమారెడ్డి, శ్రీ ఎ. చిదంబరరెడ్డిగార్లు నిర్వహించగలిగినందుకు వారిని నేను అభినందించుచున్నాను. ఈ జిల్లాబోర్డుల ఖర్చులు పెరిగి, ప్రభుత్వంవద్దకు డబ్బు యిబ్బందులు తీర్చమని వచ్చుచున్న వత్తిడిని తగ్గించుకొను వుద్దేశముతో శ్రీ.రాజగోపాలాచార్యులుగారు వుమ్మడి మద్రాసు రాష్ట్రములో జిల్లాబోర్డులను రద్దుచేసి, జిల్లాకలెక్టర్లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించిరి. ఇపుడు జిల్లాబోర్డుల పరిపాలన Special officers మరికొంత కాలం వుండుటవల్ల, ఎన్నికలను జరిపించుటకు ప్రభుత్వం జడిసి లేక జంకి వాయిదా వేయడంలేదు. ఈ జిల్లాబోర్డుల స్థానములో పరిపాలనా విధానములు ఇకమీదట ఎలాఉండగలవో ప్రభుత్వమువారు యోచించుచున్నారు. ఇపుడు Special officers కాలమును పొడిగించడానికి ప్రభుత్వం ప్రతిపాదనను పెట్టారు. జిల్లాబోర్డులను రద్దుచేసి ప్రభుత్వం వారు సాధ్యమైనంతత్వరలో ప్రజాశ్రేయస్సును దోహదమిచ్చే సంస్థలను నెలకొల్పాలని కోరుచున్నాను. ప్రజారంజకంగా, ప్రజాహితకార్యము

లొనర్పాటుకు, తోడ్పడేటట్లు వుండుసంస్థల నిర్మాణము అత్యావశ్యకము. ఈ చిన్నబిల్లుపై యింత ఎక్కువకాలాన్ని అనవసరంగా చర్చ జరుపడం తగదు. ఈ బిల్లును త్వరగా ప్యాస్ చేయవలసినదిగా కోరుతున్నాను. ప్రజాశ్రేయస్సుకు, ప్రజాసౌకర్యాలకు, ప్రజాహితకార్యములకు నిజమైన ప్రజాస్వామ్యస్వపరిపాలన పంచాయతీల నిర్మాణముద్వారా జరుగునను విశ్వాసముతో ప్రభుత్వంవారు సమగ్రమైన బిల్లునొక దానిని యీ సభఎదుట వుంచుదురని నమ్ముచున్నాను. ఈ జిల్లాబోర్డు పరిపాలన స్పెషల్ ఆఫీసర్లుకు మరికొంతకాలం అప్పగింతపెట్టే, ఈ బిల్లును బలపరుస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri D. Lakshmayya:— తాత్కాలిక అధ్యక్షా! జిల్లాబోర్డు ఎన్నికలు జరుపకుండా ఈ special officers కు ఇంకొక సంవత్సరం పాటు పొడిగించాలని చెప్పి ఒక బిల్లును ప్రవేశపెట్టినారు. జిల్లాబోర్డుల Presidents ను తీసివేసి వాట్లకు Special Officers వచ్చిన తరువాత జిల్లాబోర్డుల పరిపాలన ఎంతవరకు స్తంభించిపోతోందో ఏమైనా ప్రభుత్వమునకు తెలుసునా? జిల్లాబోర్డులలో ప్రజోపయోగకరమైన పనులు ఆ కార్యక్రమములు అన్నీ నిలిపివేయబడినవి. జిల్లాకలెక్టర్లు Special Officers గా వచ్చినతరువాత అచ్చట జరుగుచున్న పనులన్నీ ఆపివేయబడిన పనుల సంగతి ప్రభుత్వంవారు ఆలోచించారా? జిల్లాబోర్డులలో ప్రజాప్రాతినిధ్యం ఎక్కువగా ఉన్నపుడే వాటికి ప్రజా సహకారం ఉంటుంది. ప్రజాసహకారం పొందాలంటే ఎన్నికలు జరిపి ప్రజాప్రతినిధులను ఏర్పాటు చేయవలయును. ప్రజాప్రాతినిధ్యం లేకుండా Special Officers ను వేయడం జిల్లాబోర్డు election లు పొడిగించడం జరిగింది. ఆ Special Officers ప్రజలతో ఎట్టివిధమైనటువంటి సంబంధం లేకుండా ఉంటున్నారు. అందువల్ల వారు ప్రజాహిత కార్యములు, ప్రజావసర కార్యక్రమాలు మొదలు పెట్టడం లేదు. ఉన్నటువంటి కార్యక్రమాలనుకూడా నిలిపివేయడం జరుగుతోంది. అసలు జిల్లాబోర్డులకు ప్రజాప్రతినిధులే ప్రాణం. ఏవైనా పనులు ఉన్నట్లైతే వాటిని కొనసాగించడానికి వారు ప్రజలవద్దనుంచి విరాళములు సంపాదించి ప్రజాసహకారంతో ఆ పనులను జయప్రదంగా కొనసాగింప గలిగేవారు ఇప్పుడు జిల్లాబోర్డులలో ప్రజాప్రాతినిధ్యం పూర్తిగా తగ్గి ప్రజావసర కార్యములేమీ జరగడంలేదు. ఈ Special Officers వచ్చిన తరువాత ప్రజలకు, జిల్లాబోర్డులకు సంబంధమే లేకుండా పోయింది.

[Sri D. Lakshmayya] [23rd February 1954

వరలో అనగా Special Officers హయాములోనికి రాని క్రితం ప్రజా ప్రతినిధులు ప్రజల support తో ప్రజల సహకారంతో ప్రజలఅందరి సహాయంతో అనేక హైస్కూళ్లు, హాస్పిటల్స్ నెలకొల్పారు. వాటినిర్వాహణకు డబ్బు చాలకపోతే జిల్లాబోర్డు మెంబర్లు ప్రజలవద్దకుపోయి, విరాళములు ప్రోగుచేసి, ప్రజాసహకారాన్ని సంపాదించి వాటి నిర్వహణకు పాటుపడుతూవచ్చారు. కాని ఈ Special Officers వచ్చిన తరువాత వాటి నిర్వహణ కష్టమైపోయి వాటిని ఎత్తివేయడం జరిగింది. ప్రజా సంబంధం తక్కువగా ఉన్న Special Officers కు ప్రజల సహకారం ఎలాలభిస్తుంది? ఈ Special Officers వచ్చిన తరువాత జిల్లాబోర్డులకు ఎక్కువనష్టం వచ్చుచున్నది. అందుచేత ఈ Special Officers యొక్క కాలపరిమితిని ఇంకొక సంవత్సరం పొడిగించిన ట్లైతే ప్రజలకు ఆయా జిల్లాలలో సౌకర్యములు, ప్రజా ప్రాతినిధ్యం సన్నగిల్లుతాయి. అందువల్ల ఈ Special Officers యొక్క కాలపరిమితిని ఇంకొక సంవత్సరమునకు పెంచుచూ,, అసలు జల్లాబోర్డులనే రద్దుచేయడం అనే ప్రతిపాదనకు నా యొక్క అసమ్మతిని తెలియజేస్తున్నాను. జిల్లాబోర్డులు ఏర్పాటుచేసిన ఆస్పత్రులు, హైస్కూళ్లు, మొదలైనవాటిని ఈ Special Officers పరిపాలనలోకి వచ్చిన తరువాత వీరు తీసివేయటం జరిగింది. ఉదాహరణకు గుంటూరు జిల్లాలో జిల్లాబోర్డువారు ప్రజలయొక్క సహకారంతో దాదాపు 82 హైస్కూళ్లను స్థాపించినారు. వాటిని ప్రజా ప్రతినిధులు ప్రజా సహకారంతో ఏర్పాటు చేశారు. Special Officers పరిపాలన వచ్చినతరువాత వాటిలో 40 హైస్కూళ్లను ఇప్పుడు ఎత్తివేయడానికి proposal పెట్టారు. కొన్ని హైస్కూళ్లకు నోటీసులు, కూడాయివ్వడమైనది కూడాను. ఎందుచేత నంటే Special Officers కు వాటి నిర్వహణ కొంచెం కష్టంగా ఉన్నది, ప్రజా ప్రతినిధులే కనుక ఉన్నట్లయితే వారు ప్రజాసహకారంతో వాటిని నిర్వహించిఉండేవారు. Special Officers ఎంతసేపూ ప్రజలపై అధికారం చెలాయిస్తూనే ఉంటారు, అలాంటపుడు వారికి ప్రజా సహకారం ఎలాలభిస్తుంది. అందువల్ల వీరు ఆ స్కూళ్లను ఎత్తివేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇంకా చాలా విషయములు ఇలాంటివి జరిగాయి. ప్రజాసహకారంతో ఏర్పరచి నటువంటి వాటిని పోషించడానికి Special Officers కి చాల కష్టముగుచున్నది. ప్రజాప్రతినిధులే కనుక జిల్లాబోర్డుల్లో ఉంటే వీటిని పోషించడానికి కూడా ప్రజాసహకారం పొందియుండే వారు. ఈ

స్కూళ్ళను ఎత్తివేసినట్లైతే, ఆ ప్రాంతంలో అసలే వెనుకబడిన ప్రజలకు విద్యాసౌకర్యంఉండదు. ప్రజలతో సంబంధంలేని Special Officers ఉండడంవల్ల ప్రజలకు అనేక కష్టనష్టములు కల్గుచున్నవి. ఇప్పటికైనా Special Officers కాలం పొడిగించకుండా వెంటనే ఎన్నికలు పెట్టడం మంచిది. ప్రజాప్రతినిధులు అనేక లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటుచేసిన వాటిని Special Officers వచ్చి వాటిని పోషించ లేక ఎత్తివేయడం జరుగుతున్నది. ప్రభుత్వం కనుక వెంటనే 3, 4 నెలలలో జిల్లాబోర్డుఎన్నికలు జరిపేటట్లయితే ఈ Special Officers తీసివేయడానికి సిద్ధంగా ఉన్నవాటిని తిరిగి నిలుపుకొని వాటిని తిరిగి ప్రజాసహాకారంతో పోషించుకోడానికి, ప్రజా ప్రతినిధులు కృషిచేయగలరు. అందుచేత ఎన్నికలను సాధ్యమైనంత త్వరలో జరిపించాలని కోరుతున్నాను. ఇంకొక ఉదాహరణ ఏమిటంటే మా పెద కూరపాడులో 30, 40 సంవత్సరములనుంచి వున్న building లో ఒక elementary school పెట్టారు. అది జిల్లా బోర్డుయొక్క స్వంత building. ఇపుడు ఆ building పడిపోవడానికి సిద్ధంగాయున్నది. దాదాపు ఈ 2, 3 సంవత్సరములనుంచి ఆ buildings కు మరమ్మతులే లేవు. ఈ Special Officers ఆ బిల్డింగులు పాడై పోకుండా maintain చేయకపోయినా కనీసం వాటికి మరమ్మతులు కూడా చేయించడంలేదు, అవి 30, 40 వేల రూపాయలు విలువగల buildings ప్రజా ప్రతినిధులు కనుక జిల్లాబోర్డు Members గా ఉంటే, వారు కొంతడబ్బు ఖర్చుచేసి వాటిని బాగుచేసి ఉండేవారు. ఈ Special Officers ను నియమించడంవల్ల ప్రజలకు అన్నివిధాలా చాలా నష్టం కలిగింది. అందుచేత ప్రభుత్వం వెంటనే ఈ Special Officers కాల పరిమితి 4 నెలల వరకే పొడిగించి ఈ లోపుగా ఎన్నికలు జరపవలయును. ఈ Special Officers వల్ల ప్రజలకు చాలా అన్యాయం జరిగింది. అందు చేత ఈ Special Officers కాలపరిమితి పొడిగించకుండా వెంటనే ఎన్నికలు జరపాలి. నేను ఈ Special Officers కాలపరిమితిని పొడిగించడానికి వ్యతిరేకిస్తూ ఎన్నికలను జరపాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri K. Subba Reddi :—ఈ బిల్లును ప్రవేశపెట్టేముందు మంత్రి 5 P.M.
గారు సమాధానమిస్తూ, అసలు వయోజన వోటింగును మేము పరిమితం చేయబోవడంలేదని శెలవిచ్చారు. అట్టిమాటలలో ఒకవిషయంమాత్రం

[Sri K. Subba Reddi] [23rd February 1954

బోధపడుతున్నది. జిల్లాబోర్డులు వయోజన ఓటింగుపద్ధతిమీద ఎన్నుకో బడ్డవని indirect ఓటింగు పద్ధతంటే ఏకౌన్సిలుద్వారానో లేక ఏ పంచాయతీబోర్డు Member ల ద్వారానో ఓట్లు...

Sri G. Nagabhushanam:—వయోజన ఓటింగ్‌ను గురించి సుబ్బారెడ్డిగారు మాట్లాడవచ్చుగాని, దానిని వారుసరిగా అర్థంచేసుకు న్నట్లు కనిపించడం లేదు అందుచేత May I point out, Sir, that it is not relevant to speak, for the Chief Minister has made it clear that according to the Constitution adult franchise will continue.

Sri K. Subba Reddi :— నేను మాట్లాడేదాన్ని నాగభూష ణంగారు సరిగావినలేదు. నేను వయోజనఓటింగ్ పద్ధతినిగురించి చెప్ప డంలేదు. Indirect గా Council వాళ్ళను ఎన్నుకొనే పద్ధతినిమాత్రం నేను వివరిస్తున్నాను. ప్రజలు direct గా ఎన్నికలలో వాళ్ళ ప్రతినిధులను పంపే అవకాశములేకుండా పంచాయితీ బోర్డు సభ్యులు ద్వారానో లేకపోతే శాసనసభ్యులద్వారానో పార్లమెంట్ సభ్యులుగా ఏదోవిధంగా indirect గా రావడం అనినేను చెప్పాను. అయితేఈవిష యంలో మేము ఎన్నికలకుభయపడుతున్నామని కాదు. అందుచేతమాకు భయంఅనేసమస్యేలేదు. ఎన్నిసార్లు ఈజిల్లాబోర్డుఎన్నికలను వాయిదా వేశారు? దీనివిషయమైబిల్లుతీసుకొచ్చేఉద్దేశ్యం ప్రభుత్వానికిఉంటే ఈ ఆల స్యానికికారణంమేమిటి? గ్రామప్రజలకుసంబంధించినటువంటి స్థానికసంస్థలు నిర్వహించవలసిన విద్య, వైద్యము మొదలైన చిన్నచిన్న సమస్యలపై వాటికి అధికారంఇచ్చి ఉంటే బాగుండేది. వారికి ఖర్చుపెట్టే అధికారం లేకపోవడంవల్ల ఈ లాంటి చిన్నచిన్న institutions ను నడిపే అవకాశం లేకపోతున్నది. పంచాయితీబోర్డుల ఎన్నికలలో ప్రభుత్వం అవలంబించిన పద్ధతి ఏమిటి? చేతులు ఎత్తి ఓట్లు లెక్కపెట్టడంవల్ల జరిగిన ఫలితం ఏమిటి? ఆఖరికి వాటి ఫలితాలను కోర్టు మునసబు ముందు ఎంచుకోవలసి వస్తున్నది. ప్రజలకు ప్రభుత్వంవారు భయపడి సీక్రెట్ పద్ధతి తీసేసి చేతులెత్తడంవల్ల ఎన్నుకోవడం జరుగుతున్నది. అందుచేత గత అనుభవాన్ని చూచుకొని జిల్లాబోర్డుఎన్నికలు జరపడానికి ప్రభుత్వం భయపడుతున్నదని నేను అనుమాన పడుతున్నాను. అంతేకాదు general ఎన్నికలు అయిన తరువాత ఓడిపోయిన మంత్రుల అభిప్రాయంకూడా యిదే. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ ఎన్నికలు జరగాలని వారుచెప్పిన

మాటలు ఇప్పుడు వారు మరచిపోతే మరచిపోయి ఉండవచ్చు ఇలా వాయిదాలు వేస్తూ చివరకు ఈ జిల్లాబోర్డులను రద్దుచేసేంతవరకు మనం వచ్చామంటే మనం అవలంభించే పద్ధతి ఏమిటని ఆలోచించుకుంటె బాగుంటుందని నేను చెప్పుచున్నాను. ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్సు వచ్చారు వాళ్ళ పరిపాలన ఎలాఉంటుందో చూడండి. గుంటూరుజిల్లా స్పెషల్ ఆఫీసరు దాదాపు మాజిల్లాలో బోర్డు ఆధీనంలో ఉండే వాటన్నిటికి నోటీసు ఇచ్చాడు. ఇప్పుడు ఈ Special Officer ప్రజలు ఎంతో కష్టపడి సంపాదించి తెచ్చుకొన్న హైస్కూల్సును తీసివేస్తాంఅని నోటీసు ఇచ్చాడు. మన ప్రజాప్రతినిధులు ఉంటే వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికి ఆవిధంగా జరుగుతుందా ? ఈ institutions సక్రమంగా నడపబడ లేనప్పుడు వాటిని సక్రమమైనపద్ధతిలో నడిచేట్లు చేయాలిగాని ఎత్తివేస్తారా ? ఈ స్పెషల్ ఆఫీసరు ఇంక further notice లేకుండా వాటిని తీసేస్తాం అని నోటీసు ఇచ్చారు. అలా దాచేపల్లిలోను, పల్నాడు తాలూకాలో చాలాచోట్ల అలా జరిగింది. ప్రజాప్రతినిధులుంటే అలాంటి పరిస్థితులు రావు. అందుచేత ఇప్పుడే ఎన్నికలు జరపడానికి అవకాశం లేకపోతే రెండుమూడు నెలలుఅయినా time తీస్కొని ఎన్నికలు జరిపితే బాగుంటుందని చెపుతున్నాను. తరువాత జిల్లాబోర్డులో ఉండే ఆస్పత్రులకు ఎటువంటి దుర్గతి పట్టింది. వాటినిగురించి అవకాశం దొరికినప్పుడు మరొకసారి చెపుతాను. ఇప్పుడు నేను ఇంతకంటె చెప్పకలిగింది ఏమీ లేదు. నేను ఇంతటితో విరమిస్తున్నాను.

Sri G. Sivasankara Reddi :-అధ్యక్షా, ఈబిల్లునుసమర్థిస్తూ నేను ప్రభుత్వదృష్టికి కొన్ని విషయాలనుమాత్రం తీసుకురాదలుస్తున్నాను. ఎన్నుకోబడిన presidents అయితే ప్రజావిజ్ఞాపనలను మన్నించేవారుగా ఉంటారు. అట్లాకాకుండా వారిస్థానే ఉన్నతోద్యోగుల సంఘానికి చెందిన కలెక్టర్లను Special Officers గా నియమించి, వారికి అధికారాలను అప్పగించడంవల్ల వారు ప్రజలతో నిమిత్తంలేకుండా ప్రభుత్వానుమతి ప్రకారం వారి బాధ్యతను నిర్వహించుతూ, ప్రభుత్వానికి మాత్రమే జవాబుదారీ అని వారు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తున్నది. ఉదాహరణకు గానువాతిపల్లె అను గ్రామం తాలూకా ముఖ్యపట్టణమైన హిందూపురానికి సుమారు 40 మైళ్ల దూరంలో ఉంది. వాళ్ళకు 8 మైళ్ళ [illegible]లో ఎటువంటి వైద్యసౌకర్యం లేనందువల్ల అక్కడ వైద్యసౌకర్యాలను కల్పించవలసిందిగా నేను అప్పట్లో అధికారంలో ఉన్న ప్రెసిడెంటుగార్కి విన్న

[Sri G. Sivasankara Reddi] [23rd February 1954

వించాను. ప్రెసిడెంటుగారు గౌనువారిపల్లెలో రూరల్ మెడికల్ డిస్పెన్సరీ నెలకొల్పవలసినదిగా ప్రభుత్వానికి శిపార్సు చేసినట్లుగా నాకు తెలిపినారు. హిందూపురం తాలూకాలో గోరంట్ల అనే ఫిర్కా ముఖ్య పట్టణం ఉంది అది సుమారు 32 మైళ్ళ దూరంలో ఉంది అక్కడ రైతులందరూ పశువులు ఎక్కువగా కలిగిఉంటేకూడా వాళ్ళకు పశువైద్యశాల లేకపోవడంవల్ల 32 మైళ్ళ దూరంలో ఉన్న హిందూపురానికి వైద్యం నిమిత్తం పశువులను తీసుకుపోవడం చాలాకష్టంగావున్నది. అసలు ఆ ప్రాంతంలో ప్రజలు హిందూపురంలో పశువుల వైద్యశాలవున్నట్లు కూడా గమనించినట్లు కన్పించడంలేదు. అందుచేత అక్కడ అనగా గోరంట్లలో ఒక పసువైద్యాలయం కావాలని అప్పుడధికారములో ఉన్న జిల్లాబోర్డు అక్కడ ఉన్న ప్రెసిడెంట్‌గారిని కొంతసహాయం చేయాలని కోరగా సవంత్సరానికి 700 రూపాయలుఇచ్చేటట్లుతీర్మానంచేశారు కానిస్పెషల్ ఆఫీసరుగారు పదవిలోనికిరాగానే ఈవిషయంవారిదృష్టికితీసుకురాగావారు నాకుజవాబుకూడా వ్రాయలేకపోయారు. ఇటువంటి నిర్లక్ష్యప్రవర్తనకు కూడా కారణం వారు కేవలం ఉద్యోగదృష్టితో మెలగడమే పై రెండు విషయాలు తీర్మానరూపముగా అనంతపురము ప్లానింగుబోర్డు మీటింగులో పెట్టగా కలెక్టరుగారు ఆర్థికలోటువల్ల పైన చెప్పిన జిల్లాబోర్డు చేసినరెండు తీర్మానములుకూడా మన్నించ లేమన్నారు. ఎన్నికైన మెంబర్ల తీర్మానాలుకూడా అధికారియైన కలెక్టరు త్రోసిపుచ్చ సాహసించారు. హిందూపురం తాలూకా కాడిపల్లి, మజ్‌కొత్తపల్లి అనే గ్రామస్తులు ఒక aided school ను నడుపు కుంటున్నారు. దాన్ని జిల్లాబోర్డు ఎలిమెంటరీ పాఠశాలగామార్చ ఒక తీర్మానం పంపగా ఆర్థికలోటు సాకుగా దానినికూడ త్రోసిపుచ్చుతున్నారు. పైగా వీరు వచ్చిన తరువాత వృత్తిపన్నులు మొదలైనవి ఎక్కువ చేస్తున్నారు. పన్నులు అవీ పెంచే అధికారం గలవారు ప్రజాఅవసరాలను తీర్చడానికి భాధ్యత లేనట్లుగా ప్రవర్తిస్తుంటే ప్రజలకు చాల కష్టంగాఉంది. ఇంకా ఇలా ఉంటే చాల కిష్టాలకు ప్రజలు లోనుకావలసిఉంటుంది. అందుచేత కనీసం జిల్లాలోని శాసనసభ్యులందరు కలసిన సలహా సంఘాన్నివేసి, వారి సలహాలను అనుసరించి నడుచుకునేట్లు ఏర్పాటుచేస్తే బాగుంటుందని నేను ప్రభుత్వంవారికి సలహానిస్తున్నాను. మా జిల్లాలో ఒక్క పాఠశాల కాని వైద్యశాలకాని స్పెషలాఫీసరుకాని, పర్సనల్ అసిస్టెంటు కాని తనిఖీ చేసినట్టుగాలేదు. ఆర్థికలోటువల్ల ఎవరూ తనిఖీ

చేయకూడదని కూడా అనుకున్నట్లు నాకు తెలుస్తున్నది. అటువంటప్పుడు ఏవిధంగాను కూడ institutions నడపడం కష్టం అవుతుందని తెలియ చేస్తూ ఇంతటితో నేను ముగిస్తున్నాను.

Sri R. Lakshminarasimham Dora:—అధ్యక్షా, జిల్లాబోర్డులు యేర్పరచి దాదాపు 30 సంగలు గడిచాయి. 30 సంగల క్రిందట అప్పుడున్న పరిస్థితులకు అనుగుణ్యంగా పరాయిప్రభుత్వం రాజ్యాధికారాన్ని చలాయించే రోజుల్లో స్థానిక పరిపాలనలో కొంత శ్రద్ధ తీసుకుని జిల్లా బోర్డులను యేర్పరచింది. ఈ 30 ఏండ్ల తరువాత పరాయి ప్రభుత్వం మారి మన ప్రభుత్వాలు వచ్చాయి ఈ సంధికాలంలో ఎన్నో జాతీయోద్యమాలు నడిచి అప్పుడున్న ప్రభుత్వానికి ప్రజలకీ మధ్య జరిగిన సంఘర్షణలలో రానురాను మొదట యిచ్చిన అధికారాలను క్రమక్రమంగా తగ్గించి తగ్గించి తుదకు ఈనాడు జిల్లాబోర్డులు ఆర్థికదుస్థితులకు గురై అవి చేయవలసిన విధులను సక్రమంగా కొనసాగించడానికి సావకాశం లేకుండా పోతోంది. కాబట్టి వాటి వ్యవస్థను మార్చడం అవసరమని గుర్తించాలని సభవారిని కోరుతున్నాను. ఇటీవల ప్లానింగ్ కమీషనువారి ఆదేశానుసారం జిల్లాబోర్డులు చేయవలసిన కార్యక్రమాలు జాతీయ వికాస కేంద్రాలకు వప్పజెప్పారు. జిల్లాబోర్డుల ఆర్థికస్తోమతు తగ్గడము, వాటికి ప్రజా ప్రభుత్వాలు తగువిధంగా తోడ్పడకపోవడము రెండవప్రక్క క్రొత్తవ్యవస్థలు యేర్పడి రోడ్లు, స్కూల్సు, వైద్యశాలలు వగైరాలను నిర్వహించే బాధ్యత వాటికి వప్పజెప్పడము జరుగుతోంది. అంతేకాకుండా క్రొత్తగా గ్రామ పంచాయితీ చట్టం ఒకటి వచ్చింది. దానిప్రకారంగా రాష్ట్రవిస్తరణగా ఇప్పుడు కాకపోయినా కొద్దికాలంలో పంచాయితీలు ఏర్పడతాయని ఆశిస్తున్నాము. జిల్లాబోర్డులు చేసే పనులే గ్రామ పంచాయితీలూ నిర్వహిస్తూ వుండడంవల్ల ఈ duplication of functions చూస్తే జిల్లాబోర్డులను సవరించవలసిన అవసరం కనిపిస్తోంది. ఈసవరణ అవసరమని ఒక యేడాదిక్రితమే ప్రభుత్వంవారు గుర్తించారు. అందుచేతనే వాటికి ఎన్నికలు జరపకుండా స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన ఒక సంవత్సరం పొడిగించారు. జిల్లాబోర్డు చట్టాన్ని సవరించడమూ లేక దాని నొక రూపంతో వుంచడమూ అనే ఆలోచన ఉన్నది. కాబట్టి మంత్రిగారు చెప్పిన objects and reasons లో సూచించిన విషయాలతో యేకీభవించాలని కోరుతున్నాను. కొన్ని జిల్లాబోర్డులు ఆర్థిక పరిస్థితులకు మించి ఖర్చుపెట్టి ప్రభుత్వానికి liabilities కలిగించాయని చెప్పారు.

నిజం చెప్పాలంటే జిల్లాబోర్డులకు వప్పజెప్పిన పనులేవో వారికిచ్చే డబ్బెంతో ఆలోచించాలి. ఒకవేళ ఎక్కడైనా జిల్లాబోర్డులు వారికి వచ్చే ఆదాయంకంటె ఖర్చు ఎక్కువచేస్తే వారా ఖర్చు సవ్యంగా చేశారా లేక దుర్వ్యయము చేశారా అని చూడకుండా విమర్శించడం మంచిదికాదు. అందులో కొన్ని బోర్డుల అధ్యక్షులు ప్రభుత్వంమీద వత్తిడి తీసుకువచ్చి ముందుగా ఎక్కువగా ఖర్చుపెట్టినా ఏదోవిధంగా సొమ్ము సంపాదించగలముగదా అనుకున్నారు. మా శ్రీకాకుళం జిల్లా బోర్డువాళ్ళం ప్రభుత్వంమీద వత్తిడి తీసుకురాలేమనే అధైర్యంతో ఉన్నదానితోనే సంతృప్తిపడి వూరుకున్నాము. అంతకుమించి ఇందులో వారుచేసిన ద్రోహము ఏమీలేదు. పంచాయితీలు దేశవ్యాప్తంగా వస్తున్నాయి. గనుక జిల్లాబోర్డుల అవసరంలేదని చెప్తున్నారు. జిల్లాబోర్డులీ విధంగా వుండగా గ్రామ పంచాయితీలు తమకిచ్చిన విధులను సరిగా నిర్వర్తించగలవా అనే ప్రశ్నకూడ రావచ్చు. గ్రామ పంచాయితీలు గ్రామాల్లో వుంటాయి. ప్రభుత్వ కేంద్రం ఎక్కడో ఐదారువందలమైళ్ళ దూరంలోవుంటుంది. వీరిద్దరిమధ్య వ్యవహారాలుజరగడం వ్యయప్రయాసలతో కూడుకున్నపని. ప్రభుత్వ అజమాయిషీలేకపోతే అవి నిరంకుశంగా పోవడానికి సావకాశాలున్నాయి. కాబట్టి వాటి కార్యకలాపాలు మధ్యస్తంగావున్న ఒక సంస్థద్వారా జరిపించడానికి వూనుకోవాలి. చాలా చోట్ల గ్రామాలు మరీ చిన్నవిగావుండి తగిన ఆర్థిక స్తోమతులుగాని కార్యకలాపాలు నడిపించగల సమర్థతగాని లేకుండావున్నాయి. అటువంటప్పుడు కేవలం వాటిమీదనే గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమం నడిపించే బాధ్యత పూర్తిగా వెయ్యడంవల్ల వాటిని నడిపించడం వాటికి కష్టంకావచ్చు గ్రామాభ్యుదయ కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయాలేదా అని గమనించడానికి మధ్యస్థంగా ఒక సంస్థ అవసరం వుంది. పంచాయితీ కార్యక్రమాలను Co-ordinate చేయడానికి పంచాయితీలు చెయ్యలేని పనులు వేరేసంస్థద్వారా నడిపించడము అవసరమని భావిస్తున్నాను. వాటిని గురించి ఆలోచించడానికి ప్రభుత్వానికి కొంత వ్యవధికావాలంటున్నారు. అట్లా యివ్వడం అవసరంకూడాను. ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాబోర్డులను స్పెషల్ ఆఫీసర్లద్వారా మరికొంత కాలం నడిపించవలసిన అవసరంవుంది.

అయినా మంత్రిగారికి నేను చెప్పవలసిన విషయం ఒకటివుంది. ఇదివరలో జిల్లాబోర్డులు విద్య, వైద్యము, రహదార్లు వగైరాపనులు

ప్రజామోదకరంగా నిర్వహిస్తూ వచ్చాయి. ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్లు కేవలం రూల్సును ఆధారంగాచేసుకుని బోర్డులు self-supporting గా వున్నాయాలేదా అని ఆలోచిస్తే కొన్ని స్కూళ్ళను కొన్ని సంస్థలను మూసివేయవలసివచ్చింది. అట్లా మూసివేసినందువల్ల ప్రజలలో అసంతృప్తి ప్రభుత్వంయెడ వ్యతిరేకభావం పెరుగుతుందని, ఈ విషయం మంత్రిగారు గమనించాలని కోరుతూ ఆవిధంగా మూసివేయకుండా ప్రభుత్వం కొంత ఆర్థికసహాయం చేసి ప్రజాప్రతినిధులు యేర్పరచిన సంస్థలను నిలబెట్టాలని కోరుతూ ప్రభుత్వంవారు కోరినవ్యవధి వారికివ్వాలని సభవారికి మనవిచేస్తూ యీ బిల్లును బలపరుస్తున్నాను.

Sri N. Sivarami Reddi:—అధ్యక్షా, జిల్లా బోర్డుల ఎన్నికలు 1949 వ సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు ప్రాంతంలో జరిగాయి. ఆ తరువాత జిల్లాబోర్డులయొక్క కాలపరిమితి 1952 లో తీరిపోయింది. 1952 లోనే ఎన్నికలు జరగవలసింది. కాని ఆదినం రాజగోపాలాచారి గారు అతియుక్తివంతుడైనందువల్ల ఆయన చెప్పిన కారణం ఏమిటంటే, దేశవ్యాప్తమగు ఎన్నికలనుంచి ఇపుడే బైటపడ్డాం, మళ్ళీ ఎన్నికలు ఇంత తొందరలో జరపడం మంచిదికాదని ఆయన చెప్పాడు. కాని వాస్తవానికి అదినిజమైన కారణంకాదు. ఆనాడు కాంగ్రెసు ప్రభుత్వంలో అనేకమంది చేసిన అవినీతి పనులవల్ల రాష్ట్రి కాంగ్రెసు ప్రభుత్వం పడిపోయింది అనేకమంది మంత్రులు ఓడిపోయారు. అదేవిధంగా జిల్లా బోర్డు అధ్యక్షుల్లో అనేకమంది కాంగ్రెసువారు ఓడిపోయారు. వెంటనే ఎన్నికలు జరిపితే కాంగ్రెసు Presidents అందరూ ఓడిపోతారనే భయంతో ఇతర ప్రజాస్వామ్య పక్షాలు జిల్లాబోర్డులను పరిపాలించే పరిస్థితి ఏర్పడుతుంది అనేకారణంతో ఎన్నికలు వాయిదా వేయడం జరిగింది. ఆతరువాత 1952 లో ఆంధ్రరాష్ట్రి విభజన వస్తోందనే కారణంతో మళ్ళీ ఒకసారిపొడిగించడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, మామూమూసాలే కదా అయింది మేమువచ్చి, కొంత timeఇస్తే మా విధానాలను స్పష్టంచేస్తామని చెప్పారు. కాని డిసెంబరునుంచి మార్చివరకు ఎన్నికలు జరిపించడానికి ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకున్నది? స్పెషల్ ఆఫీసర్ల పొడిగింపు చట్టం అంత్యమవుతోందని తెలిసికూడా క్రొత్త జిల్లా బోర్డులను ఏర్పరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటిఅని అడుగుతున్నాను. ఈనాడు హఠాత్తుగావచ్చి ఈ పొడిగింపు చట్టాన్ని రుద్దడం కేవలం నిరంకుశమైన చర్య అని భావిస్తున్నాను. ఈ దినం

[Sri N. Sivarami Reddi] [23rd February 1954

చట్టాన్ని తీసుకువస్తూ రెండు కారణాలు Statement of Objects and Reasons లో చెప్పారు. ఒకటి ఆర్థికపరిస్థితి వయోజన వోటింగు పద్ధతి మీద ఎన్నికలు సాగించడం సాధ్యం కాదని; రెండవకారణం, జిల్లా బోర్డుల ఆర్థికస్తోమతును అధికారాలను హెచ్చుచేసి స్థానిక స్వపరిపాలనా బాధ్యతలను హెచ్చుచేయాలనే అన్నిపక్షాలనుంచి సూచనలు వచ్చిన సమయంలో, వాటి అధికారాలను ఆర్థిక స్తోమతును పెంచడానికిచర్యలు తీసుకోకుండా ఆర్థికంగా, తూగలేకుండా పోతున్నాయి కాబట్టిరద్దుచేస్తాం అని చెప్పడం ప్రజాస్వామ్యానికే విరుద్ధం అని వేరే చెప్పనక్కరలేదు. రోగికిచికిత్స చేయవలసివున్నప్పుడు రోగినేకాదనరాదని హెచ్చరిస్తున్నాను. ఈ దినం కేంద్రప్రభుత్వం అనేక రాష్ట్ర ప్రభుత్వాలుకు grants రూపంగా సహాయపడుతున్నది. ఆ పద్ధతిలో కేంద్రప్రభుత్వంముందుకు వచ్చిరాష్ట్రప్రభుత్వాలకు ఆర్థికస్తోముతు లేకుండా వున్నాయి కనుక రాష్ట్రరాజ్యాంగాన్ని రద్దుచేస్తామంటే ఏవిధంగా పరిహాసంగా ఉంటుందో అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాబోర్డులకు ఆర్థికస్తోమతులేనందు వల్ల రద్దుచేస్తామంటే అంత అపహాస్యంగా వుంటుంది. ఇంకొకవిషయం వయోజన వోటింగువల్ల కొన్ని దుష్ఫలితాలు వస్తాయి. రెవెన్యూ డిపార్టుమెంటును ఎలక్షన్లకే కేంద్రీకరించడంవల్ల ఇతర బాధ్యతలను నిర్వహించలేరని అన్నారు ఇదికూడా కుంటిసాకే రాష్ట్రఅసెంబ్లీలకు పార్లమెంటుకు ఒకేసమయంలో ఎన్నికలు జరిగినాయి. అదేవిధంగా పంచాయితీలకు జిల్లాబోర్డులకు ఓకే సమయానికి ఎన్నికలు జరిపిన ఒకే staff తో నిర్వహించవచ్చునని నేను సూచిస్తున్నాను వయోజనవోటింగు ద్వారా జరిపిన ప్రభుత్వయంత్రాంగం అంతనూ కేంద్రీ కరించాలి అనేది కేవలం సెపంమాత్రమె అని చెబుతున్నాను. వయోజన వోటింగు వల్ల కొంత ఖర్చు అవుతుందని చెబుతున్నా ఎంత ప్రయాస అయినా ప్రజాస్వామిక పద్ధతి అమలుజరపడానికి అవసరమైనపుడు వెనుక బడరాదని సూచిస్తున్నాను ఒక సంవత్సరం పొడిగించాలి అని ఆలోపుగా పంచాయితీలనుంచి ఒక alternate పద్ధతిమీద తాలూకా బోర్డులైతేనేమి, District councils అయితేనేమి ప్రవేశపెట్టాలి అని ఆలోచనలో వున్నట్లు దీనివల్ల బాగా స్పష్టమవుతుంది. పరోక్షంగా వచ్చే ఏపద్ధతి అయినా ప్రజాస్వామ్య పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. ఈనాడు పంచాయితీబోర్డులకు అధికారాలు ఏమి వున్నాయి? Inspector of Local Boards నుంచి final approval లేనిదే ఏమీ చేయలేరు.

వీటినుంచి ఎన్నుకోబడ్డ యంత్రాంగం కలెక్టరుకు లోబడి వుంటూ ఒక advisory body గా మాత్రమే వున్నందువల్ల ఏమీ పనులు చేయలేవు. Collectors క్రింద advisory bodies ఎన్నో వున్నాయి. కాని అవి ఏమి చేయగలుగుతున్నాయి? Executive అధికారం లేనిదే ఏపద్ధతి కూడా ఏపనిచేయదని నేనుమనవిచేస్తున్నాను. ఇదివరకు మనంచూశాము. రాయలసీమ డెవలప్మెంట్ బోర్డు వుండేది; అది ఎన్నో సూచనలు చేసింది. కాని ఆ సూచనలను అమలుపరిచే అధికారం దానికి లేదు. అటువంటి సంస్థలు నామమాత్రంగా వుంటాయని మనవి చేస్తున్నాను. రొక్కం లక్ష్మీనరసింహందొరగారు మాట్లాడుతూ పంచాయితీలకు రాష్ట్రప్రభుత్వానికి మధ్య జిల్లాబోర్డులవంటి సంస్థ లేనప్పుడు అనేకమైన చిక్కులు కలుగుతాయని చెప్పారు. కాని ప్రభుత్వానికి కొంత వ్యవధి కావాలని ఏదో ఒకటి చేస్తుందని చెప్పారు. దానిమీద ఆయన వెనక్కు పోవడం జరిగింది. దీంట్లో స్పష్టంగా జిల్లాబోర్డులు రద్దుచేస్తున్నాం అని ప్రకటించినప్పుడు లక్ష్మీనరసింహందొరగారు దానిమీద అభిప్రాయం చెప్పకుండా ప్రభుత్వానికి కాలపరిమితి ఇవ్వాలనడం సరిగా లేదు. ఈనాడే ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా నిర్ణయించుకోవాలి. స్థానికసంస్థల అధికారాన్ని తొలగించే ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు ప్రత్యేకంగా ఖండిస్తున్నాము. వికేంద్రీకరణలో నమ్మకంవున్నవారందరూ దీనిని ప్రత్యేకంగా వ్యతిరేకించాలి అని విజ్ఞప్తిచేస్తూ విరమిస్తున్నాను.

Sri P. Gunnayya :— అధ్యక్షా, ప్రభుత్వమువారు జిల్లాబోర్డు Special Officer ల కాలపరిమితి గడువు 1955 ఏప్రిలు 1 వ తేదీవరకు పొడిగించే బిల్లును నేను బలపరుస్తున్నాను. కారణం ఏమిటంటే యింత వరకు చాలమంది సభ్యులు అన్నివిధాలా మాట్లాడారు. జిల్లా కలక్టర్ల చేతుల్లో బోర్డు వున్నంతమాత్రంచేత మనకు ప్రజలకు సంబంధమైన పనులు ఏమీ జరగవని చాలమంది చెబుతారు. దానికి కారణం ఏమిటి, జిల్లాలు యిదివరకు 3 సంవత్సరాల పరిపాలన చేసినటువంటి జిల్లాబోర్డు గత 2 మాసాల్లో జిల్లాకలెక్టరు చేతికి వెళ్ళినాయి. మాస్టర్ల కష్టాల గురించి చెప్పారు. ఒక బీద మాష్టరు 50, 40 రూపాయలు జీతం తెచ్చుకునే మాష్టరుగారిని పాతపట్నం వేశారు. పాతపట్నంలోవున్న మాష్టరు గారిని ఇటు సోంపేట వేశారు. ఇలా D. B. E. O. గారు జిల్లాబోర్డు పరిపాలనలో బీద పంతుళ్ళను చెల్లాచెదురుచేశారు. అన్నమో రామచంద్రా అని ఏడుస్తున్న బడిపంతుళ్ళను యీ విధంగా ట్రాన్స్ఫర్లు చేశారు.

శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి Constituency కి చెందిన M.L.A. ను నేను. నిజంగా నేను అక్కడవున్న జిల్లాకలెక్టరు అయిన కరియప్పగారిని కలుసుకుని మాట్లాడాను. ఆయన చార్జి తీసుకున్న వెంటనే ఫైలుతీసి ఈ అన్యాయాన్నిగుర్తించి ఎక్కడవున్న మాష్టర్లను అక్కడేవుంచి న్యాయం జరిపించారు. ఇలాంటివి President చేతుల్లో జిల్లాబోర్డు లున్నపుడు జరుగలేదు. నేను కరియప్పగారిని కలుసుకొని వారికి చెప్పి ఒక బీద పంతులికి ఒక హరిజనునికి టీచరుద్యోగాలిప్పించగలిగాను కారణం ఏమిటంటే జిల్లా కలెక్టరుగారికి కొంత విశ్వాసంఅనేదివున్నది. ఇలాంటిది జిల్లాబోర్డు ప్రెసిడెంటు కాలంలో చేయలేకపోయాను. స్థానిక స్వపరిపాలన మంత్రిగారు, ప్రజాప్రతినిధిఅయిన శ్రీ తిమ్మారెడ్డిగారు జిల్లాబోర్డుల గత పరిపాలన విషయమై రిపోర్టు తెప్పిస్తారని అనుకుంటాను. వెనుక జిల్లా బోర్డులు రద్దుచేయమని చాలమంది సభ్యులు అపోజుచేశారు. అప్పుడు నేనుకూడా వారితో ఏకీభవించాను. జిల్లాబోర్డుప్రెసిడెంట్లు నిరంకుశంగా అధికారం చలాయిస్తారు. జిల్లాబోర్డులు రద్దుచేయించండి. మనకు జిల్లా కలెక్టర్లకు సంబంధం వున్నది. జిల్లాబోర్డు Presidents వాళ్లందరికి బుద్ధి చెప్పాలని మీ కందరికి నేను హెచ్చరిస్తున్నాను.

తదుపరి మంత్రిగారు యిప్పుడు వెళ్ళిపోయారు. వారుకూడా చిన్న విలేజి గ్రామంనుంచి వచ్చిన ప్రజాప్రతినిధే. కాబట్టి ప్రజలకు సంబంధించిన కష్టసుఖాలు వారికి తెలుస్తాయి. జిల్లాబోర్డులు రద్దుచేయడం అవసరం. పంచాయితీబోర్డు మెంబర్లునయుం. ౬ వందల జనాభా గ్రామాలకు పంచాయితీ బోర్డులుచేసి వాటికి హక్కులు యిచ్చివేయాలి. హెల్తు డిపార్టుమెంటు సంగతి చెబుతాను. మొన్న నేను బొబ్బిలి తాలూకాలో ఒకగ్రామానికి వెళ్లాను. అక్కడ ప్రసవంకోసం మనిషి 8 రోజులనుంచి బాధపడుచున్నది. 20 మైళ్ళ దూరములోగాని హాస్పటలులేదు. నేను 9 గంటల్కు వెళ్లి రాత్రి నాబండి యిచ్చి హాస్పటలుకు బొబ్బిలి పంపించాము. అక్కడ ఆమె మగశిశువును కన్నది.

బండిపన్ను, యిండ్లపన్ను వృధాచేయకుండా హెల్తు డిపార్టుమెంటు క్రింద ఖర్చుపెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. రోడ్ల విషయంలో పంచాయితీ బోర్డులకు అధికారం యిప్పిస్తారని పూజ్యులైన ప్రకాశం పంతులుగారికి సంజీవరెడ్డిగారికి మనవి చేస్తున్నాను. జిల్లాబోర్డు లున్నంతే కాలం ఎన్ని అప్లికేషన్లు పెట్టుకున్నా పని జరిగేదికాదు. తాలూకా

బోర్డులు పెట్టించమని మనవి చేస్తున్నాను. నేను 1 వ తేదీనుండి 19 తేదీవరకు పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు తాలూకాలు తిరిగాను. అక్కడ బళ్లవాళ్లు మొరపెట్టుకున్నారు. బండిపన్ను 4 రూపాయలవరకు వుందని చెప్పుకున్నారు. ఇది చాల అన్యాయం. బండిపన్నులు తగ్గించడం అవసరం. ప్రొహిబిషను అధికారాలను గ్రామస్థులచేతుల్లో పెట్టడం అవసరమని మనవి చేస్తున్నాను.

నేను యీనెల 16వ తేదీని జక్కలి అనే గ్రామం వెళ్లాను. అక్కడ చేనేతపారిశ్రామికులు నాకు వోట్లుయిచ్చారు. రాత్రి 9 గంటలవేళప్పుడు సారా వండుతున్నారు. అక్కడికి వెళ్ళి ఏమిటమ్మా యిది అనిఅడిగితే మీకెందుకు మీరు చూసిచూడనట్టు మీదారినపొండి అన్నారు. గ్రామపంచాయితీలకు ప్రొహిబిషను అధికారంయిస్తే కట్టుదిట్టం చేయడానికి తోడ్పడుతారు అని పూజ్యనీయులైన ప్రకాశంపంతులుగారికి మనవిచేస్తున్నాను. దాదాపు 20 రోజులు నా కాన్‌స్టిట్యుయన్సీలో పర్యటన చేశాను. అక్కడ పూజ్యులైన ప్రకాశం పంతులుగారిని, సంజీవరెడ్డి గారిని బలపరుస్తున్నారని హామీ యిస్తూన్నాను. రైతుసమస్య తీర్చేటందుకు సువర్ణనది, యోగావతి నదులనీటిని భూములకుపంపే ప్రాజెక్టులు కట్టించే ప్రయత్నాలకు సంతోషం తెలుపుకుంటున్నాను. నా కానిస్టిట్యుయన్సీ ప్రజల తరపున హృదయ పూర్వకంగా ప్రకాశంపంతులుగార్కి అధ్యక్షులద్వారా మా హృదయపూర్వక నమస్కారాలు చెప్పుకుంటున్నాను. ప్రకాశంపంతులుగారిని సంజీవరెడ్డిగారిని బలపరచమని హృదయపూర్వకంగా కోరుతున్నాను. ప్రతి గ్రామ పంచాయితీలలో సీనియర్ కాంపౌండర్ని నియమించి గ్రామ ఆరోగ్యములు కాపాడుదురని ప్రభుత్వమువారిని కోరుతూ విరమించుకుంటున్నాను.

Sri G. Bapanayya:—అధ్యక్షా, మనముందు యీబిల్లును ప్రవేశ పెట్టినవారు, బిల్లును ప్రవేశపెట్టవలసినదానికి 2 కారణాలు చెప్పారు. ఒకటి వయోజన ఓటింగుద్వారా ఎన్నికలు జరపడము చాల కష్టముతో కూడుకున్న పని. రెండవది ఇదివరకువున్న డిస్ట్రిక్టుబోర్డులు పరిపాలనను సక్రమముగా సాగించలేకపోవడము. డిస్ట్రిక్టుబోర్డులను తీసివేయడానికి స్పెషల్ ఆఫీసర్స్‌ను వేయాలి అంటున్నారు. అంతకుముందు మద్రాసు ప్రభుత్వము ఏమిచెప్పింది మళ్లీ తిరిగి డిస్ట్రిక్టుబోర్డు ఎలెక్షన్‌లు జరుపడానికి స్పెషల్ officers ను వేశాము అన్నారు. ఈ స్పెషల్ officers

పరిపాలన నిరంకుశత్వముతో కూడుకున్నది. ప్రజాస్వామికమునకే భంగము. ఇంతకుముందున్న బ్రిటిష్ ప్రభుత్వముతో మనము పోట్లాడి యీ లోకల్ బాడీస్ సంపాదించాము. ఇప్పుడు గ్రామాలలో విద్యా, వైద్యము ఆరోగ్యము మొదలగునవి చక్కబడలేదు. వీటిని చక్కపరచుటకు జిల్లాబోర్డులు తప్పకుండా వుండాలి. డిస్ట్రిక్ట్‌బోర్డుల పరిపాలన సక్రమముగా జరుగలేదని, ఒక్క కలంపోటుతో వాటిని రద్దుచేయడము మంచిదికాదు. ధాన్యపుగాదెక్రింద పందికొక్కు జొరబడినదని గాదనే తగుల బెట్టడము న్యాయముకాదు. డిస్ట్రిక్ట్ బోర్డ్సు పరిపాలనలోని తప్పులు ఏమిటో తెలిసికొని వాటికి బాధ్యులు ఎవరో అని enquiry చేసి తగువైన చర్యలు తీసికొనవలెను. తప్పులను లోపాలాను దిద్దిసరిచేయాలి. అంతేకాని జిల్లాబోర్డులనే రద్దుచేయడము మంచిదికాదు. జిల్లా బోర్డు ప్రెసిడెంట్లు కాంగ్రెసు వారే. కృష్ణా జిల్లాబోర్డు ఏరకంగా దుర్వినియోగమైంది? కాకాని వెంకటరత్నంగారు సొమ్మును ఏవిధముగా దుర్వినియోగము చేశారు. వీటిని గురించి విచారించవలెను కాని అసలు జిల్లాబోర్డు టీచర్లు రద్దుచేయుడములో అర్థము లేదు. బంటుమిల్లిలో స్కూలుకుగాను 10 వేల రూపాయలు యిస్తే ఆ డబ్బు ఏమైందో తెలియదు. S. S. L. C. క్లాసుకూడ ఒక పాకలో పెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. యిదంతచూస్తే కంచయే చేనుమేసినట్లనిపించినది కనుక వీటినిగురించి విచారించి వాటిని చక్కబెట్టి జిల్లాబోర్డుల పరిపాలన సక్రమముగా జరుగునట్లు చూడవలెను. యీ బోర్డులు రద్దు చేయుటవలన గలిగేదేమి? పవరు సెంట్రలైజేషన్ అయి నిరంకుశత్వానికి దారితీస్తున్నది. గ్రామప్రజలు తమ యిబ్బందులను తమ మెంబర్లకు తెలియచేయడానికివీలువుంటుంది. ఒకగ్రామములోకలరానోమసూచకమో వచ్చిందనుకోండి. ఆవూరివాండ్లు వాండ్లమెంబరుద్వారా తెలియచేయవచ్చు. మంత్రి తిమ్మారెడ్డిగారి దగ్గఱకువచ్చి చెప్పుకోడానికి వీలుంటుందా? వుండదు. అందుకని యీబోర్డులను తీసివేయడము మంచిదికాదు. ప్రజలకు సంబంధించిన ఆరోగ్యము విద్యా మొదలగు విషయములను వారిచేతులలోనే వుంచాలి. ప్రజలదగ్గరకు వెళ్లి మంచివారిని ఎన్నుకొనేటట్లు వాండ్లకు చెప్పాలి. యీ పరిపాలనను తీసివేయడము మంచిదికాదు. దానికోసము అందరుకూడ గ్రామ సంపూర్ణత్వము కావాలని చెప్పుతున్నాము. ప్రజాస్వామికముతో కూడుకున్న యీబోర్డులను రద్దు చేయుటము నిరంకుశ పరిపాలనకు దారితీయడమన్నమాట. బోర్డులను

ఎత్తివేయాలన్న దానిమీద రెఫరండమ్ తీసికోండి. యీబిల్లు ప్యాస్ అవడానికి వీలులేదు. తప్పకుండ దీనిని వ్యతిరేకించాలి. ఎవరో పరిపాలన సరిగా జరపడము లేదని అందువల్ల యీ బోర్డులను రద్దుచేయాలని అంటున్నారు. జిల్లాబోర్డు ప్రసిడెంటులు కాంగ్రెస్‌వారే. వారు తమ కిష్టములేని వారని ట్రాన్స్‌ఫర్ చేయడము వాండ్ల అనుకూలురకు సహాయముచేయడము. ఇదంత కాంగ్రెస్‌వాండ్లు చేసినదే. జిల్లాబోర్డుఎన్నికలు పెట్టాలా వద్దా అనే దానిమీద రెఫరండమ్ తీసికోవాలి. యీ బిల్లును ఓడించాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

Sri P. Pundarikakshacharyulu:—అధ్యక్షా, ఈబిల్లును వ్యతిరేకిస్తూ దీనిపై వచ్చిన సవరణలను సమర్థిస్తూ ఒక విషయం చెప్పదలచుకొన్నాను. ఈబిల్లునుగురించి ముఖ్యంగా చెప్పదలచుకొన్నది ఏమంటే—మొట్టమొదట యిటువంటి బిల్లు మదరాసు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు—ప్రతిపక్ష నాయకుడు శ్రీ T. విశ్వనాథంగారు, మా పార్టీ ఉపనాయకుడు ప్రస్తుతం ఈశాఖామంత్రిగారైన శ్రీ తిమ్మారెడ్డిగారు యిచ్చిన ఉపన్యాసములు యిప్పటికి నాచెవిలో ప్రతిధ్వనిస్తున్నాయి. గింగురుమంటున్నాయి. ఆ ఉపన్యాసములను యిప్పుడు వారు వ్యతిరేకించారు. వాయిదా వేయాలని చెప్పే కారణాలు నిజంగా దీనికి కారణాలు కావు. అవి చాలా పేలవంగా వున్నాయి అన్నారు. ఇప్పుడు శ్రీ తిమ్మారెడ్డిగారు అవి రద్దుకావాలని చెప్పారు. ఇప్పుడు ఎన్నికలు జరపటం చాలా కష్టమని అంటున్నారు. ఇది నాకు అర్థము కావటంలేదు. శ్రీ వాంఛూగారు వచ్చినప్పుడు ఆంధ్రరాష్ట్ర పరిపాలన ప్రజా ప్రాతినిధ్యము వహించే యేపార్టి ప్రభుత్వం స్థాపించజాలదని చెప్పిన సంగతి నీకుఅడ్డుగావున్నదని కుడివైపు కాంగ్రెస్ పార్టీ అప్పుడు మించివున్నదని వెంటనే గవర్నరుపరిపాలనపెట్టి ఎన్నికలు జరిపించాలని అన్నారు. అయితే అలాంటిఎన్నికలు రాష్ట్రము మొత్తంమీద జరపటానికి అభ్యంతరము లేనప్పుడు జిల్లాబోర్డు ఎన్నికలు జరపటానికి అభ్యంతరము ఏమివచ్చిందో తెలియదు. ఈ బిల్లు ప్యాస్ కాకపోతే ప్రభుత్వం ఏమి చేస్తుందా అనేది చాలా మృగ్యంగా వున్నది.

ఈ ప్రభుత్వవిధానమే మృగ్యంగా వున్నదా అనిపిస్తుంది.

జిల్లాబోర్డులు ఆర్థికంగా చాలా దెబ్బతిన్నాయి. అందుచేత సక్రమంగా నడుపబడలేదన్నారు. మేము ఎప్పటికప్పుడు చెబుతూనేవున్నాం. వీటినిగురించి పరిశీలన చెయ్యాలని,

ఉదాహరణకు, మా శ్రీకాకుళం జిల్లాలో 80 వేలు ఖర్చుపెట్టి ఏర్పాటుచేసిన ఆసుపత్రినిసంతకవిటినుంచి గుళ్లసీతారాంపురంమార్చారు. దానితరువాత కొన్ని రాజకీయ కారణాలవల్ల గుళ్లసీతారాంపురంనుండి సంతకవిటికి దానిని మార్చినారు. అది సక్రమంగా నడుస్తున్నప్పటికి పుండరీకాక్షాచార్యులుగారికి దగ్గరగా వున్నదని దానిని ఎత్తివేశారు.

శ్రీ ప్రగడ కోటయ్యగారు చెప్పినట్లు యీ రెండు సంవత్సరాలు మొబైల్ ఆసుపత్రిగాతయారైంది. నేను ఆ ప్రాంతములో ఒక ఆసుపత్రి వుండాలని అన్నాను? ప్రతి 20 వేల జనాభాగల ప్రదేశములో ఆసుపత్రి వుండాలనటం అన్యాయమూ అంటాను. దీనిని గురించి మహజరులు పంపాము. మేము ఏమి చెయ్యలేమంటున్నారు.

జిల్లా కలెక్టర్లకు చాలా బాధ్యతలు వున్నాయి. అందుచేత ఇవన్నీ నిర్వహించాలంటే జిల్లాబోర్డు వ్యవహారాలుకూడా చూడడం చాలా కష్టమైన విషయం. యీ జిల్లాకలెక్టర్లకు ఒక సలహాసంఘమును ఏర్పాటుచేయటం చాలా అవుసరము. కలెక్టరు కరియప్పగారికి యీ విషయమై శ్రీ గున్నయ్యగారు చెప్పినప్పుడు ఆలోచిస్తామన్నారు.

కాబట్టి, యీ స్పెషల్ ఆఫీసర్లకు శాసన సభ్యులు కొంతమంది పార్లమెంటు సభ్యులతో గూడిన ఒకసలహా సంఘమును ఎందుకు ఏర్పాటు చేయగూడదో నాకు అర్థము కావడములేదు జిల్లాబోర్డులను తీసివేసి, వాటిస్థానే తాలూకా బోర్డులను ఏర్పాటుచేస్తే అంత ప్రయోజనం వుండదు.

శ్రీ ప్రకాశంగారు పంచాయితీ బోర్డులను ఏర్పాటు చెయ్యాలని చెప్పారు. వికేంద్రీకరణ జరుగవలసినదే ఇప్పుడు పంచాయితీ బోర్డులు, ఏలాంటివో, శ్రీ శంకరరెడ్డిగారికి తెలుసును. శ్రీ తిమ్మారెడ్డిగారికికూడ ప్రస్తుతం తెలుస్తూ వున్నది.

వయోజన వోటింగ్ పద్ధతిమీద పంచాయితీ ఎన్నికలు జరిగినవి. ప్రజాప్రాతినిధ్యము ఎక్కువ అయింది. అందుచేత వారికి కావలసిన కోరికలకు ఒత్తిడి ఎక్కువ అయింది. మేజరు పంచాయితీలకు విద్యా, ఆరోగ్యమును గురించి అధికారాలు యిచ్చి, కొంతకాలము పరీక్షచేయవచ్చును.

ఇప్పుడు జిల్లాబోర్డులను రద్దుచేసి సంవత్సరం వరకు ఏమిచేయకుండా, యిప్పుడువున్న జిల్లాకలెక్టర్లకు, ఒక సలహాసంఘమును నియమించి, వ్యవహారం నడిపించటము మంచిది. కాబట్టి సలహాసంఘమును

ఏర్పాటు చేయవలసినదిగా సూచిస్తూ వీలైనంత త్వరలో జిల్లా బోర్డుల ఎన్నికలు జరిపించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ జి. బాపనయ్యగారి point of order పైన ఇందాక, నేను మాట్లాడుతూ Special Officers ను సపోర్టు చేస్తున్నానని చెప్పాను. ఇదివరలో మేము మద్రాసు అసెంబ్లీలో మాట్లాడుతూ, యీ స్పెషల్ ఆఫీసర్లను తీసివేసి, జిల్లాబోర్డుల ఎన్నికలు జరపాలని చెప్పటం జరిగింది.

Sri N. Sankara Reddi:-అధ్యక్షా! కాంపోజిట్ స్టేట్ అసెంబ్లీలో ప్రతిపక్షమువారు పట్టుబట్టడంవల్ల సంవత్సరంపాటు కాకుండా 7 మాసాలకు రాజీ ఏర్పాటైంది. అది అట్లాకాకవుంటే, యీవిధంగా 5 మాసాలకు యిటువంటి బిల్లుతో అగత్యంలేకుండా వుండేది. గవర్నమెంటు ఏమి చేయదలచినను ప్రతిపక్షమువారు ఎక్కువగా వ్యతిరేకించి పట్టుపట్టుచూ వస్తున్నారు. అందుకని మధ్యమధ్య ఇటువంటి ఎమెండ్మెంట్సు ఏర్పడుచున్నవి. జిల్లాబోర్డులు చాలా తరుగుదలలోనికి వచ్చినసంగతి అందరికీ తెలుసును. కారణాలు అందరికి విశదముగా తెలుసును. యుద్ధమువచ్చిన తరువాత కరువుభత్యము వుద్యోగస్తులకు యివ్వవలసి వచ్చింది. జిల్లాబోర్డులకు 50 వేలు, 60 వేలు, లక్షవరకు కరువుభత్యాలక్రింద యివ్వవలసివచ్చింది. పైగా మనకు స్వరాజ్యము వచ్చినతరువాత ముఖ్యంగా ఒయోజన వోటింగ్ వచ్చినతరువాత, జిల్లాబోర్డులపై ప్రజల ఒత్తిడి ఎక్కువఅయింది. వారికి కావలసిన సౌకర్యములకొరకు demands ఎక్కువ అయినవి. ఎన్నోకార్యక్రమాలు చేయవలసివచ్చినవి. జిల్లాబోర్డులు, తగినఏర్పాట్లు చేస్తూవచ్చినవి. కొన్నిక్షామ ప్రాంతాలలో సెస్సులు రాలేదు. రాయలసీమ మొదలైన మెట్టజిల్లాల బోర్డు వుద్యోగస్థులకు ఖర్చు ఎక్కువ పెట్టవలసివచ్చింది. ఆకారణమునుబట్టి, ఈ జిల్లాబోర్డులను వుంచాలా, లేదా, అన్న విషయము గవర్నమెంట్ విచారించవలసివచ్చింది. గవర్నమెంట్వారి జిల్లాబోర్డుల ఆర్గనైజేషన్ కమిటీ ఒక రిపోర్టును తయారుచేసి సమర్పించియున్నది.

ఆ రిపోర్టు అక్టోబరుకు ఒక మాసము ముందుగానే అప్పటి గవర్నమెంటుకు చేరివున్నది. కాని అపుడు ప్రభుత్వము దానిని విమర్శ చేయుడానికి కాలము లేకపోయింది.

Sri T. Nagi Reddi:—ఆ రిపోర్టును శాసనసభ్యులకు అందజేసేటటువంటి ఏర్పాటులు ప్రభుత్వము చేసిందా?

[23rd February 1954

Sri N. Sankara Reddi:—అప్పుడు విభజన సమస్య మొదలగు ముఖ్యమైన ఇతరసమస్య లుండినందువల్ల, దీనిని Cabinet ముందు పెట్టి, పరిశీలించ వీలుండలేదు. కాబట్టి దానిని సభ్యులకు అందచేయడానికి వీలు లేకపోయింది. కాని ఇప్పటి ప్రభుత్వమైనా అందజేస్తారని తలుస్తున్నాను. తాలూకా బోర్డులు ఉంటే మంచిదని నేను అభిప్రాయపడి ఉండినాను. నాకు తాలూకాబోర్డు ప్రెశిడెంటుగాను, జిల్లాబోర్డు ప్రెసిడెంటుగాను కొంత అనుభవమున్నది. చిన్నచిన్న గ్రామాలకు రోడ్లు వేయడంగాని, vaccination వేయడం మొదలగు చిన్నపనులుగాని, elementary education విషయంగాని, ఒక compact area లో ఉండేటటువంటి తాలూకా బోర్డులో జిల్లాబోర్డులోకంటె కొంత సక్రమముగా చేసి ఉన్నాము, చేయగలము అని నేను నమ్ముతున్నాను. Teachers విషయములో ఒకవేళ ఒక teacher ను transfer చేసినప్పటికిని ఆ తాలూకా లోనే transfer అవుతాడు. కాని, ఇప్పుడు జల్లాబోర్డులయొక్క jurisdiction ఎక్కువ వైశాల్యముగా ఉండినందువల్ల teachers ను transfer చేసేటప్పుడు, ఒక మూలనుంచి ఇంకొక మూలకు, ఒక తాలూకానుండి ఇంకొక తాలూకాకు transfer చేయబడుతున్నారు. అందువల్ల teachers కు చాలాకష్టముగా ఉంటుంది. తాలూకా బోర్డులలో అయితే కొంతమందే teachers ఉంటారు గనుక ప్రెసి డెంటుకు వాళ్ళయొక్క చరిత్రంతా తెలుస్తూ వుండేదానికి బాగ అవకాశముంటుంది. వారు సరిగా పనిచేస్తున్నారా లేదా అనే information ఎప్పటికప్పుడు వస్తూయుంటింది. తాలూకాబోర్డులో అది సాధ్య మవుతుంది. కాబట్టి తాలూకాబోర్డులుఉంటే ముఖ్యంగా elementary education కొంతమట్టుకు బాగా జరగవచ్చునని నమ్మి యీ తాలూకా బోర్డులను revive చేస్తే బాగుంటుందని నేను తలంచిఉంటిని పంచా యితీ బోర్డులకు, తాలూకా బోర్డులకు జిల్లాబోర్డులకు, వాటి వాటి functions కార్యక్రమం సక్రమంగా విభజన చేస్తే పరస్పర వైరుధ్యము ఉండదని తలుస్తున్నాను. జిల్లాబోర్డులకు secondary education, పెద్ద ట్రంకురోడ్లు మొదలైన విషయములో గవర్నమెంటు గ్రాంటు ఇస్తే ఆజిల్లాబోర్డులు వాటిని చేయించేవాళ్ళు. ఆరోజులలో రోడ్లు ఇప్పటికంటె బాగా వుండేవి. తాలూకాబోర్డులు elementary education, చినచిన్న గ్రామ రోడ్లు తరువాత vaccination ఈలాంటిపనులు చేస్తూ వుండేవి. పంచాయితీ బోర్డులు గ్రామాలకు సంబంధించిన పనులు చేసుకుంటూ

బాగుండేవి. కాని ఒక వూరునుండి ఇంకొక పంచాయతీబోర్డు గ్రామమునకు రోడ్డు వేయవలసివుంటే గవర్నమెంటు గ్రాంటు ఇవ్వడం జరుగుతూఉంటుంది. అయితే ఒక గ్రామానికి కావలసిన రోడ్డు ఇంకొక గ్రామానికి అవసరం లేకపోవచ్చు. కనుక ఆ రెండు గ్రామాలవారు agree అయితే గాని ఆ రోడ్డు వేయడం జరుగదు. అది సాధారణంగా ఆలస్యం అవుతూఉంటుంది. కనుక తాలూకాబోర్డు అయినట్లైతే, ఒక గ్రామమునుంచి ఇంకొక గ్రామానికి రోడ్డు వేయడానికి, అది ఒకసంస్థగా అనుకూలంగా యుంటుందని నేను ఆలోచనచేస్తూ యున్నాను. కాబట్టి, ఈ పంచాయితీబోర్డులకు, ఈ తాలూకాబోర్డులకు, జిల్లాబోర్డులకు ఒక దాని కొకటి పరస్పర విరుద్ధం లేకుండా, దేనికివచ్చే ఆదాయం దానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, వాటివాటి పనులను నిర్ణయంచేస్తే, వాటి పరిస్థితి బాగుంటుంది. ప్రజలకు కూడ తగిన సౌకర్యాలు కలిగేందుకు వీలుగా ఉంటుందని నేను తలుస్తూయున్నాను. అయితే ఇప్పుడు రోడ్లు repair చేయుటకు క్రొత్తరోడ్లువేయుటకు ఒక ప్రత్యేక డిపార్టుమెంటు, Highways Department, పనిచేస్తూ యున్నది అందువల్ల జిల్లాబోర్డులకు ఈ రోడ్లు పనికూడ లేదు. ఏదోఒక health, secondary education తప్ప ఈ రోడ్లు సమస్య అంతా పోతుంది. రోడ్లు పని అంతా Highways Department కు వప్పజెప్పవచ్చును. మిగతా కార్యాలు ఈ జిల్లాబోర్డులకు చూపించవచ్చును. లేకపోతే ఏదైనా మార్పుచేసి ఈ జిల్లాబోర్డులకు యథాప్రకారంగా వెనుకటి పనులను వప్పజెప్పవచ్చు. ఒకప్పుడు Local Self Government, జిల్లాబోర్డు పరిపాలన అని చెప్పబడునటువంటిది, ఇప్పుడు Local Administration అని చెప్పబడుచున్నటువంటి Department ఇవి ప్రజల తరఫున ఉన్నటువంటి సంస్థలు. వీటన్నింటిని కూడ బలపరచి వాటిద్వారా పనులు, సౌకర్యాలు ప్రజలకుచేస్తే బాగుంటుందని నేను నమ్ముచున్నాను. కాబట్టి జిల్లాబోర్డులను abolish చేయడానికి ముందర మన గవర్నమెంటు అన్ని విషయాలను బాగా చర్చించి సరియైన ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని తలుస్తూ ఇప్పుడు వారు అడిగినటువంటి కాలము పొడిగింపు ఇవ్వకపోతే, చాలా ఇబ్బందిగాఉంటుంది అని మనవి చేస్తున్నాను. ఎన్నికలు వెంటనే పెట్టుటకు వీలులేదు కాబట్టి, extension ఇవ్వవలసిందని కోరుతూ విరమిస్తున్నాను.

Sri L. Lakshmana Das:— అధ్యక్షా, ఈనాడు మన యెదుటనున్న ఈజిల్లాబోర్డుల విషయములో వచ్చిన బిల్లు గురించి opposition

[Sri L. Lakshmana Das] [23rd February 1954

వారు చేస్తున్న విమర్శను విమర్శ రూపముగా తీసుకోకుంటూ, అన్ని విషయములు చక్కగా గ్రహించుటకును, చర్చించుకొనుటకును, ఇదే ఒక మంచి అవకాశాన్ని ఇచ్చిందని మనం గ్రహించాలని నేను మనవి చేస్తున్నాను. ఎందుకనగా ఈ జిల్లాబోర్డులు ఏనాడో బ్రిటిష్ ప్రభుత్వము నాటి జిల్లాబోర్డుల Act ననుసరించి ఏర్పాటు చేయబడినవి. ఈ Act లో చాలావరకు లోపభూయిష్టమైన విషయాలున్నాయనే సంగతి ఉభయ పక్షాల వారము గుర్తిస్తున్నాము. అందుచేత ఈనాడు ప్రభుత్వము మన యెదుటకు వచ్చి, వీటిని రద్దుచేయడమూ, వీటిని రద్దుచేసి వీటిస్థానములో ఇంకేమైనా స్థాపించుకోవడమూ, ఏమిచేద్దాము అనేవిషయములో, ఒక blank cheque ను మనయెదుట పెట్టినది. అందుచేత ఈ విషయములో మనము ఆచరణ యోగ్యమైన విమర్శచేసి, సరియైన సూచనలుచేసి ఈ జిల్లాబోర్డుల స్థానములో ఇకముందు ఎటువంటిసంస్థలు ఉండాలి అని ఆలోచించుకొని, ఈ వ్యవస్థలో సరియైన క్రొత్తశాసనాన్ని తీసుకురావటానికి మనకు ప్రభుత్వం మంచిఅవకాశను ఇచ్చినదనే విషయము మరచిపోకూడదని opposition వారిని హృదయపూర్వకముగా కోరుతున్నాను. జిల్లాబోర్డు ప్రెసిడెంట్ల పరిపాలనలో ఆర్థికంగా జిల్లాబోర్డులకు ఉన్నకారణాలను బట్టి ప్రభుత్వము ధనసహాయము చేయవలసివచ్చింది జిల్లాబోర్డులపై ప్రజలు తీసుకొనివచ్చిన వత్తిడివల్ల కొన్నికార్యాలు చేయవలసివచ్చింది. అయినా, ప్రస్తుతము ఉన్నజిల్లాబోర్డు Act మాత్రము చాలా లోపభూయిష్టంగా ఉన్నది. ప్రజలు ఎన్నుకొన్నసభ్యులు, సభ్యులు ఎన్నుకొన్న ప్రెసిడెంట్లు ఉన్నప్పటికి ఈశాసనం వారికి చాలా ఆటంకాలను కల్పిస్తున్నది. ముఖ్యంగా ఒక టీచరును transfer చేయాలన్నా, ఒకస్కూలు స్థాపించాలన్నా, ఎందరో మధ్యవర్తులయొక్క ఉత్తరువులు లేనిదే చేయుటకు వీలులేని పరిస్థితులున్నాయి. ఒకవేళ జిల్లాబోర్డుకు ఆర్థికస్తోమత ఉన్నప్పటికీ, ఎన్నో ఆటంకములకు లోనుకావలసియున్నది. ఇవన్నీ ఆలోచించి చూచిన, ముఖ్యంగా ఈనాడు ప్రభుత్వము మనకు ఈవిషయములన్నీ పరిశీలించుటకు మంచి అవకాశము ఇచ్చినదని చెప్పవలసియున్నది. ఈ అవకాశాన్ని వినియోగించుకొని మంచి సలహాలు యిచ్చి ఇకముందు మంచిశాసనాన్ని తీసుకురావటానికి సరియైనటువంటి సూచనలుచేసి తోడ్పడవలెనని మీరు అందరికి విజ్ఞప్తిచేస్తున్నాను.

ముఖ్యంగా జిల్లాబోర్డులు వుండాలా, తాలూకా బోర్డులు వుండాలా, లేకపోతే డివిజనల్ బోర్డులు వుండాలా, అనేది ప్రభుత్వం యోచిస్తు

న్నది. జిల్లాబోర్డులు వుండాలంటే, అవి యేవిధంగావుండాలి, ఆదాయములు యేవిధంగా రావాలి అనే విషయముగూడా పరిశీలించవలసియున్నది. జిల్లాబోర్డులు అవసరంలేదంటే, వాటికి బదులు జిల్లాకౌన్సిలు అనే పేరుతో నడిపేటట్లైతే, యీ జిల్లాలు యింక యేవిధంగా అభివృద్ధి పరచాలి అనే విషయము పరిశీలించవలసియున్నది. జిల్లాకౌన్సిలువుండేటట్లైతే, పంచాయితీ బోర్డులనుంచి కొందరు యీ కౌన్సిళ్ళకు వచ్చే మాదిరిగా తగిన amendments తీసుకొనివచ్చి, కొన్ని అభివృద్ధికరమైన సూచనలుచేసే అవకాశాలువున్నవి. అందుచేత యీనాడు ప్రభుత్వం కోరుతున్న వ్యవధి ఒక సంవత్సరం కాలములో మనం పెద్దగా ఖేదపడవలసిన అవసరములేదు. మన దేశములో ప్రజలకు వయోజన వోటింగు హక్కు వచ్చిన తరువాత, వోటింగుపెట్టి జిల్లాబోర్డులకు ఎన్నికలు జరపటానికి ప్రభుత్వం జడుస్తున్నదని మిత్రులు చాలామంది విమర్శిస్తున్నారు. వారావిధంగా ఉపన్యాసాలు చేయడం చాలావిచారకరంగావున్నది. ఇటు ప్రక్కనవున్న మంత్రులుగాని, యింకను తదితర పెద్దలుగాని యీ వోటింగులవల్ల ఎన్నికలు జరిపితే ప్రమాదమువస్తుందనే కార్ణమువల్ల యీబిల్లును ప్రవేశపెట్టుతున్నారని, చెప్పడము సరియైనది కాదు. అటువంటి కారణముతో యీబిల్లును ప్రభుత్వము యీనాడు ప్రవేశపెట్టడములేదు. వయోజన ఓటింగు పెట్టినప్పటికినిగూడ భారతదేశము ఎందుకు పూనుకొన్నదో గుర్తించాలి. ప్రజలకు ప్రజాస్వామ్యం పట్ల సంపూర్ణవిశ్వాసం కలిగినందువల్లనే, యీ వయోజన ఓటింగు హక్కు ప్రజలకు వచ్చిందని నేను మరొకసారి మిత్రులందరికీ జ్ఞాపకము చేస్తున్నాను. అంతేకాని వేరుకారణముకాదు. ఇంతకుముందు వెనుకటి శాసనసభలలో కూడ యీ జిల్లాబోర్డులకు సంబంధించిన ఆక్టులోవున్న లోపాలను విమర్శించారు. అందుచేత యీ బిల్లుమూలముగా ప్రజానీకానికి ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులద్వారా మంచి అవకాశాలు కల్పించి, మంచికార్యక్రమాలు అమలుజరపటానికి మంత్రులకు : జ్ఞప్తిచేస్తున్నాను. ప్రభుత్వము ,యీమధ్య జిల్లాబోర్డుల పరిపాలన Special Officers కు ఒప్పగించారు' జిల్లాబోర్డు పరిపాలనలో వున్న కొన్ని స్కూళ్లుగాని, హాస్పటల్సుగాని ఆర్థికలోపము వల్ల abolish చేస్తారనే వదంతులు వస్తున్నవి. యీ విషయములో ప్రభుత్వము యీ Special Officers కు యీ స్కూళ్లుగాని, హాస్పిటల్సుగాని, abolish చేయవద్దని instructions పంపమని మనవి చేస్తున్నాను. ఇవన్నియు ప్రజా

నీకానికి ఉపయోగకరమగు సంస్థలయినందున వాటిని రద్దు చేయవద్దని మాత్రము యీ special officers కు instructions యిచ్చి వీలుఅయితే వాటివిషయములో కావలసిన ఆర్థికస్తోమతుకల్పించి వృద్ధి చేయవలసిందిగా యేర్పాటులుచేయాలని ప్రభుత్వానికి హృదయపూర్వకముగా మనవిచేస్తున్నాను. అందుచేత యీ అవకాశాన్ని తీసుకొని opposition party వారు కూడా ఎంతోకొంత కాలపరిమితి వుండాలని అంటున్నారు గనుక, వారుకోరే ప్రకారము 3 మాసాలో 4 మాసాలో లేక ఆరుమాసాలో పొడిగించాలనే సవరణ కొంతవరకు పరిశీలించి, యీ కాలపరిమితిని పొడిగిస్తూ, యీబిల్లునుఅంగీకరించమని opposition పార్టీవారిని కోరుతున్నాను. కాబట్టి మనం ఈవిషయంలో దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరమున్నదిగన్క యిప్పుడు మనకు వున్న అనుభవాన్నిబట్టి సక్రమంగా మనదేశప్రజల క్షేమదృష్ట్యా, యిప్పుడు ప్రభుత్వము తలపెట్టిన పొడిగింపు ఒకసంవత్సరముమాత్రముతీసుకొని, ఇందుకుగాను సరియైన శాసనము తీసుకురావడానికి అవకాశము వుంటుందని యీసారికి యీఒకసంవత్సర కాలము వరకు Special Officers ఉన్నంత మాత్రాన మనము భయపడనవసరములేదని విజ్ఞప్తి చేస్తున్నాను. కాబట్టి మిత్రులందరు యీబిల్లువిషయములో ఏవిధమైన అనుమానాలు లేకుండా, ప్రభుత్వమువారు కోరిన యీ ఒక సంవత్సరపు కాలపరిమితికి అంగీకరిస్తూ, యీ బిల్లును ఆమోదించి ప్యాసుచేయుమని సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ యింతటతో విరమిస్తున్నాను.

Sri Pragada Kotaiah:— అధ్యక్షా, ఈ చట్టమునకు మంత్రిగారు సవరణ ప్రతిపాదిస్తూ వారు దానికి ఒకటి రెండు కారణాలు చెప్పారు. ముఖ్యంగా యీ జిల్లాబోర్డులు ఆర్థికంగా చాలా వెనుకబడి వున్న కారణంచేత, వాటికి కావలసిన ఆర్థిక వసతి కల్పించడం కూడ ప్రభుత్వం వారికి చాలకష్టతరముగా వున్నదని, అందువల్ల యీ జిల్లాబోర్డుల స్థానంలో వేరే ఏర్పాటులు చేయాలనే వుద్దేశ్యముతో, ఒక సంవత్సరం వ్యవధి కావలసియున్నదని చెప్పారు. ఒక సంవత్సరము వ్యవధి ఎందుకు కావాలో మంత్రిగారు స్పష్టముగా చెప్పలేదు. కాని ఒక విషయము మాత్రం యిందులో కన్పిస్తున్నది. ఈనాడు జిల్లాబోర్డులు నిర్వహిస్తున్న విధులు మూడు మాత్రము కనబడుచున్నవి. అవేవంటే (1) ఆరోగ్యము, (2) విద్య, (3) రహదారులు. ఈమూడు విధులును ఏఏ సంస్థలు నిర్వహించాలనేది మంత్రిగారు నిర్ధారించలేదు. అయితే

ప్రజాస్వామిక సూత్రాల ప్రకారము వయోజన వోటింగు పద్ధతిపైన యీ జిల్లా బోర్డులను పునర్నిర్మించుటవల్ల ప్రయోజనము వుండదు, అనే ఆలోచనకు వారు వచ్చారు. అలాంటి పరిస్థితులలో ఎలాంటి సంస్థలు నిర్మించాలనే విషయము మాత్రం వారు స్పష్టంగాచెప్పలేదు. అవి తాలూకాబోర్డులా? లేక పంచాయితీబోర్డులా అనే విషయం గూడావారు చెప్పలేదు. ఇంతవరకు యీజిల్లాబోర్డులు విద్యకు, వైద్యానికి, రహదార్లకు సంబంధించి నిర్వహిస్తున్న వ్యవహారాలన్నియుచూస్తే అవన్నియు ద్వంద్వపరిపాలనకు లోనైనట్లుగా వున్నవి. జిల్లాబోర్డులకు సంబంధించిన ఉద్యోగులను transfer చేయాలంటే, అవకాశములేదు. రోడ్లకు సంబంధించిన భాగానికివస్తే, Highways Department కు చాలారోడ్లువచ్చినవి, జిల్లాబోర్డులకుగూడా రోడ్లువచ్చినవి. జిల్లాబోర్డులకు, Highways Department కు ఏఏ రోడ్లువచ్చినవి అనేవిషయము అందరు గ్రహించటానికిమాత్రం అవకాశమేమియు కన్పించదు. కాని Highways Department కన్న జిల్లాబోర్డులకు కొద్దోగొప్పో, రోడ్లు తగ్గియేయున్నవి. జిల్లాబోర్డులక్రిందవుండవలసినరోడ్లను, యీHighways Department వారికి ఎందుకు యిచ్చారు, అని తెలుసుకోటానికి వీలు లేకుండావున్నదే. జిల్లాబోర్డుల పరిపాలన అంతాచూస్తే, వారికి యీజిల్లాబోర్డులలోవున్న పెత్తనందారు వారికిసంబంధించిన జిల్లాబోర్డులలోవున్న పలుకుబడిగలవారు వారి, వారి firkaలలో రోడ్లు నిర్మించుకోవడముతప్ప జనసామాన్యముయొక్క కష్టములు, అవసరములు ఎవరుచూడడములేదు. ఈ జిల్లాబోర్డుల పరిపాలన అంతయు జూస్తే, ద్వంద్వ పరిపాలన అని చెప్పకతప్పదు. ఇంతేకాకుండా ఈ జిల్లాబోర్డుల స్థానే ఏ ఏ సంస్థలు పనిచేయాలి అన్న విషయం నిర్ధారణ చేయుటకు ప్రభుత్వానికి ఒక సంవత్సరము గడువుకావాలని అంటున్నారు. ఒక సంవత్సరము కాలము కావాలంటే, ఎందుకు కావాలో అర్థము కావడములేదు. వాటికివున్న యిబ్బందులు యేమిటో బోధపడడములేదు. అవసరమని తోచినట్లయితే, వివిధ డిపార్టుమెంట్లకు, ఈ జిల్లాబోర్డుల క్రిందవున్న డిపార్టుమెంట్లు transfer చేయండి. ఈ విషయమంతయు పరిశీలనచేయడానికి ఒక ప్రత్యేక నిపుణుల సంఘాన్ని వేయవచ్చు. మాకు ఎలాంటి ఆక్షేపణ వుండదు. ఆ సంఘము అన్నివిషయములు పరిశీలించి, నివేదిక పంపవచ్చు. ఆ నివేదికప్రకారము ప్రభుత్వము తగుమైన మార్పులు చేయవచ్చు. ఈ జిల్లాబోర్డు వ్యవహారములు ప్రజాసంస్థల ద్వారాగాని, ప్రత్యేకసంస్థల

ద్వారాగాని నిర్వహింపబడాలి. లేదా Highways Department ద్వారా ఈ రోడ్లకు సంబంధించిన విధులను నెరవేర్చుకోవచ్చునని నా అభిప్రాయము. ఇంకను స్కూళ్లను Education Department వారికి వైద్యశాలలు, Medical Department వారికి వప్పజెప్పినట్లైతే కొంత వరకు యీ విధులన్నియు నడుపబడగలవని నా అభిప్రాయము. జిల్లా బోర్డుల పరిపాలన సులభసాధ్యము కాగలదు.

మద్యపాననిషేధము వుండాలా లేదా అనేదాన్ని పరిశీలించుటకు ప్రభుత్వము ఒక నివేదికను నెల పదిహేను రోజులలో పంపవలసిందిగా, ఒక నిపుణుల సంఘాన్ని వేశారు. అదేవిధంగా ప్రభుత్వమువారు యీ జిల్లాబోర్డు పరిపాలన విషయములో ఒక నిపుణుల సంఘాన్ని వేసి, ఒక నివేదికను తెప్పించవచ్చునని నా అభిప్రాయము. ఇప్పుడు యీ జిల్లాబోర్డుల పరిపాలన పరిశీలించి సక్రమమార్గమునకు తేవాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వము ఒక సంవత్సర కాలము కావాలంటే, అక్కరలేదు, మూడుమాసములు చాలునని కొందరు సభ్యులు, ఆరు మాసములు చాలునని మరికొందరు సభ్యులు చెప్పియున్నారు. మూడు మాసాలలో లేక ఆరుమాసాలలో, ఎంతో కొంత టైము తీసుకొని ప్రభుత్వము ఒక సమగ్రమైన కార్యక్రమమును శాసనసభ ఎదుట పెట్టి, సభవారి ఆమోదమును పొందాలని నాఅభిప్రాయము. అందులో ముఖ్యంగా వచ్చే మార్చి నెలలోగా పెట్టటానికి అవకాశము వుండకపోతే, శాసన సభ ఎటూ ఫిబ్రవరినెల ఆఖరిలోగానైనా సమావేశముకావాలి. ఆ తరువాత మార్చినెల అంతయు కూర్చోవాలి. ఈ పరిస్థితులలో ప్రజా సంస్థలు నిర్మాణం చేయవలసి వచ్చినప్పుడు, వాటికి సంబంధించిన అన్ని రాజకీయ పార్టీలుకూడా ఫిబ్రవరి, మార్చి మాసాలలో ఇక్కడ వున్నప్పుడు, ప్రజాసంస్థల ఎన్నికలకు మరొక ఆరుమాసాలు వ్యవధి కావాలని కోరవచ్చు. అందువల్ల అసలు మార్చి గడువుకూడ సర్వసామాన్యంగా వీలు లేని గడువు కోరడమేనని అంటున్నాను. అందువల్ల జూన్ మాసములోగాని, సెప్టెంబరు మాసములోగాని కూర్చోటానికి నిర్ణయించుకోవాలి. అలాంటి నిర్ణయానికి అన్నిరాజకీయ పార్టీలకు సంబంధించినవారు ఎన్నికలలో పాల్గొనటానికి అవకాశము వుంటుంది. కాబట్టి యీ దృక్పథముతో ఏమాత్రము జిల్లాబోర్డులు వుండాలని నేను అనడంలేదు. తప్పనిసరిగా కొన్నిమార్పులు చేయవలసి వుంటుంది. ప్రభుత్వం వారు కోరేటటువంటి కాలవ్యవధి ఒక సంవత్సరము అవసరం

లేదనిన్నీ, సభ్యులు కోరే ఆరుమాసాలలో ప్రభుత్వమువారు చేయదలచిన కార్యక్రమము మార్పులు అన్నియు చేయవీలుంటుందని నేను విశ్వసిస్తున్నాను. కాబట్టి ఆసవరణ అంగీకరించాలని కోరుతూ నేను యింతటితో విరమిస్తున్నాను.

Sri D. Ramabrahmam:—అధ్యక్షా, స్థానిక పరిపాలనా శాఖా మంత్రిగారు మన సభముందు వుంచి వున్నటువంటి ఈ జిల్లాబోర్డుల కాలపరిమితి బిల్లును సమర్థిస్తూ, ప్రస్తుతము ఈ కాలపరిమితిని యేమాగున పొడిగించాలనే విషయమై మనం మాట్లాడుతున్నాము. జిల్లాబోర్డులకు పూర్తి అధికారాలు లేవు. శ్రీ ప్రగడ కోటయ్యగారు చెప్పినట్లు ఇప్పుడు జరుగవలసిన పనులు నాలుగు వున్నాయి. ఒకటి, సెకండరీ విద్యావిధానము, రెండు, పెద్దరోడ్లు, మూడు, చిన్నరోడ్లు, నాలుగు, ఎలిమెంటరీ విద్యావిధానము ఈ నాలుగు శాఖలు, మరియు వైద్యసౌకర్యాలు చేయవలసివున్నాయి. వీటిని నిర్వహించడానికి యెవరెవరికి పూర్తి అధికారాలు యివ్వాలో, ప్రభుత్వము సమగ్రంగా ఆలోచించవలసి వున్నది. ఇప్పుడు అధికారశూన్యతవున్న జిల్లాబోర్డులు నెలకొల్పబడ్డాయి. అందువల్ల ప్రభుత్వము పూర్తి అధికారాలతో కూడిన ఒక బిల్లును ఇప్పుడు సభ్యులు యిచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకొని తయారుచేయవలసి వుంది. ఈ 140 మంది సభ్యులలోను ఏ సభ్యుడుకూడ, యీ Special Officers ను అధికారములో వుంచాలనేవారు లేరు. అందరుకూడ యెన్నికలు జరిగి, జిల్లాబోర్డులు, తాలూకా బోర్డులు, డివిజనల్ బోర్డులు యేవో స్థాపించాలన్న విషయాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చారుగాని యీ Special Officers యొక్క regime వుండాలని యెవ్వరూ కోరడము లేదు. ఇదివరకు మా చిత్తూరు జిల్లాబోర్డు చాలా అభివృద్ధికరమైన పనులు చేసింది. చాలమంది కాంగ్రెసుపార్టీవారు అధ్యక్షులుగను, మెంబర్లుగను వున్న జిల్లాబోర్డు అది. అందరూకూడ అధికారమును దుర్వినియోగము చేశారని కొందరు సభ్యులు విమర్శించారు. అది చాల పొరపాటు. చిత్తూరు జిల్లాబోర్డువారు 3 సంవత్సరాల 9 మాసాల వారి హయాములో 547 మైళ్ళ రోడ్డును వేయగల్గినారు. 13 హైస్కూల్సు వుంటే వాటిని 25 వరకు పెంచారు. మాతా శిశుసంరక్షణాలయాలు అయిదింటిని 23 వరకు చేశారు. మొత్తం 4 క్రొత్త hospitals ను నెలకొల్పారు. నూతనంగా 3 హైయ్యర్ గ్రేడ్ elementary schools ను ఏర్పాటు

చేశారు. అందువల్లనే యీ జిల్లాబోర్డుకు పెద్ద లోటు వచ్చింది. ఈ లోటును భర్తీచేయాలనే, వారి వుద్దేశ్యము. జమీందారీలను రద్దు చేసాము. శిస్తు రెమిషనుకు వాయిదాలు యిచ్చాము. ఇందువల్ల జిల్లా బోర్డుకు వస్తున్న ఆదాయం తగ్గి, పెద్దలోటు యేర్పడింది. ఈ కారణాల వల్ల యిన్ని కార్యక్రమాలు జరపడానికి మా చిత్తూరు జిల్లాబోర్డుకు 3 లక్షల రూపాయలు లోటువచ్చింది. దానికి ప్రభుత్వము సకాలంలో తగిన సహాయమును చేయలేకపోయింది. జిల్లాబోర్డు స్వయంపోషకం కావడానికి దానికి ఆదాయం లభించే కొన్ని మార్గాలను యేర్పాటుచేయాలని దానిని స్థానిక పరిపాలనాశాఖా మంత్రిగారు దృష్టిలో వుంచుకొని తగిన సహాయము చేయాలని కోరుతున్నాను. రహదార్ల అభివృద్ధి బోర్డులు చేసేటట్లు, బస్‌రూట్లు బోర్డుల ఆధీనంలో వుంచమని, జిల్లాబోర్డులే పన్నులను వసూలుచేసి, ఆ ద్రవ్యాన్ని ఆ జిల్లాబోర్డులే ఖర్చు చేసేటట్లు ఒక శాసనాన్ని తయారుచేయాలని నేను ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను

ప్రభుత్వము యిప్పుడుచేసే శాసనంలో ఈ జిల్లాబోర్డుల విషయమై శ్రీ ప్రగడ కోటయ్యగారు యిప్పుడే చెప్పారు. ప్రభుత్వము యీ జిల్లా బోర్డులకు రాబడి అవకాశాలు ఎక్కువగా కల్పించి వుండకపోవడంచేత, పనులు జరగకుండా పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయి అనే విషయం గుర్తించాలి. ఈనాడు వాటిని వికేంద్రీకరించి తాలూకా బోర్డులను నిర్మిస్తే బాగుంటుందని చెప్పాను. అలాగుననే secondary education, వైద్యసౌకర్యాలు, రహదార్లు జిల్లాబోర్డులకు స్వాధీనంచేస్తూ, యీ elementary education, గ్రామాభివృద్ధి, రోడ్లు వీటినన్నింటిని తాలూకా బోర్డులకు స్వాధీనంచేసి వెంటనే వీటికి తగిన సౌకర్యాలు చేసేటటువంటి బిల్లును తయారుచేయవలసినదిగా స్థానిక పరిపాలనా శాఖా మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కాని యిప్పుడు పంచాయితీ బోర్డులలో సక్రమంగా పనులు జరగడం చాలా అరుదు. విద్యావసతులు లేనందువల్ల, అధ్యక్షులుగాని, సభ్యులుగాని చదువుకొన్నవారు గ్రామ పంచాయితీలలో దొరకడం చాలఅరుదు. అందుచేత అభివృద్ధికరమైన పనులు జరగడానికి వారికి అవకాశాలు లేవు. Hoe & Co., నుంచి 100, 140 రూ॥లు పెట్టి పుస్తకాలు తెప్పించి లెక్కలు వేయమన్నారు. కాని గ్రామాలలో వుండే సామాన్య ప్రజలకు లెక్కలు పెట్టడానికి

గుమాస్తాలను appoint చేసుకొనడానికి అవకాశాలు వున్నాయా అంటే లేవు. దీనినంతా ప్రభుత్వమువారు దృష్టికి తీసుకుని తగిన సౌకర్యాలు కల్పించమని కోరుతున్నాను. సామాన్యప్రజలు ఆలెక్కలు పెట్టగలరా? వాటిపై pass చేసే పెత్తనము తాలూకాబోర్డులపై పెట్టి వాటిద్వారా గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు తాలూకాబోర్డులే చేయాలని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను.

ఇప్పుడు శ్రీ శివరామరెడ్డిగారు మాట్లాడుతూ ఆరోగ్యంగా లేని వారిని. వారి ఆరోగ్యం బాగుకాకపోతే, ప్రభుత్వంవారే చంపించడం న్యాయం అని అన్నారు. ఎప్పుడూ జీవితంలో వీరు రోగముతోనే బాధ పడుతూవుంటే వారిని చంపించడం అనే సాంప్రదాయాలు ప్రపంచము లోని వైద్యశాస్త్రాలలో ఆచారముగా అక్కడక్కడ జరుగుతున్నాయి. అనధికారయుతమైన సంస్థలలో వారిని వుంచడంకంటె, అటు వంటివారిని చంపుటకు, అధికారాయుత సంస్థలకు అధికారము యివ్వడమే మేలని నేను అభిప్రాయ పడుచున్నాను. ఈనాడు పంచాయితీబోర్డులు యే పనులు చేయడానికి కూడ అవి Inspector of Local Boards యొక్క వుత్తర్వులు పొందాలి. వుదాహరణకు ఒక చిన్న విషయం చెప్తాను. మా గ్రామపంచాయితీ అధికారంలో వుంటే ఆసుపత్రి అభివృద్ధికిగాను కొంత మొత్తం వసూలు చేశారు. ఈమొత్తంలో మా గ్రామ పంచాయితీవారును, రు1,150 లు విరాళము యిచ్చారు. ఆ విరాళము వినియోగించే విషయంలో రెండు సంవత్సరాలుగా Inspector దగ్గరనుంచే వుత్తర్వులు జారీకాలేదు. దీనికి remind చేయగా జిల్లాబోర్డుకు ఆర్థికస్థోమతులేదని ఒకేమారు ఆస్పత్రి అభివృద్ధిసంఘము రిజిష్టరుకవీలు కాదని రెండు endorsementsవచ్చాయి. ఆ విషయం మంత్రిగారికి తెలుసు. ఇటువంటి స్వల్పవిషయాలు పూర్తి చేయలేని స్థితిలో వుండటంకన్న అటువంటివి పోవటమే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. ప్రభుత్వము దీనినంతాదృష్టిలోపెట్టుకొని, తగిన బిల్లును తేవాలని కోరుతూ, యిప్పుడు యీ కాలపరిమితి బిల్లును support చేస్తూ, దీనికి వెంటనే తగినబిల్లును తయారుచేసి, యీ సభ ముందు వుంచవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుతున్నాను. ఇంతటితో నేను విరమిస్తున్నాను.

Sri G. Nagabhushanam :—Mr. Speaker, the history of the District Boards, so far as my knowledge goes, commences from the year 1900. First, District Boards were managed with nominated members and subsequently they became all elected. It is unfair to construe the abolition of district boards as undemocratic. Not only in this State, but in Mysore and Madras States also, the Governments have come to the same conclusion. There also, similar situation has arisen and they have found that the present conditions of District Boards are not very satisfactory and they are thinking of other substitutes necessary to satisfy the needs of democracy. The Government in the Statement of Objects and Reasons has definitely stated why the District Boards should be abolished. But, Hon. Members on the opposite side are misconstruing the very objects in spite of their being clear and definite. In the present circumstances, we have to examine what steps should be taken to improve the administration of District Boards and how to arrange for the discharge of their liabilities, etc.,. Therefore the Government are considering how best to devise a suitable agency if District Boards are abolished and that is why the Government is really in need of time. My Hon. Friend, Mr. Pragada Kotaiah has said that six months time is sufficient. Any how he has conceded that some time is necessary. But I would go a step further and place all the relevant facts before the House to show how even one year is not sufficient. First of all there are a large number of Panchayats now existing and there is the Panchayat Act of 1950 which has given powers to the Panchayats to do several acts like supply of water, laying of roads, education, sanitation etc. So also is the case with the District Boards which have to deal with education, roads, sanitation, medical relief, etc. It is here there is considerable over-lapping and it is necessary that the Government should see that there is no over-lapping in discharging their functions between district boards and panchayats. Besides, if they are to function, they must function well and also separately and independently since overlapping brings about frustration. There are subjects like education which can be dealt with by both the District Boards and the Panchayats. There is always the difficulty of finance. Therefore the question is whether the Panchayats and the District Boards should jointly manage education, roads, transport, medical, sanitation etc. or the Government. It is the duty of the Government to provide

sufficient finances at least hereafter to the District Boards. Panchayats also should undertake social work. At present District Boards have no good sources of income and they entirely depend upon the Government. The same is the condition of Panchayats. Therefore the Government are considering how far and to what extent they can provide progressive sources of income to both District Boards and Panchayats. After providing the sources of income, what is the other agency that we have to create? Is it by means of legislation? For all these things, it is necessary that we should examine the Panchayat Act of 1950, the District Board Act and also the District Municipalities Act. All these three Acts must be simulataneously examined and so the Government will do well to appoint an Experts Committee to consider how far and to what extent steps should be taken to provide an efficient administration in between the Panchayats and the Government. Now, the administration of District Boards in Southern India has proved futile. Therefore the Government feel that the time at their disposal is insufficient and they want one year time to consider all these aspects. They have to examine the Panchayat Act of 1950, the District Board Act and the District Municipalities Act and enact new legislation to provide for another democratic institution with modern administrative set up in the place of the present District Boards etc. These are all complicated matters and the demands now made by the people on the Government are increasing day to day, especially for roads and transport. Hence the machinary to be installed by the Govt. should be an efficient one taking the enormity of the work. Whether roads, medical relief, sanitation, etc. should vest in the District Boards or the Panchayats or the Taluk Boards or should be vested in the Government, these are all complicated questions to be solved. My friend Mr. Pragada Kotaiah has said that six months time is sufficient. I say that one year is necessary because the Government have to examine all the aspects of the question, whether they should pass a new legislation, etc., so as to provide a new democratic set-up to provide all the facilities not only to the people living in the villages, but also the people living in towns, and then come to a definite conclusion. For this purpose it is necessary that the Government should be given time to bring forward new legislation providing new institutions in the place of the present District Boards, Panchayat

Boards etc., to carry on the democrate administration. The object is made clear in the Statement of Objects and Reasons. Their object is to replace the present District Boards etc., by another agency. The present District Boards in my opinion have no financial resources From the very beginning and throughout the British regime, the British encroached on the local bodies and kept all power wth them because they had no confidence in Indians. Therefore the Government are justified to drop the District Board Act and bring forward a comprehensive legislation providing perennial and progressive sources of income for the due discharge of duties imposed on the District Boards by another suitable agency in the new democratic set-up of the State. The objective of the Government is certainly democratic and the time required by them is really necessary because the job which they have undertaken requires the study of not only the present Panchayat Act 1950, but also the District Board Act and the District Municipalities Act, so as to evolve another Act which satisfies the needs of a democratic society. For these reasons, I feel the statement of Objects and Reasons given by the Government is just and reasonable. Because the problems that are involved in this are purely technical, it is necessary that people who have got wide experience in local administration and people who are erudite scholars in law may be appointed to evolve a new legislation. It is necessary, before the Cabinet comes to a conclusion, that the Government should appoint such a Committee to give their recommendations which will be helpful for the Cabinet to arrive at reasonable conclusions. Thank you, Sir.

Mr. Speaker :—I now adjourn the House to meet again at 11 a. m. tomorrow.

The House then adjourned.

APPENDIX

[Vide Answer to Starred Question No. 134 put by Sri S. Kasi Reddy at the meeting of the Legislative Assembly held on 23—2—1954.]

Clause (c) of the Question.

Answer.

LIST OF IRRIGATION TANKS WHICH BREACHED DUE TO HEAVY RAINS OF OCTOBER 1953.

MINOR IRRIGATION TANKS

SULLURPET TALUK:

1. Uggumudi Tank.

GUDUR TALUK:

2. Vendodu tank.
3. Mangalapore tank.
4. Vedicherla tank.
5. Vedicherla supply channel.
6. Divipalem tank.
7. Anemadugu of Thungapalem.
8. Ganganna tank of Momidi.

RAPUR TALUK:

9. Sythurajupalli tank (Hamlet of Rapur)
10. Palur tank.
11. Gilakapadu tank.
12. Vepinapi Ura tank.
13. Kondasamudram tank of Cheekavolu.
14. Chinagopavaram tank.
15. Vavileru tank.
16. Degapudi tank supply channel.
17. Mankavolu tank of Gonupelli.
18. Chittalur tank.
19. Kotha Cheruvu of Dachuru.
20. Nellepalli tank.
21. Althurthi Chavata tank.
22. Konagalur tank supply channel.
23. Mamudur tank of Gonupalli.
24. Gonupalli Ura tank.
25. Ramapuram tank.
26. Yepur tank.

ATMAKUR TALUK :

27. Telugurayapuram tank.
28. Nagulavellatur tank.
29. Mangupalli tank.
30. Pathapadu tank.

UDAYAGIRI TALUK :

31. Venkatraopalli tank.
32. Jaggayya tank of Padamati Naidupalli.
33. Mallem Kondraju tank supply channel.

KAVALI TALUK :

34. Poleramma gunta of Chlamcherla.

KANDUKUR TALUK :

35. Potlur big tank.
36. Kothapeta tank.
37. Chinna cheruvu of Chemidthipadu.

MANNARPOLUR TALUK :

38. Sridhanavalli Vulleti atnk.
39. Sridhanavalli Kolla tank.
40. Karikadu Neredu tank.
41. Karikadu Jammi tank.
42. Velukadu China tank.
43. Melanalatturu big tank.
44. Melanalattur oti cheruvu.
45. Kalagurthipadu Amadalagunta.
46. Manneri Kotha tank.
47. Manneri big tank.
48. Adapamudi Mylapa tank.
49. Kadapamudi kotha tank.
50. Chillamuri Akkareddi tank.
51. Ramachendra gunta big tank.
52. Nookalapalem tank.
53. Kasapareddipalam tank.

VENKATAGIRI TALUK :

54. Arigepalli tank,
55. Rajanagaram tank.
56. Kommanathur tank.
57. Nerunoor tank.
58. Cheekivaripalli tank.
59. Pallipadu big tank.
60. Pallipadu small tank.
61. Siddagunta tank.
62. Jangalapalli tank.
63. Petluru Malapalli tank.

64. Chinegotlagunta tank.
65. Mogallagunta tank.
66. Ravipadu tank.
67. Yachasamudram tank.
68. Ammavaripeta tank.
69. Yellavazzuapalli tank.
70. Kondagunta tank.
71. Boppapuram tank.
72. Ramasastulla Kandrika tank.
73. Pigilam Kothapalem tank.
74. Kommalagunta big tank.
75. Kuppayapalem tank.
76. Nayudupalem tank.
77. Chapalli tank.
78. Papamambapuram tank.
79. Subramanyam tank.
80. Alimili tank.
81. Nindali Kotha tank.
82. Nindali Pata tank.
83. Chintagunta tank.
84. Papireddipalli tank.
85. Palurupad tank.
86. Theeratahmpad tank.
87. Vembulur Bommireddigunta tank.
88. Katragunta tank.
89. Hastakaveri tank.
90. Kamakur tank.
91. Biravaram tank.
92. Dandavolu Upparapalli tank.
93. Kummarapeta tank.
94. Alavalapudi supply channel.
95. Palacherla tank.
96. Sangavaram big tank.
97. Sangavaram small tank.
98. Kommalagunta small tank.
99. Kommalagunta Narredu tank.
100. Kondagunta Naidu tank.
101. Kondagunta Thimmasamudram tank.
102. Bandaragunta tank.
103. Pedabandarupalli tank.
104. Vakyam tank.
105. Konetirachapalem tank.
106. Macharavam tank.
107. Kamakur Yeddula gunta tank.
108. Malacheruvu tank.

PODALAKUR Group of Estates :

109. Suddamala tank.
110. Thumaya tank.
111. Thanamcherla tank.
112. Mungala Venkatapuram tank
113. Krishnareddipalli tank.
114. Veerayapalem tank.
115. Thokalapudi tank.
116. Timmayapalem small tank.
117. Timmayapalem big tank.
118. Nandivaya tank.
119. Marripalli tank.
120. Ankupalli tank.
121. Sanayapalem tank.
122. Mekanoor tank.

NELLORE Group of Estates :

123. Velpula gunta tank.
124. Hasanapuram tank.
125. Chandrapadia tank.
126. Sajjapuram tank.

VINJAMOOR Group of Estates :

127. Katrayapadi Kotha tank.
128. Toorpu Jangalapalli tank
129. Ithampad tank.
130. Toorpu Yerraballi tank.
131. Pegallapadu tank.

CHUNDI Group of Estates :

132. Polinenipalem tank.
133. Polinenipalem anna tank.
134. Kallavalla tank.
135. Moolaguntapad tank.
136. Cherukuru Vootakalva.
137. Sakhavaram tank.

PAMUR Group of Estates -

138. Gaddamvaripalli tank.

PODILI TALUK :

139. Kakarla tank.
140. Nermapuram tank.
141. Lakshmipuram tank.
142. Pannur tank.
143. Talamalla tank.
144. Kondayapalem tank.
145. Vellur tank.

DARSI TALUK :

146. Lakkavaram small tank.
147. Lakkavaram big tank.
148. Aravalapadu tank.
149. Potlapadu ramokka tank.
150. Potlapadu Jakkavayi tank.
151. Bodanampadu Yerra tank.
152. Bayyavaram tank.
153. Boddikurapadu tank.

MINOR IRRIGATION TANKS

GUDUR TALUK :

1. Yeruvu Ankulapatur tank.
2. Ravi tank of West Gudur.
3. Marripalli Madugu of West Gudur.
4. Thangapalem tank of supply channel.
5. Chennur tank supply channel.

RAPUR TALUK :

6. Griddaloor tank.
7. Vedanaparthi tank.

NELLORE TALUK :

8. Vallur tank.
9. Muthukur tank.
10. Brahmadevam tank.
11. Penubarthi tank.
12. Kamineni tank.

KOVUR TALUK :

13. Dagadarthi big tank.
14. Dagadarthi escape channel.
15. Yellayapalem channel.
16. Tadakaloor anna tank.
17. Rebala channel.
18. Tadakaloor big tank.
19. Duvvur canal.
20. Vegur big tank.

ATMAKUR TALUK :

21. Gudipadu tank.

PODALAKUR Group of Estates :

22. Paderi tank.
23. Juvvalaguntapalli tank.
24. Hasanapuram tank.

UDAYAGIRI TALUK :

25. Bheemavaram tank.

KAVALI TALUK :

26. Chelamcherla big tank.

27. China Kraka tank.
28. Musunur tank supply channel.

KANDUKUR TALUK :

29. Chagallu tank.
30. Karredu tank. Supply channel.
31. Mopad tank.
32. Baddepudi tank.
33. Jammalagunta tank of chakicherla.

MANNARPOLUR Group of Estates :

34. Gopalareddipalem tank.

VENKATAGIRI TALUK :

35. Jayampu tank.
36. Balasamudram tank.
37. Kayyuru tank supply channel.
38. Mopur tank.
39. Matumadugu tank.
40. Venkatagiri tank.

NAYUDUPETA Group of Estates :

41. Manubolu tank.
42. Venkanapalem tank.
43. Manubolu tank supply channel.
44. Pidurupalem tank.
45. Piduru tank supply channel.

PODALAKUR Group of Estates :

46. Ramireddipalem Hamlet of Udtavaripalem tank.
47. Billupadu tank.

VINJAMOOR Group of Estates :

48. Kraktaoor big tank.
49. Bodagudipadu big tank.
50. Nagireddipalem ura tank.

CHUNDI Group of Estates :

51. Ammavaraipalem tank.
52. Kamepalli tank.

PAMUR Group of Estates :

53. Garimenapenta tank.

PODILI TALUK :

54. Chimata tank.
55. Sivarayani peta tank.

DARSI TALUK :

56. Pathakamoor tank.
57. West Nayudupalem tank.
58. West Veerayapalem tank.

K. S. PRAKASA RAO,
Deputy Secretary to Government.

PRINTED AT THE PATTABHI RAMA PRESS, ELURU.